జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 11 ఫిబ్రవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 337 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మాఘ మాసము , ఉత్తరాయణము , శిశిర రుతువు, సూర్యోదయం : 06:42 AM , సూర్యాస్తమయం : 06:25 PM. దిన ఆనందాది యోగము : సౌమ్య యోగము , ఫలితము: సర్వ సౌభాగ్యం, కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL    http://www.prajajyothinews.com    Mail: prajajyothidaily@gmail.com


## పుస్తక వివాదంపై స్పందించిన మాజీ ఆర్మీ చీఫ్

**పుస్తకం ఇంతవరకు పబ్లిష్ కాలేదని వెల్లడి**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి10(ప్రజాజ్యోతి): మాజీ ఆర్మీ స్టాఫ్ జనరల్ మనోజ్ ముకుంద్ నరవాణెళి మంగళవారం తన పుస్తకం ' ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ' పుస్తక వివాదంపై తొలిసారిగా స్పందించారు. ప్రచురించబడని పుస్తకంపై మిగతా1 2లో..

## పిఎంజివై నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపండి

**స్టాండింగ్ కమిటీ సమావేశంలో సిఎస్ రామకృష్ణా రావు**

హైదరాబాద్,ఫిబ్రవరి10(ప్రజాజ్యోతి): ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన నాలుగవ దశలో భాగంగా రాష్ట్రంలో రోడ్ కనెక్టివిటి లేని 227 ఆవాసాల్లో 642 కిలోమీటర్ల మేర రోడ్ల మిగతా 2లో..



# పుర పోరుకు అంతా సిద్ధం

**తెలంగాణలో నేడు మున్సిపల్ ఎన్నికలు**

- 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో పోలింగ్
- భారీగా ఏర్పాట్లు చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం
- అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పోలీసుల భద్రత
- మక్తల్ ఆరోవార్డు బిజెపి అభ్యర్థి ఆత్మహత్యతో ఎన్నిక వాయిదా



హైదరాబాద్,ఫిబ్రవరి10(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో బుధవారం మున్సిపల్ ఎన్నికలు జరుగ నున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. అయితే...నారాయణపేట్ జిల్లా మక్తల్ మున్సిపాలిటీలో ఆరోవార్డు ఎన్నికను రాష్ట్ర ఎన్నికల సంఘం వాయిదా వేసింది. బీజేపీ అభ్యర్థి ఎరుకలి మహదేవ్ ఆత్మహత్యతో ఎన్నికను రద్దు చేస్తున్నట్టు తెలిపింది. ఎన్నికలకు ఒక్క రోజు ముందే అభ్యర్థి ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇకపోతే ఎన్నికల సిబ్బంది తమ సరంజామాతో తమకు కేటాయించిన బూతలకు చేరుకున్నారు. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల పరిధిలో బుధవారం పోలింగ్ జరుగనున్నది. ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ పక్రియ ప్రారంభంకానున్నది. సాయంత్రం 5 వరకు పోలింగ్ జరగనుంది. మిగతా 12లో..

### ఎన్నికల ప్రాంతాల్లో నేడు సెలవు

- ఓటు హక్కు వినయోగించుకునే వెసులుబాటు
- ఫ్యాక్టరీలు, షాపులు, పరిశ్రమలకు వర్తింపు
- ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో స్కూళ్లకు సెలవులు

హైదరాబాద్, ఫిబ్రవరి10(ప్రజాజ్యోతి): తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ మిగతా 12లో..

## మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

- మూడు వేల అదనపు బలగాలతో ఎన్నికల బందోబస్తు
- పోలింగ్ కేంద్రాల్లో 100 శాతం వెబ్‌కాస్టింగ్
- ఫోరెన్సిక్ ల్యాబ్ అగ్నిప్రమాదంపై సమగ్ర దర్యాప్తు
- తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్,ఫిబ్రవరి10(ప్రజాజ్యోతి): తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు డీజీపీ శివధర్‌రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ మినహా రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉందని చెప్పారు. ఇతర శాఖల నుంచి మూడు వేల అదనపు బలగాలను ఎన్నికల బందోబస్తు సిద్ధం చేసినట్లు తెలిపారు. మిగతా 12లో..



## స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాసం

- నోటీసులు ఇచ్చిన కాంగ్రెస్ తదితర పార్టీలు
- నోటీసులో సాంకేతిక లోపం.. సవరించి అందచేత
- అవిశ్వాస తీర్మనంపై చర్చకు ఒకరోజు కేటాయింపు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి10(ప్రజాజ్యోతి): లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై విపక్ష ఎంపీలు అవిశ్వాస తీర్మానం నోటీసులు ఇచ్చారు. మంగళవారం మధ్యాహ్నం కాంగ్రెస్ ఎంపీలు లోక్‌సభ సెక్రటరీ జనరల్‌కు నోటీసులు అందజేశారు. అవిశ్వాసం నోటీసులపై 119 మంది ఎంపీలు సంతకాలు చేశారు. కాంగ్రెస్, డీఎంకే, ఎస్పీ ఎంపీలు సంతకాలు చేసిన వారిలో ఉన్నారు. అయితే ఇండియా కూటమిలోని కొన్ని పార్టీలు అవిశ్వాసం నోటీసులపై సంతకాలు చేసేందుకు ఒప్పుకోలేదు. ఈ అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇచ్చేందుకు టీఎంసీ నిరాకరించింది. సభలో తాము మాట్లాడేందుకు స్పీకర్ ఓం బిర్లా అనుమతించడం లేదంటూ విపక్షాలు ఆరోపిస్తున్నాయి. తాజా బడ్జెట్ సమావేశాల సందర్భంగా 8 మంది ప్రతిపక్ష పార్టీల ఎంపీలపై సస్పెన్షన్ వేటు పడింది. భారత్-చైనా ఉద్రిక్తతలకు సంబంధించి మిగతా 2లో..

## ఎన్నికలకు ఒకరోజు ముందు అనూహ్య ఘటన

- మక్తల్ ఆరోవార్డు బీజేపీ అభ్యర్థి మహదేవప్ప ఆత్మహత్య
- ఘటనకు కాంగ్రెస్ కారణమని మండిపడ్డ బిజెపి
- పార్లమెంటులో ప్రస్తావించిన కిషన్ రెడ్డి, లక్ష్మణ్
- డీజీపీ ఆఫీస్ ముట్టడికి బీజేపీ శ్రేణుల యత్నంతో ఉద్రిక్తత
- మంత్రి బెదిరింపులే కారణమన్న రామచంద్ర రావు

హైదరాబాద్,ఫిబ్రవరి10(ప్రజాజ్యోతి): ఎన్నికల ప్రచారం ప్రశాంతంగా ముగిసి..ఎన్నికలకు ఒకరోజు ముందు అనూహ్య ఘటన చోటుచేసుకుంది. నారాయణపేట జిల్లా మక్తల్ ఆరోవార్డు నుంచి పోటీ చేస్తున్న ఎరుకలి మహాదేవప్ ఆత్మహత్య సంచలనం కలిగించింది. ఇందుకు నిరసనగా బిజెపి భగ్గుమంది. ప్రత్యర్థుల వేధింపుల వల్లనే మహదేవప్ప ఆత్మహత్యకు పాల్పడ్డారని ఆరోపించింది. సిఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలంతో కాంగ్రెస్ కిడ్నాప్‌లకు, బెదరింపులకు పాల్పడిందని ఆరోపిస్తూ... మిగతా 12లో..

## అమెరికా వాణిజ్య ఒప్పందం భారత్‌కు దెబ్బ

- మన వ్యవసాయాన్ని ముంచేయడం ఖాయం
- వస్త్ర పరిశ్రమకు కూడా కోలుకోలేని నష్టం
- ఎక్స్ వేదికగా మల్లికార్జున ఖర్గే విమర్శలు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి10(ప్రజాజ్యోతి): భారత్ అమెరికాతో మధ్యంతర వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోవడంపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా విమర్శించారు. ఈ ఒప్పందం భారతదేశ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని, రైతులు, పశువులు, వస్త్ర రంగాన్ని బలహీనపరుస్తుందని ఆయన ఆరోపించారు. ఈ ఒప్పందాన్ని మిగతా 2లో..

## మున్సిపల్ ఎన్నికల్లో అధికార దుర్వినియోగం

**కాంగ్రెస్ చర్యలపై ఇసికి బిఆర్ఎస్ నేతల ఫిర్యాదు**




హైదరాబాద్,ఫిబ్రవరి10(ప్రజాజ్యోతి): తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల వేళ అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తుంగలో తొక్కుతోందని భారత రాష్ట్ర సమితి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తింది. మిగతా 2లో..

## వేములవాడ శివరాత్రి ఉత్సవాలకు సిఎంకు ఆహ్వానం

హైదరాబాద్, ఫిబ్రవరి10(ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి మహా శివరాత్రి జాతర మహోత్సవానికి ఆహ్వానించారు. మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్, ఆలయ ఈవో రమాదేవి, ఆలయ అర్చకులు. మిగతా 12లో..

## వాటా కుదరలేదా..? మాట కుదరలేదా.. ?

- అక్రమంగా కృష్ణా నీటిని తరలిస్తున్న ఆంధ్రా
- చోద్యం చూస్తున్న సీఎం రేవంత్ రెడ్డి
- బాబుకు గురు దక్షిణ సమర్పిస్తున్నట్లుగా ఉంది
- మాజీమంత్రి హరీష్ రావు తీవ్ర ఆరోపణలు



హైదరాబాద్,ఫిబ్రవరి10(ప్రజాజ్యోతి): కృష్ణా నదీ జలాలను ఏపీ అప్పనంగా తీసుకుపోతున్నదని.. సీఎం రేవంత్ రెడ్డి మాత్రం జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో కూర్చొని చోద్యం చూస్తున్నాడని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. తాను పూర్తి ఆధారాలతో మాట్లాడుతున్నానని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీష్ రావు అన్నారు. ఏపీ ఇష్టారాజ్యంగా కృష్ణా నీళ్లను తీసుకుపోతున్నది. తెలంగాణ ఇరిగేషన్ శాఖ కేఆర్ఎంబీకి రాసిన లేఖ ఇది. దీని ప్రకారం 664 టిఎంసీలు అంటే 80శాతం నీళ్లు ఏపీ వాడుకున్నది. ఇంతగా ఏపీ వినియోగిస్తుంటే ముఖ్యమంత్రి, నీళ్ల మంత్రి ఏం చేస్తున్నడని హరీష్ రావు ప్రశ్నించారు. 28 జనవరి నాడు మిగతా 12లో..

# తెలంగాణపై కేంద్రం ఆర్థిక వివక్ష

## నిధుల్లో కోత.. ఫెడరలిజంపై దాడే..

- సొమ్ములు మావి...గొప్పలు మీవా.?
- ప్రతిసారి మేమిచ్చాం, మేము తెచ్చాం కాదు
- అది తెలంగాణ ప్రజల సొమ్ము
- తెలంగాణ కేంద్రానికి ఇచ్చేది 1,33,208 కోట్లు...
- కేంద్ర పథకాలతో కలిపి ఇచ్చింది 51 వేల కోట్లు మాత్రమే.
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం



హైదరాబాద్,ఫిబ్రవరి10(ప్రజాజ్యోతి): కేంద్ర ఆర్థిక విధానాల వల్ల దేశానికి అధికంగా ఆదాయం సమకూరుస్తున్న దక్షిణాది రాష్ట్రాలు అన్యాయానికి గురవుతున్నాయని, ఇది కేవలం ఆర్థిక వివక్షే కాదు, రాజకీయ ఉద్దేశంతో కూడిన వివక్ష అని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు. వికసిత్ భారత్ అనే నినాదం ఇస్తూ దేశ అభివృద్ధి గురించి గొప్పలు చెప్పుకుంటున్న కేంద్ర ప్రభుత్వం, దక్షిణాది రాష్ట్రాల పట్ల ముఖ్యంగా తెలంగాణ విషయంలో స్పష్టమైన వివక్ష, నిర్లక్ష్యాన్ని కొనసాగిస్తోందని అన్నారు. 2018-19 నుంచి 2022-23 వరకు ఐదేళ్ల కాలంలో దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం వసూలు చేసిన మొత్తం పన్నులు రూ.90.80 లక్షల కోట్లు అయితే, ఇందులో దక్షిణాది రాష్ట్రాల నుండే పావుభాగానికి పైగా రూ. 22.86 లక్షల కోట్లు వచ్చాయన్నారు. అయినప్పటికీ, ఈ స్థాయిలో ఆదాయం ఇచ్చిన దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం తిరిగి ఇచ్చిన నిధులు మాత్రం కేవలం 16.3 శాతం మాత్రమేనని గణాంకాలు చెబుతున్నాయి. ఇది ఆర్థిక సమాఖ్య మిగతా 2లో..

## వాన్‌పిక్ ప్రాజెక్ట్‌కు సుప్రీంలో ఎదురుదెబ్బ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి10(ప్రజాజ్యోతి): వాన్‌పిక్ ప్రాజెక్ట్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. సీబీఐ నమోదు చేసిన కేసును కొట్టివేయాలన్న పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం డిస్మిస్ చేసింది. కేంద్ర దర్యాప్తు సంస్థ నమోదు చేసిన అభియోగాలను సీబీఐ ప్రత్యేక కోర్టు పరిగణనలోకి తీసుకుందని.. దానికి గల కారణాలు చెప్పలేదంటూ వాన్‌పిక్ యాజమాన్యం తెలంగాణ మిగతా 12లో..

# సంపాదకీయం

## ఎన్నికలంటే.. డబ్బున్నోళ్ల దందా !

ఎన్నికల్లో ప్రలోభాల పర్వంతో తెలంగాణ పల్లెల నుంచి పట్టణాల దాకా మత్తులో జోగుతున్నాయి. మొన్నటి కి మొన్న పంచాయితీ పోరు ముగిసింది. ఇప్పుడు పట్టణపోరు జరుగుతోంది. డబ్బున్న అభ్యర్థులదే హవా. డబ్బులు లేని అభ్యర్థులను ప్రజలు చూసీచూడనట్లుగా ఉంటున్నారు. అతను ఎందుకు ఖర్చు పెడుతున్నాడో అర్థం చేసుకోవడం లేదు. ఎందుకు ప్రలోభ పెడుతున్నాడో గ్రహించడం లేదు. ఇప్పుడు పెట్టిన డబ్బు రేపు ప్రతి చిన్న పనికీ ముక్కుపిండి వసూలు చేస్తాడని గుర్తించడం లేదు. ఎన్నికలు వచ్చాయంటే రాజకీయ నాయకులకన్నా ప్రజలకు ఎక్కువ సంతోషంగా ఉంది. పండగ చేసుకుంటున్నారు. ఇంట్లో వంటావార్పులు అంతంత మాత్రమే. రోజుకు ఎవరో ఒకరు రావడం సాయంత్రానికి దావత్ ఇవ్వడం పరిపాటిగా మారింది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో గత వారం రోజులుగా ఇదే తంతు సాగింది. చివరకు బుధవారం ఎన్నికలు ఉండగా సాయంత్రం కూడా దావత్‌లకు టైమ్ కేటాయించారు. తాగుడు అలవాటు ఉన్నవారికి తాగినంత...తిండి అలవాటున్న వారికి తిన్నంత అన్న లెక్కన సాగడం ప్రజాస్వామ్య పరిహాసాని కి ఎన్నికలు పరాకాష్టగా నిలుస్తున్నాయి. సోమవారం సాయంత్రం మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి తెర పడింది. ప్రలోభాలకు తెర లేచింది. మద్యం, మాంసంతో పాటు ఇతరత్రా కానుకల పంపిణీ ప్రారంభమైంది. పది రోజుల పాటు హోరాహోరీగా సాగిన ప్రచార పర్వం సోమవారం సాయంత్రం ఐదు గంటలతో ముగిసింది. ఆ వెంటనే కొందరు అభ్యర్థులు ఓటర్లపై తాయిలాలు వెదజల్లడం ప్రారంభించారు. కొన్నిచోట్ల ఓ పార్టీ నేతలు ఇంటింటికీ చికెన్ పొట్లాలు పంపించారు. మరో అభ్యర్థి తన వార్డు పరిధిలోని ఓటర్లకు హారతి ప్లేటు పంపిణీ చేసారు. నామినేషన్ల పర్వం ముగిసిన వెంటనే ప్రధాన పార్టీలు రంగంలోకి దిగాయి. దాదాపు పది రోజుల పాటు ప్రచారంతో హోరెత్తించాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నేతలు ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. పట్టణాల్లో గెలుపే లక్ష్యంగా ప్రచారం చేశారు. వందల మందిని వెంటేసుకుని గల్లీగల్లీ చుట్టేశారు. పార్టీల నేతలు వార్డుల వారీగా బాధ్యతలు పంచుకుని ఇంటింటికీ తిరిగారు. ప్రచార పర్వం ముగియడంతో అన్ని పార్టీల నేతలు ప్రలోభాలకు తెర లేపారు. ఉదయమే పోలింగ్‌కు సమయం దగ్గర పడడంతో విచ్చలవిడిగా తాయిలాలు వెదజల్లాయి. చికెన్ వద్దు అన్నవారికి అరకిలో మటన్‌ను పంపించారు. గత రెండ్రోజులుగా మద్యం సీసాలు, కూల్‌డ్రింక్‌లు సరఫరా చేశారు. వీటికి అదనంగా రాత్రిపూట డబ్బుల పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు ప్రజలు చెవులు కొరుక్కున్నారు. ఒక్కో ఓటుకు రూ.1500 నుంచి రూ.3 వేలు ఇచ్చినట్లు సమాచారం. కొన్ని పట్టణాల్లో ఖరీదు కూడా పెంచారు. డివిజన్లు, వార్డుల్లో మద్యం ఏరులై పారుతుండగా, మరోపక్క డబ్బుల పంపకాలు జోరందుకున్నాయి. ఇక, ప్రత్యర్థి ఎంత పంచుతున్నాడు.. అని అంచనా వేస్తూ అంతకుమించి ఓటర్లను ఇవ్వటానికి ఎత్తులు వేయడంలో అభ్యర్థులు తలమునకలయ్యారు. ఇలా యథేచ్ఛగా పంపకాలు జరుగుతున్నప్పటికీ అధికారుల దృష్టిలో మాత్రం పడలేదు. అయితే పరస్పరం ఆయా పార్టీల వారు మా÷-తరం ఆరోపణలు చేసుకున్నారు. ఫలానా పార్టీవారు డబ్బులు పంచుతున్నారంటూ నిందలు వేసారు. స్థానిక నేతల అండతో విచ్చలవిడిగా మద్యం, డబ్బులను పంపిణీ చేస్తుంటే, పోలీసులు వారికి సహకరిస్తున్నారని ఆరోపించారు. ఇదంతా ఒక ఎత్తయితే...ప్రత్యర్థి పార్టీల్లో నాయకులకు డబ్బు, మద్యం ఎరగా వేసి ఎన్నికల్లో గెలుపుకోసం మార్గాలు తయారు చేసుకుంటున్నారు. కోవర్టులను ఏర్పాట్లు చేసుకుని వారి ఎత్తులను చిత్తు చేయడానికి అభ్యర్థులు డబ్బులు ఆశ చూపుతున్నారని సమాచారం. ప్రత్యర్థి అభ్యర్థితో ఉండే ముఖ్యమైన నాయకులు పార్టీ మారకున్నా సమాచారం చేరవేసి వారి ఓటమికి కృషి చేసే వారికి రూ. 50000 నుంచి రూ.లక్ష వరకు ముట్ట చెబుతున్నారని ప్రచారం జరుగుతోంది. ఓటర్లనే కాకుండా ప్రత్యర్థి పార్టీల నాయకులను కూడా ప్రలోభాలకు గురి చేసి పార్టీలు మారడానికి వ్యూహాలు రచిస్తున్నారని తెలిసింది. మొత్తంగా మునిసిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగించారు. వార్డుల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు గెలుపు టెన్షన్‌తో పాటు చైర్మన్ సీటు దక్కుతుందా అనే ఉత్కంఠలో ఉన్నారు. ప్రధాన పార్టీలు చైర్మన్ అభ్యర్థిని ప్రకటించకుండానే ఎన్నికల ప్రచారంలోకి దిగాయి. ఈ నేపథ్యంలో పురపాలికల్లో చైర్మన్ సీటుపై ఆశతో ఆశావహులు భారీగా ఖర్చు పెట్టారు. తన గెలుపుతో పాటు తన పార్టీకి చెందిన వార్డు సభ్యుల గెలుపుకు కూడా వారి భుజస్కంధాలపై వేసుకున్నారు. ఖర్చుకు వెనుకాడకుండా ఆశావహులు అన్నితామై వ్యవహరించారు. అయితే ఇన్నీ చేసిన చివరికి పార్టీకి మెజార్టీ సీట్లు వస్తాయా..? తానే పార్టీ అభ్యర్థిని అవుతానా అనే టెన్షన్‌లో ఆశావహులు ఉన్నారు. ఏదిఏమైనా ఎన్నికల ప్రచారం ముగిసింది. ఎత్తులు, పైఎత్తులు పూర్తయ్యాయి. ప్రజలు ఎవరిని ఆదరిస్తారాఓ చూడాలి. గత సర్పంచ్ ఎన్నికల్లో డబ్బులు తీసుకుని ఓటేయలేదని నిలదీసారు. తమ డబ్బులు వాపస్ ఇవ్వాలని నడిబజారులు పసుపుబయ్యింతో తిరిగారు. ఈ ఎన్నికల్లో అలాంటి విచిత్రాలు ఇంకా ఎన్ని చూడాల్సి వస్తుందో. ఓటర్ల మనసు ఎలా ఉం టుందో వేచి చూడాలి.

## అమెరికా వాణిజ్య ఒప్పందం భారత్‌కు దెబ్బ

మొదటిపేజీ తరువాయి..

ఈ ఒప్పందాన్ని ఆయన ప్రజా సంబంధాల ద్రోహంగా అభివర్ణించారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 9న విడుదలైన వైట్‌హౌస్ ఫ్యాక్ట్ షీట్ ఫిబ్రవరి 6న భారత్- అమెరికా సంయుక్త ప్రకటనలో చేర్చని షరతులను వెల్లడించిందని ఖర్గే ఎత్తిచూపారు. రష్యా చమురు నిలిపివేయడానికి భారత్ నిబద్ధతను ప్రదర్శించడం వల్లే అదనంగా 25 శాతం సుంకాల్ని తొలగించినట్లు అమెరికా ప్రకటన పేర్కొంది. ఇది భారతదేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీయడమేనని ఖర్గే తీవ్రంగా విమర్శించారు. ÷ారత్ అమెరికా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి కేంద్రాన్ని అడిగినప్పుడు రష్యా చమురును నిలిపివేస్తున్నట్లు తమకు చెప్పలేదని ఖర్గే అన్నారు. అయితే ఈ ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బహిరంగంగా ట్వీట్ ద్వారా ప్రకటించాడు. రష్యన్ ఫెడరేషన్ చమురు కొనుగోలును నిలిపివేయడానికి భారతదేశ నిబద్ధతను అదనపు 25 శాతం సుంకాన్ని తొలగించడానికి ఒక షరతుగా జాబితా చేసినట్లు వైట్ హౌస్ ఫ్యాక్ట్ షీట్ స్పష్టంగా చెప్పింది. దీన్నిబట్టి చూస్తే భారతదేశ సార్వభౌమత్వాన్ని హరించడానికి మోడీ ప్రభుత్వం అంగీకరించింది ఎందుకు? అని ఆయన ప్రశ్నించారు. ఈ ఒప్పందం వల్ల భారతదేశ వ్యవసాయం పూర్తిగా దెబ్బతింటుందని ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. పప్పుధాన్యాలు, జన్యుపరంగా మార్పు చేసిన (జిఎం) ఫీడ్, ఎండిన డిస్టిలర్ల ధాన్యాలు (డిడిజిలు) అంటే మొక్కజొన్న, సోయాబీన్స్.. ఇక పశుగ్రాసం కోసం ఎర్రజొన్నలను కూడా అమెరికా నుంచి దిగుమతి చేసుకునేటట్టు సైలెంట్‌గా ఇందులో చేర్చారని ఖర్గే ఆరోపించారు. దీని ఫలితం రెండు కోట్ల రైతులు, పశువుల పెంపకందారులు నష్టోపోవచ్చని ఖర్గే హెచ్చరించారు.

# స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాసం

మొదటిపేజీ తరువాయి..

ఆర్మీ మాజీ చీఫ్ నరవణె అముద్రిత పుస్తకంలోని అంశాలపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చర్చకు పట్టుబట్టిన నేపథ్యంలో ఎంపీలు నిరసనలకు దిగి సస్పెన్షన్‌కు గురయ్యారు. ఈ నేపథ్యంలోనే స్పీకర్ తీరుపై ఆగ్రహానికి గురైన కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానానికి పూనుకుంది. సాధారణంగా అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలంటే 14 రోజుల ముందుగా నోటీసులు ఇవ్వాలి. ఆ ప్రకారం బ్జడెట్ రెండో విడత సమావేశాల్లో అవిశ్వాస తీర్మనం సభలో చర్చకు వచ్చే అవకాశం ఉంటుంది. బ్జడెట్ తొలి విడత సమావేశాలు జనవరి 28న ప్రారంభమై ఫిబ్రవరి 13న ముగియనున్నాయి. రెండో విడత సమావేశాలు మార్చి 9న ప్రారంభమై ఏప్రిల్ 2వ తేదీ వరకు కొనసాగనున్నాయి. విపక్షాల నోటీసును పరిశీలించాల్సిందిగా లోక్‌సభ సెక్రటేరియట్‌ను ఓం బిర్లాను ఆదేశించడంతో ఈ సాంకేతిక లోపం బయటపడింది. విపక్షాలు మొదట ఇచ్చిన నోటీసులో 2026 సంవత్సరానికి బదులుగా 2025 సంవత్సరం అని ఉంది. వెంటనే పొరపాటును సరిచేసి రెండోసారి అవిశ్వాస తీర్మానం నోటీసును లోక్‌సభ సెక్రటరీకి విపక్షాలు అందజేశాయి. ఇండియా కూటమికి చెందిన 118 మంది ఎంపీలు అవిశ్వాస తీర్మానం నోటీసుపై సంతకాలు చేశారు. సభలో మాట్లాడేందుకు విపక్ష నేతలకు స్పీకర్ అవకాశం ఇవ్వడం లేదంటూ ఈ నోటీసు ఇచ్చారు. కాంగ్రెస్, సమాజ్‌వాదీ, డీఎంకే పార్టీలు దీనికి మద్దతు పలుకగా, తృణమూల్ కాంగ్రెస్ ఇంతవరకూ సంతకం చేయలేదు. ఈ ప్రక్రియను సమీక్షించనున్నట్టు టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీ తెలిపారు.అవిశ్వాస తీర్మానంపై రాహుల్ గాంధీ సంతకం చేయలేదని కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో స్పీకర్ తొలగింపు పిటిషన్‌పై ప్రతిపక్ష నేత సంతకం చేయడం సరైంది కాదని, రాహుల్ గాంధీ సంతకం చేయకపోవడానికి అదే కారణమని పేర్కొన్నాయి. కాగా, అవిశ్వాస తీర్మానం పరంగా లోక్‌సభలో బలాబలాలను చూసినప్పుడు లోక్‌సభలో అధికార పార్టీకి స్పష్టమైన మెజారిటీ ఉంది. 293 మందితో మెజారిటీ సభ్యుల బలం వారికి ఉండగా, విపక్షాలకు 214 మంది సభ్యుల బలం ఉంది. అవిశ్వాస తీర్మానానికి ప్రతిపక్షం సిద్ధమైంది. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రసంగానికి అనుమతించనందుకు, కాంగ్రెస్ మహిళా ఎంపీలపై నిరాధార ఆరోపణలు చేసిన బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబేపై చర్యలు తీసుకోనందుకు నిరసనగా స్పీకర్‌పై ఓం బిర్లాపై కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానానికి సిద్ధమైంది. మరి ఈ అవిశ్వాస తీర్మానానికి సంబంధించి నియమనిబంధనలు ఇలావున్నాయి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 94(సీ) కింద లోక్‌సభ స్పీకర్ లేదా డిప్యూటీ స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టొచ్చు. ఈ తీర్మానాన్ని సభ ఆమోదిస్తే స్పీకర్, లేదా డిప్యూటీ స్పీకర్ తమ పదవిని కోల్పోతారు. ఈ తీర్మానానికి సంబంధించి కనీసం 14 రోజుల ముందుగా నోటీసులు ఇవ్వాల్సి ఉంటుంది. లోక్‌సభ కార్యకలాపాల నిబంధనల ప్రకారం, లోక్‌సభ ఎంపీ ఎవరైనా ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టొచ్చు. ఇందుకోసం లిఖిత పూర్వకంగా లోక్‌సభ సెక్రెటరీ జనరల్‌కు ముందస్తు నోటీసు ఇవ్వాలి.

ఆ తరువాత సభలో నిర్వహించాల్సిన కార్యకలాపాల జాబితాలో ఈ తీర్మానాన్ని చేరుస్తారు. దీనిపై చర్చకు ఒక తేదీని కేటాయిస్తారు. ప్రస్తుతం ఈ తేదీని డిప్యూటీ స్పీకర్ నిర్ణయించనున్నారు. ఇక నిర్ణీత తేదీన లోక్‌సభలో ఈ తీర్మానాన్ని ప్రవేశపెడతారు. ఆ సమయంలో సభలో ఉన్న కనీసం 50 మంది ఎంపీలు తీర్మానికి మద్దతు తెలిపితేనే ఓటింగ్‌కు మార్గం సుగమం అవుతుంది. లేకపోతే ఆదిలోనే ఇది వీగిపోతుంది. తీర్మానాన్ని సభ ఓటింగ్‌కు స్వీకరించాక ఎంపీలు మూజువాణీ ఓటు ద్వారా లేదా ఇతర ప్రత్యామ్నాయ ఓటింగ్ విధానాల్లో తమ అభిప్రాయాన్ని తెలియజేస్తారు. ప్రతిపక్షాల తీర్మానం కొన్ని నిబంధనలకు అనుగుణంగా ఉంటేనే డిప్యూటీ స్పీకర్ దాన్ని స్వీకరిస్తారు. అంటే ఎలాంటి సాంకేతిక, ఇతరత్రా లోపాలు ఉండకూడదు. తీర్మానంలో ప్రతిపక్షాలు పేర్కొన్న ఆరోపణలు స్పష్టంగా ఉండాలి.

సభ్యుల వాదనలు, అభిప్రాయాలు, అన్వయాలు, అవమానకరంగా ఉండే వ్యాఖ్యలకు అవిశ్వాస తీర్మానంలో చోటు ఉండదు. ఇందుకు అనుగుణంగా ఉన్న తీర్మానాన్నే డిప్యూటీ స్పీకర్ స్వీకరిస్తారు. ఇక ఓటింగ్ రోజున సభలో ఉన్న మెజారిటీ ఎంపీలు అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా ఓటువేస్తేనే ప్రతిపక్షాల లక్ష్యం నెరవేరుతుంది. ప్రస్తుతం బీజేపీ సారథ్యంలోని ఎన్‌డీఏ కూటమికి 293 ఎంపీల మద్దతు ఉంది. ప్రతిపక్ష ఐఎన్‌డీఐఏ కూటమిలో 238 ఎంపీలే ఉన్నారు. దీంతో, అవిశ్వాస తీర్మానంపై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

## పుస్తక వివాదంపై స్పందించిన మాజీ ఆర్మీ చీఫ్

మొదటిపేజీ తరువాయి..

ఇటీవల పార్లమెంట్ బ్జడెట్ సమావేశాల్లో వివాదం చెలరేగింది. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఈ పుస్తకంలో, మోడీ ప్రభుత్వం చైనాతో ఘర్షణ సమయంలో సమర్థవంతంగా వ్యవహరించలేదని ఉందని ఆరోపణలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నరవాణెళి మౌనాన్ని వీడారు. 'ఇది పుస్తక స్థితి' అని పుస్తక పబ్లిషర్ పెంగ్విన్ రాండమ్ హౌస్ ఇండియా సోషల్ మీడియా పోస్టును ఆయన షేర్ చేశారు. 'ఈ పుస్తకం ప్రచురణ హక్కులు తమవేనని, పుస్తకం ఇంకా ప్రింటింగ్‌కు వెళ్లలేదని, ప్రింట్, డిజిటల్, పీడీఎఫ్ లేదా ఏ రూపంలోనూ మేము ఎక్కడా విడుదల చేయలేదని పెంగ్విన్ రాండమ్ హౌస్ ఇండియా వెల్లడించింది. ఇదే సమయంలో ఇంటర్నెట్‌లో సర్క్యులేట్ అవుతున్న అనధికారిక ప్రింట్లు కాపీరైట్ ఉల్లంఘన కిందకు వస్తాయని, వెంటనే వాటిని ఆపాలని చెప్పింది. ఇప్పుడు ఇదే విషయాన్ని నరవాణెళి కూడా చెబుతున్నారు.కొన్ని రోజులు క్రితం రాహుల్ గాంధీ పార్లమెంట్ ప్రాంగణంలో ఈ పుస్తకం కాపీని చూపిస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. 2020 లడఖ్‌లో భారత్-చైనా ఘర్షణ సమయంలో భారత ప్రభుత్వం సమర్థవంతంగా వ్యవహరించలేదనే విషయాలు ఇందులో ఉన్నాయని ఆరోపణలు చేశారు. ఈ పుస్తకం అధికారికంగా విడుదల కాలేదని చెబుతూ లోక్‌సభలో రాహుల్ గాంధీ ఈ పుస్తకంలోని భాగాలను చదివేందుకు అనుమతించలేదు. మరోవైపు, ఇంకా పబ్లిష్ కాని పుస్తకం అక్రమంగా పంపిణీ చేయడంపై ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

## పిఎంజివై నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపండి


మొదటిపేజీ తరువాయి..

నిర్మాణానికి నిధులు మంజూరు చేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు నేడు డా. బీ.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో పీ.ఎం.జి.ఎస్.వై 4 వ దశ పనుల మంజూరుకై పంపే ప్రతిపాదనలపై రాష్ట్ర స్థాయి స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్ లతోపాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ రామకృష్ణా రావు మాట్లాడుతూ, పీ.ఎం.జి.ఎస్.వై లో భాగంగా ఇప్పటి వరకు మూడు దశలలో రాష్ట్రానికి మంజూరైన రహదారులు, వంతెనల నిర్మాణ పనులను పూర్తి చేశామని, ఈ పథకం నాలుగవ దశ క్రింద రాష్ట్రంలో పక్కా రహదారులు లేని 227 ఆవాసాలల్లో 642.23 కిలోమీటర్ల రహదారుల నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపాలని అన్నారు. అయితే, వీటిలో, 34 పనులకు గాను 148 కిలోమీటర్లకు అటవీ శాఖ అనుమతులు పొందాల్సి ఉందని, ఈ మార్గాల్లో బ్రిడ్జిల నిర్మాణ పనులకు సంబంధించి మరో వారం రోజుల్లో డీపీఆర్ లను పూర్తి చేస్తామని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీధర్ తెలిపారు.

# తెలంగాణపై కేంద్రం ఆర్థిక వివక్ష

మొదటిపేజీ తరువాయి..

స్ఫూర్తికి పూర్తి విరుద్ధం అని మంత్రి వ్యాఖ్యానించారు.పన్నులు చెల్లించిన ప్రతి రూపాయికి తిరిగి వచ్చే నిధులను పోల్చితే కేంద్రం పాటిస్తున్న ద్వంద్వ వైఖరి బయటపడుతుందని మంత్రి తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలకు రూపాయికి సగటున 30 పైసలు ఇస్తూ, ఇదే సమయంలో బీహార్, ఉత్తరప్రదేశ్ లాంటి ఉత్తరాది రాష్ట్రాలకు రూ.1కి రూ.4 చొప్పున ఇస్తున్నారని, ఇది ఆర్థిక అసమతుల్యతను పెంచడమే కాకుండా, ఉత్తర, దక్షిణాది రాష్ట్రాల మధ్య విభేదాలను



సృష్టించే ప్రమాదకర ధోరణి అని హెచ్చరించారు. ఎక్కువ పన్నులు చెల్లించే రాష్ట్రాలను శిక్షించడం, తక్కువ వసూళ్లు చేసే రాష్ట్రాలను ప్రోత్సహించడం కేంద్ర విధానంగా మారిందని మంత్రి ఆరోపించారు. కేంద్రం చెప్పుకునే వికసిత్ భారత్ విధానం అంటే ఇదేనా అని మంత్రి ప్రశ్నించారు. డిసెంబర్ లో జరిగిన పార్లమెంట్ సమావేశాలలో అడిగిన ప్రశ్నకు సమాధానంగా 2024-25 లో తెలంగాణ రాష్ట్రం నుండి 1,33,208 కోట్ల పన్నులు వసూలు అయితే.. కేంద్రం నుండి రాష్ట్రానికి కేంద్ర పన్నుల రూపంలో 27,050 కోట్లు, కేంద్ర గ్రాంట్ల రూపంలో 7,913 కోట్లు, కేంద్ర ప్రాయోజిక పథకాల రూపంలో 16,762 కోట్లు మొత్తంగా 51,725 కోట్లు విడుదల చేసినట్లు పార్లమెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి సమాధానం చెప్పారని ఈ సందర్భంగా మంత్రి వివరించారు. 'పథకాల రూపంలో వచ్చిన నిధులను కూడా కలిపితేనే ఈ మొత్తం వస్తోంది. స్వేచ్ఛగా వినియోగించుకునే నిధులు మాత్రం మరింత తక్కువ' అని మంత్రి వివరించారు. జీఎస్టీ సవరణల కారణంగా తెలంగాణ రాష్ట్రం ఇప్పటికే ఏడాదికి సుమారు రూ.8 వేల కోట్లు నష్టపోతోందని మంత్రి తెలిపారు. ఇక 15వ ఆర్థిక సంఘం సూచించిన రెవెన్యూ లోటు గ్రాంట్లను 16వ ఆర్థిక సంఘం పూర్తిగా పక్కన పెట్టడంతో రాష్ట్రాల ఆర్థిక స్వాతంత్యం÷-ర దెబ్బతిన్నదని విమర్శించారు. రంగాలవారీగా, రాష్ట్రాల ప్రత్యేక గ్రాంట్లకు కత్తెర పెట్టడం వల్ల తెలంగాణకు మరో రూ.5 వేల కోట్ల వరకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ఇది కేవలం లెక్కల విషయం కాదు. ఇది కేంద్రంలో ఉన్న పాలకుల రాజకీయ ఆలోచనల ఫలితం. బలమైన రాష్ట్రాలను బలహీనపరచి, ఆర్థికంగా ఆధారపడేలా చేయాలనే ఉద్దేశమే కనిపిస్తోందని తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. దక్షిణాది రాష్ట్రాలలో బిజెపి పార్టీ అస్థిత్వాన్ని నిలబెట్టుకోవాలనే ఉద్దేశ్యంతోనే దక్షిణాది రాష్ట్రాలకు ముఖ్యంగా తాము అధికారంలో లేని రాష్ట్రాలకు తక్కువ నిధులు విడుదల చేసి, వారి కుంచిత స్వభావాన్ని చూపెడుతున్నారని అన్నారు. ఫెడరల్ వ్యవస్థలో రాష్ట్రాలు భాగస్వాములే కాని, కేంద్రం దయాధర్మాలపై ఆధారపడేవి కావని మంత్రిగారు స్పష్టం చేశారు. దేశ సమగ్ర అభివృద్ధి సాధించాలన్న, కేంద్రం చెప్పుకుంటున్న వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవాలన్నా, అన్ని రాష్ట్రాలకు సమన్యాయం జరగాలని, ముఖ్యంగా ఆదాయం సమకూర్చే రాష్ట్రాలపై వివక్ష మానుకోవాలని ఈ సందర్భంగా కేంద్రాన్ని మంత్రి కోరారు. తెలంగాణ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహించే బిజెపి ఎంపీలు మరియు కేంద్ర మంత్రులు కూడా తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని పదేళ్లలో ఏనాడు ప్రశ్నించకపోగా, రాష్ట్రానికి అన్ని తెచ్చాం, ఇన్ని చేశాం, రాష్ట్ర ఖజానాకు కేంద్రమే పూర్తి నిధులు సమకూరుస్తుందనట్లు మాట్లాడటం వారి పతనానికి నాంది. జాతీయ రహదారుల నిర్మాణాలను కూడా రాష్ట్రానికి విడుదల చేసే నిధుల ఖాతాలలో వేస్తున్న ఈ నాయకులు, వాటిని నిర్మించి మళ్లీ ప్రజల నుండే టోల్ చార్జీల రూపంలో వసూలు చేస్తున్న విషయాన్ని మరిచారా అని మంత్రి ప్రశ్నించారు. ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం రుణమాఫీ, రైతు భరోసా, పంట కొనుగోళ్లు, సాగునీటి ప్రాజెక్టులు, ఉచిత విద్యుత్ వంటి పథకాలతో భారీగా ఖర్చు చేస్తోందని, కానీ కేంద్రం నుంచి రావాల్సిన న్యాయమైన వాటా రాకపోవడం రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి అడ్డంకిగా మారుతోందని మంత్రి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ యూనియన్ బ్జడెట్ లో చేర్చాల్సిందిగా చేసిన ప్రతిపాదనలలో ఒక్కటి కూడా మంజూరు చేయలేదని, ఇప్పటికైనా తెలంగాణను రాజకీయంగా శిక్షించే బ్జడెట్‌లు ఇక మానుకోని, ఫెడరలిజాన్ని గౌరవించి, తెలంగాణకు న్యాయమైన వాటా ఇవ్వాలని, లేకపోతే వికసిత్ భారత్ ఒక నినాదంగానే మిగిలిపోతుందని, నిజమైన అభివృద్ధి సాధ్యం కాదని మంత్రి స్పష్టం చేశారు. ఈ విషయంలో రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపి నాయకులు కూడా తెలంగాణకు రావాల్సిన న్యాయబద్దమైన వాటాకోసం కేంద్రంతో పోరాడటానికి మాతో కలిసి రావాలని మంత్రి కోరారు.

## మున్సిపల్ ఎన్నికల్లో అధికార దుర్వినియోగం

మొదటిపేజీ తరువాయి..



బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ కురువ విజయ్ కుమార్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం మంగళవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదినిని కలిసి, అధికార కాంగ్రెస్ పార్టీ అక్రమాలపై సమగ్ర వినతి పత్రాన్ని సమర్పించింది. మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి తప్పదని తెలిసి కాంగ్రెస్ నేతలు అడ్డదారులు తొక్కుతున్నారని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ప్రచారం ముగిసినా.. అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ఓటర్లను ప్రభావితం చేస్తున్నారని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసిన వారిలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొమ్మెర రామ్మూర్తి, సురివి యాదయ్య గౌడ్, పార్టీ లీగల్ సెల్ ప్రతినిధి సదానంద్ తదితరులు పాల్గొన్నారు.

## గోషామహల్‌లో భారీగా నగదు పట్టివేత

### అనుమానాస్పదంగా ఉన్న ముగ్గురి అరెస్ట్

హైదరాబాద్,ఫిబ్రవరి10(ప్రజాజ్యోతి): గోషామహల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పోలీసులు భారీ మొత్తంలో నగదు పట్టుకున్నారు. సోమవారం సాయంత్రం గోషామహల్ గ్యాన్‌బాగ్ కాలనీలోని గోకుల్ గోల్డ్ ఎలక్ట్రిక్ ఐటమ్స్ షాప్ సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలపై అనుమానాస్పదంగా సంచులతో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సాధారణ తనిఖీల్లో భాగంగా వీరిని ఆపి పరిశీలించగా.. సంచుల్లో భారీగా డబ్బు ఉన్నట్లు బయటపడింది.తనిఖీలో మూడు సంచుల్లో భారీ మొత్తంలో నగదు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మొత్తం నగదు విలువ రూ.76,87,650గా నిర్ధారణైంది. నగదు తరలింపు తీరు అనుమానాస్పదంగా ఉండటంతో పోలీసులు వెంటనే చర్యలు చేపట్టారు. అనుమానితులను జ్యోతిరామ్, గణపతి రామ్, మహేందర్‌లుగా పోలీసులు గుర్తించారు. ముగ్గురినీ గోషామహల్ పోలీస్‌స్టేషన్ కు తరలించి నగదుపై విచారణ చేపట్టారు. విచారణ సమయంలో అనుమానితులు పొంతనలేని సమాధానాలు ఇవ్వడంతో పాటు నగదుకు సంబంధించిన ఎలాంటి ధ్రువీకరణ పత్రాలను సమర్పించలేక పోయారు. దీంతో నగదును పోలీసులు సీజ్ చేశారు. ఈ ఘటనపై గోషామహల్ ఇన్‌స్పెక్టర్ స్పందిస్తూ.. స్వాధీనం చేసుకున్న నగదును ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారులకు అప్పగించనున్నట్లు తెలిపారు. అక్రమ నగదు తరలింపులపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.

డాక్యుమెంట్ పోయినది
నేను అనగా చిట్టెంపల్లి అనసూయ
రెడ్డిపల్లి గ్రామం నుండి మొయినాబాద్
వెళ్తుండగా రెడ్డిపల్లి శ్రీనివాస కాలనీలో గల సర్వే నెంబర్
110ఆ1/1/1ఆ,110ఆ2/1,110ఆ1/1/1ఆ,
110ఆ2/2110 ప్లాట్ నంబర్ 02,డాక్యుమెంట్ నెంబర్ 13345/2019
చదరపు,127 గల ఒరిజినల్ డాక్యుమెంట్ తో కూడిన పేపర్ పోయినవి.
దొరికిన వాళ్ళు ఈ క్రింది నంబర్ కి ఫోన్ చేసి ఇవ్వగలరు.
ఫోన్ నెంబర్,9703601689

# కార్పొరేట్ లాభాల కోసమే లేబర్ కోడ్‌లు

- ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెతో కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి
- భూపాల్, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి



**మంచిర్యాల, 10, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) :** కార్పొరేట్ సంస్థల లాభాల కోసమే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు ఉన్నాయని, వాటిని వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేసి కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి భూపాల్ పిలుపునిచ్చారు. సమ్మె జయప్రదనికి మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్‌లోన సీఐటీయూ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ మోడీ ప్రభుత్వం దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేట్ కార్పొరేట్ సంస్థలకు కారుచౌకగా అమ్ముతోందని తీవ్రంగా విమర్శించారు. మరోవైపు ఉద్యోగుల, కార్మికుల చట్టబద్ధమైన హక్కులను రద్దు చేస్తూ ఎలాంటి ప్రయోజనం లేని నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందని ఆరోపించారు. సింగరేణి సంస్థను దశలవారీగా ప్రయివేటీకరణ చేయడానికి కేంద్ర ప్రభుత్వం పూనుకుంటోందని, వ్యవసాయాన్ని నమ్ముకుని జీవిస్తున్న రైతులను నష్టాల పాలు చేయాలనే ఉద్దేశంతో అమెరికా ట్రంప్‌కు భయపడి జీరో సుంకాలతో అమెరికా నుంచి పంటల దిగుమతులు చేపడుతోందని పేర్కొన్నారు. ఈ విధానాలు దేశ ప్రయోజనాలకు, రైతు-కార్మిక వర్గాలకు తీవ్ర నష్టం కలిగిస్తాయని అన్నారు. దేశాన్ని, కార్మిక చట్టాలను, వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాలంటే ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర కార్మిక సంఘాలైన సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, హెచ్‌ఎంఎస్‌లతో పాటు ప్రాంతీయ సంఘాలు ఐఎఫ్‌టీయూ, బీఆర్ఎస్ (కేవీ), రైతు-కూలీ సంఘాల సంయుక్త కమిటీ పిలుపులో భాగంగా ఈ సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంచిర్యాల జిల్లాలోని అన్ని రంగాల ఉద్యోగులు, కార్మికులు, రైతులు, కూలీలు, అసంఘటిత రంగ కార్మికులు సమ్మెలో పాల్గొని ఉద్యమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఐటీయూ మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు సంకె రవి, ఎస్‌సీఈయూ యూనియన్ రాష్ట్ర నాయకులు మెండే శ్రీనివాస్‌తో పాటు శ్రీరాంపూర్ బ్రాంచి నాయకులు కస్తూరి, చంద్రశేఖర్, వెంగల శ్రీనివాస్, శ్రీపతి భానేష్ పాల్గొన్నారు.

# రోటి గూడ గ్రామంలో కేవైసీపై ప్రజలకు అవగాహన కార్యక్రమం



**జన్నారం,ఫిబ్రవరి10(ప్రజాజ్యోతి) :** జన్నారం మండలం రోటి గూడ గ్రామంలో కేవైసీ పై ఆర్బిఐ కౌన్సిలర్ వేల్పుల రవీందర్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు ఖాతాదారుల భద్రత కోసం సైబర్ మోసాల బారిన పడకుండా ఆర్బిఐ పలువిధాలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం ప్రతి బ్యాంక్ ఖాతాదారుడు కేవైసీ పూర్తిగా అలాగే సరైన సమయంలో అప్డేట్ చేసుకోవడం తప్పనిసరి అని తెలిపారు. బ్యాంకు ఖాతా నిజమైన వ్యక్తిదేనా అనే విషయాన్ని నిర్ధారించేందుకు చేసే ప్రక్రియని కేవైసీ అంటారని వివరించారు. ఇందులో ఆధార్, పాన్, ఫోటో, చిరునామా, మొబైల్ నెంబర్ వంటి వివరాలు ఉంటాయని తెలిపారు. బ్యాంకు ఖాతా తెరిచేటప్పుడు ప్రతి బ్యాంక్ వేరువేరుగా వెరిఫికేషన్ చేయడం తప్పనిసరని ఒకసారి కేవైసీ చేస్తే సరిపోతుందని అన్నారు. ఈ కేవైసీ లో సెంట్రల్ కేవైసీ ఒకసారి చేస్తే 14 అంకెల సీకేవైసీ నెంబర్ వస్తుందని ఇది ఏ బ్యాంకులో అయినా ఉపయోగపడుతుంద ని వివరించారు. ఒకవేళ చిరునామా కాని మొబైల్ నెంబర్ మారినప్పుడు గాని కొన్ని సంవత్సరాల తర్వాత గాని ఆర్.బి.ఐ నిబంధనల ప్రకారం రీ కేవైసీ తప్పనిసరని సూచించారు. కేవైసీ చేయించడం వల్ల బ్యాంకు ఖాతా సురక్షితంగా ఉంటుందని అలాగే మొబైల్ బ్యాంకింగ్ సేవలు, పెన్షన్, సబ్సిడీ, ప్రభుత్వ పథకాల డబ్బులు సకాలంలో ఖాతాలో జమ అవుతాయని తెలిపారు. దీనివల్ల సైబర్ మోసాలు, నకిలీ ఖాతాలు తగ్గి మీ డబ్బుకు పూర్తి భద్రత లభిస్తుందని వివరించారు. ఒకవేళ కేవైసీ పూర్తిగా లేకపోతే ఏటీఎం సేవలు,యూపీఐ సేవలు నిలిచిపోతాయని అలాగే ప్రభుత్వ డబ్బులు ఖాతాలోకి రాకపోవచ్చు అని బ్యాంకు ఖాతా కూడా తాత్కాలికంగా ఫ్రీజ్ అయ్యే అవకాశం ఉందని తెలిపారు. సైబర్ మోసాల బారిన పడకుండా ఉండాలంటే మీ ఏటీఎం, పాస్ బుక్, చెక్ బుక్ అలాగే ఓటిపి ఎవరికి ఇవ్వకూడదని, మీ ఖాతాలో డబ్బులు వేసి తీసుకుని ఇస్తే మీకు కమిషన్ ఇస్తామని అన్న మాటలు నమ్మకండి అని, అపరిచితుల కోసం మీ ఖాతా ఉపయోగించవద్దని సూచించారు. అలాగే కేవైసీ పేరుతో వచ్చే ఫోన్ కాల్స్ అసలు నమ్మకూడదు అని బ్యాంక్ ఎప్పుడు ఫోన్ ద్వారా కేవైసీ చేయదని తెలిపారు. మీ డబ్బులు మీ చేతుల్లో ఉండాలంటే కేవైసీ ఎప్పటికప్పుడు నవీకరించుకోవాలని తెలిపారు.

# జిల్లా స్థాయి క్రీడా పోటీలకు బెల్లంపల్లి విద్యార్థుల ఎంపిక



**మంచిర్యాల, 10, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఈ నెల 13 న నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీలకు బెల్లంపల్లికి చెందిన పలువురు విద్యార్థులు ఎంపికయ్యారని అథ్లెటిక్స్ అసోసియేషన్ కోచ్ సల్పల సంతోష్ తెలిపారు. ఈ నెల 6వ తేదీన బెల్లంపల్లి జనరల్ వెల్ఫేర్ కాలేజీ క్రీడా మైదానంలో నిర్వహించిన చీఫ్ మినిస్టర్ కప్ పోటీల్లో ప్రతిభ కనబరిచి కే. దీక్ష, యు. సాయి యశ్వంత్, ఎం. సహస్య, ఎండి. గౌసుద్దీన్, కే. సహస్ర, బి. విష్ణువర్ధన్‌లు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఆయన వివరించారు. క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడంలో తమ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్న సల్పల సంతోష్, క్రీడలకు పెద్దపీట వేసే ఈ అవకాశాన్ని విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్

- స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, శాంతియుతంగా ఎన్నికల నిర్వహణే లక్ష్యం
- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**మంచిర్యాల, 10, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) :** మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌ను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం తెలిపారు. మంచిర్యాల , పెద్దపల్లి జోన్‌ల పరిధిలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా విస్తృత భద్రతా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. మంచిర్యాల జోన్ పరిధి లో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు క్యాతన్‌పల్లి, బెల్లంపల్లి, చెన్నూర్, లక్షెట్టిపేట మున్సిపాలి టీల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో 60- డివిజన్లు ,మొత్తం వార్డులు- 89, పోలింగ్ కేంద్రాలు-444, పోలింగ్ లొకేషన్లు- 128 అని తెలిపారు . పెద్దపల్లి జోన్ పరిధి లో..రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని మున్సిపాలిటీల్లో ఎన్నికలు జరుగనున్నాయని, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో 60 డివిజన్లు మున్సిపాలిటీల్లో మొత్తం 64 వార్డులు, పోలింగ్ కేంద్రాలు-407, పోలింగ్ లొకేషన్లు- 126 అని మొత్తంగా కమిషనరేట్ పరిధిలో మొత్తం పోలింగ్ కేంద్రాలు- 851, సాధారణ కేంద్రాలు-513, క్రిటికల్ కేంద్రాలు- 338 ని వివరించారు.

**భద్రతా ఏర్పాట్ల ప్రకారం** ...ఎన్నికల ముందు రోజు, పోలింగ్ రోజు, ఫలితాల అనంతరం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా బందోబస్తు ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు. పెద్దపల్లి జోన్‌లో 5 ప్రాంతాల్లో, మంచిర్యాల జోన్‌లో 4 ప్రాం తాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి 24 గంటల నిఘాతో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో భాగంగా (ఇప్పటివ రకు) నగదు కేసులు- 2 కాగ 2,58,000 సీజ్, మద్యం కేసులు- 105 కాగా 787.85 లీటర్లు సీజ్ (విలువ 5,88,827.50), గంజాయి కేసులు- 4 కాగా 2,100 గ్రాములు సీజ్ (విలువ 1,06,250), పిడిఎస్ బియ్యం కేసులు- 3 కాగ 3.5 క్వింటాళ్లు సీజ్ (విలువ 8,750) మొత్తం సీజ్ విలువ 9 లక్షల 58 వేల 827.50అని తెలిపారు. మొత్తం 135 కేసుల్లో 282 మందిని బైండో వర్ చేసినట్లు, గన్ లైసెన్స్ కలిగిన 21 మంది తమ ఆయుధాలను డిపాజిట్ చేయగా, ఒక లైసెన్స్ ట్రాన్స్‌ఫర్ చేయబడిందని, 47 గన్ లైసెన్సులు బ్యాంకులకు సంబంధించినవిగా ఉన్నట్లు తెలిపారు.

**భద్రతా బలగాల ఏర్పాట్ల ప్రకారం** ..డీసీపీలు- 2, అడిషనల్ డీసీపీ- 1, ఏసీపీలు- 7, సీఐలు- 28, ఎస్ఐలు-86, ఏఎస్ఐలు/హెడ్ కానిస్టేబుళు /కానిస్టేబుళ్లు- 596, హోంగార్డులు- 195, ఆర్మ్డ్ సిబ్బంది-122, క్యూఆర్‌టి టీమ్స్- 95, రూట్ మొబైల్ పార్టీలు- 69, ఇతర సిబ్బంది సుమారు 298 అని మొత్తం సుమారు 1,500 మంది పోలీస్, భద్రతా సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. కంట్రోల్ రూమ్, క్విక్ రెస్పాన్స్ టీమ్స్, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద స్ట్రైకింగ్ ఫోర్స్‌లు సిద్ధంగా ఉన్నాయని కమిషనర్ తెలిపారు. గుంపులుగా తిరగడం, గొడవలు, బెదిరింపులు, డబ్బు, మద్యం, బహుమతుల పంపిణీ వంటి చర్యలు ఎన్నికల నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేస్తూ, ఉల్లంఘనలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ధైర్యంగా, శాంతియుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేం దుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

# మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్...'కౌన్ బనేగా బాద్ షా..?

- కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ముక్కోణపు సమరం
- ఫలితాలపై ఉత్కంఠ...



**మంచిర్యాల, 10, ఫిబ్రవరి (ప్రజాజ్యోతి) :** మొదటి సారి ఏర్పడిన మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో నేడు జరుగుతున్న ఎన్నికలు రాజకీయంగా అత్యంత కీలకంగా మారాయి. కాంగ్రెస్ పార్టీ, భారతీయ జనతా పార్టీ (బీజేపీ), భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) మధ్య ముక్కోనపు పోటీ నెలకొనడంతో ఎన్నికల వాతావరణం ఉత్కంఠభరితంగా మారింది. గెలుపు,ఓటముల తేడా స్వల్పంగా ఉండే అవకాశాలు కనిపించడంతో రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది. గత కొన్ని రోజులుగా మూడు ప్రధాన పార్టీలు ఇంటింటి ప్రచారం, రోడ్‌షోలు, సభలు, సమావేశాలతో విస్తృత ప్రచారం నిర్వహించాయి. అభ్యర్థుల వ్యక్తిగత ప్రతిభ, స్థానిక సమస్యలపై అవగా హన, పార్టీ బలం ఆధారంగా గెలుపుపై అంచనాలు వేస్తూ పార్టీ శ్రేణులు వ్యూహాలు రచించాయి. ఓటర్ల స్పందన ప్రతి డివిజన్‌లో భిన్నంగా ఉండటం గమనార్హం. ఈ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ కేటాయింపుతో ఉన్న మేయర్ పీఠం అత్యంత కీలకంగా మారడంతో అన్ని పార్టీలు ప్రత్యేక దృష్టి సారించాయి. మేయర్ పదవి దక్కించుకోవడమే లక్ష్యంగా రాజకీయ సమీకరణలు, వ్యూహాత్మక ప్రచారం కొనసాగాయి. మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని మొత్తం 60 డివిజన్లలో అగ్రకులాలతో పాటు బీసీ వర్గాలకు చెందిన ఓటర్ల సంఖ్య గణనీయంగా ఉండటంతో ఫలితాలను తారుమారు చేసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. కొన్ని డివిజన్లలో కుల సమీకరణలు ప్రభావం చూపించినా, అన్ని చోట్ల అదే స్థాయిలో ప్రభావం ఉండకపోవచ్చని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. అయితే, ఎక్కువశాతం డివిజన్లలో పార్టీ గుర్తు, అభ్యర్థి స్థానికత, ప్రజలతో ఉన్న అనుబంధం, చేపట్టిన ప్రచార శైలి ఆధారంగానే గెలుపు నిర్ణయమయ్యే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. పోలైన ఓట్ల శాతం కూడా అభ్యర్థుల భవితవ్యాన్ని మార్చే కీలక అంశంగా మారే అవకాశముందని చెబుతున్నారు. ఏది ఏమైనా, ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించి ఏ పార్టీకి, ఏ అభివృద్ధికి పట్టం కడతారో ఈ నెల 13న జరిగే ఓట్ల లెక్కింపుతో స్పష్టమవనుంది. అప్పటివరకు ఉత్కంఠ తప్పదు. గెలుపు సాధించబోయే అభ్యర్థులకు శుభాకాంక్షలు.

# మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లలో ప్రత్యేక వైద్య శిబిరాలు

- డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో అత్యవసర వైద్య సేవలు - జిల్లా వైద్యాధికారి డా. ఎస్.అనిత





**మంచిర్యాల, 10, ఫిబ్రవరి (ప్రజాజ్యోతి) :** మునిసిపల్ సాధారణ ఎన్ని కల నిర్వహణలో భాగంగా జిల్లాలోని అన్ని మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.అనిత మంగళవారం తెలి పారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలుగా ఈ వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు అన్నారు.ఈ వైద్య శిబిరాలలో వైద్యులు, వైద్య సిబ్బంది, 108 అత్యవసర సేవల సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటారని, అన్ని రకాల అత్యవసర మందులు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు సమృద్ధిగా ఉంచినట్లు డా. అనిత వివరిం చారు. ఎన్నికల సమయంలో ఏవైనా ఆరోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే తక్షణ వైద్య సేవలు అందించేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా డాక్టర్ ఏ. ప్రసాద్ (ప్రోగ్రాం ఆఫీసర్), డాక్టర్ సుధా కర్ నాయక్ (జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి), డాక్టర్ అనిల్ (ప్రోగ్రాం ఆఫీసర్), డాక్టర్ అరుణశ్రీ (ప్రోగ్రాం ఆఫీసర్) ఆధ్వర్యంలో జిల్లా లోని అన్ని మున్సిపల్ పరిధుల్లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ వోలు వెంకటేశ్వర్లు, నామ్దేవ్, రఘుపతి, లింగారెడ్డి, స్వామి, డీపీవో ప్రశాంతి, డీపిహెచ్ఎన్ పద్మ, మార్తా, అల్లాడి శ్రీనివాస్, బుక్క వెంకటేశ్వర్, జిల్లా మాస్ మీడియా అధికారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. అనిత జిల్లాలోని అన్ని డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించి, వైద్య శిబిరాల నిర్వహణపై తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ప్రతి కేంద్రంలో వైద్యులు, వైద్య సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరాలలో ఆర్బీఎస్కే వైద్యులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, వైద్య సిబ్బంది, 108 సిబ్బంది సేవలంది స్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అజీజ్ ఇంజనీరింగ్ కాలేజ్, ఎంపీడీవో ఆఫీస్, లక్షట్‌పేట్, క్యాతం పల్లి, బెల్లంపల్లి, చెన్నూర్ పరిధిలోని డిస్ట్రిబ్యూ షన్ సెంటర్లలో ఈ వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

# వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

గ్రామాల్లో పర్యటించాలి. డిఎంహెచ్వో ఎస్ అనిత





**జన్నారం,ఫిబ్రవరి10(ప్రజాజ్యోతి) :** జన్నారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అలాగే ఉప కేంద్రంలోని వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత అన్నారు.మంగళవారం నాడు జన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును ఆకస్మికంగా సందర్శించి వైద్యులు వైద్య సిబ్బందితో వైద్య ఆరోగ్య కార్యక్రమాల పైన సమీక్ష నిర్వహించారు .ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలు మరియు వ్యాక్సినేషన్ కార్యక్రమము వ్యాక్సిన్ నిలువలను ప్రతి బుధవారము శనివారము వ్యాక్సినేషన్ కార్యక్రమాలను వందశాతం పూర్తి చేయాలని, సరైన సమయంలో టీకాలు అందించాలని ఆదేశించారు.

అదేవిధంగా వైద్య ఆరోగ్య కార్యక్రమాల టార్గెట్లపై వైద్య సిబ్బందితో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఉప కేంద్రం పరిధిలో వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని వారికి కేటాయించిన గ్రామాలలో సందర్శనలు చేయాలని ఇంటింటికి తిరిగినప్పుడు తల్లులు గర్భవతులు వృద్ధులు, చిన్న పిల్లలతో మాట్లాడడం వారికి వైద్య ఆరోగ్య కార్యక్రమాల గురించి తెలియజేయాలని, అలాగే ముఖ్యంగా వాతావరణ మార్పులతో వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని కీటక జనిత వ్యాధులైన దోమలు కుట్టడం ద్వారా వచ్చే మలేరియా డెంగ్యూ చికెన్ గునియా లాంటివి ప్రబలకుండా చర్యలు చేపట్టాలని, గ్రామపంచాయతీ సర్పంచుల సహకారంతో ముందస్తు చర్యల్లో భాగంగా పరిసరాల పరిశుభ్రత ఫ్రైడే పాటించడము చేయాలని, అదేవిధంగా అసంక్రమణ వ్యాధుల్లో భాగంగా జీవనశైలిలో మార్పుల ద్వారా వచ్చే వ్యాధులు 30 సంవత్సరముల పైబడిన వారందరికీ పరీక్షలు చేయాలని డయాబెటిస్ రక్తపోటు బిపి క్యాన్సర్ లాంటివి తొందరగా గుర్తించడము చికిత్సలు అందించడం అవగాహన కలిగించడం చేయాలని అదే విధంగా క్షయ నియంత్రణలో భాగంగా మారుమూల ప్రాంతాలలో మొబైల్ ఎక్స్రే ద్వారా పరీక్షలు చేస్తున్నట్లు తెలియజేశారు ముఖ్యంగా ఆరోగ్య అవగాహన శిబిరాలను పెట్టాలని సూచించారు.మారుమూల ప్రభావిత ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఉమశ్రీ, వైద్య సిబ్బంది సి హెచ్ ఓ వెంకటేశ్వర్లు, డిపిఓ ప్రశాంతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పోన్కల్‌లో గ్రామసభ





**మామడ ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి) :** మామడ : పోన్కల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం గ్రామసభను నిర్వహించారు. గ్రామంలో ఇప్పటివరకు కొనసాగిన అభివృద్ధి పనులు, కొనసాగాల్సిన పనుల పైన స్థానిక సర్పంచ్ చిట్యాల లక్ష్మి, ఉప సర్పంచ్ పారిపెల్లి రాజా రెడ్డి, వార్డు సభ్యులు కూర్మ లక్ష్మీ, బెజ్జంకి రాజశేఖర్, తమ్మల్ల లావణ్య, ఆసిఫా బేగం, పత్తిరి రాజన్న, చిలివేరి వినోద్ కుమార్, రెబ్బాస్ రాజేశ్వర్, సల్కం ప్రశాంత్, కొరిపెల్లి సుధాకర్ రెడ్డి, మెట్టు లావణ్య, పెద్దింటి రుక్మ, మెట్టు రమేష్, నిమ్మ తోట లహరి, గ్రామ ప్రజలు చర్చిం చారు. గ్రామ సభలో చర్చించిన పనులు చేపట్టడం జరుగు తుందని సర్పంచ్, ఉప సర్పంచ్ తెలిపారు. అనంతరం గ్రామంలో సి ఎస్ సి కొరకు స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిట్యాల రాజారెడ్డి, అట్ల ఉమేష్ రెడ్డి, మంగు లింగన్న, సల్కం శేఖర్, రెడ్డి నర్సారెడ్డి, సాగర్,ముత్యం,రఫీ తో పాటు గ్రామ ప్రజలు ఉన్నారు.

# దేశీదారు అమ్ముతున్న ఒక వ్యక్తిపై కేసు నమోదు

115 దేశీదారు బాటిల్స్ సీజ్



**నేరడిగొండ ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి) :** ఈ రోజు కచ్చితమైన సమాచారం మేరకు నేరడిగొండ మండలం లోని రాజుల తండా గ్రామం లో సోదాలు నిర్వహించాగా సబ్లె విగ్నేష్ సింగ్ తండ్రి రతన్ సింగ్ అనే వ్యక్తి మహారాష్ట్ర కి చెందిన దేశీదారు బాటిల్స్ అమ్ముతూ పట్టుబడ్డారు. మొత్తం 115 (90) ఎం.ఎల్ బాటిల్స్ లభించినాయి. సబ్లె విగ్నేష్ సింగ్ వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ ఎండి. జుల్ఫీకర్ అహ్మద్ తెలిపినారు. ఈ దాడులలో ట్రైనీ సబ్ ఇన్ స్పెక్టర్ వి. శ్రీనివాస్, సిబ్బంది కార్తీక్, మొహమ్మద్, అరుణ, మంజుల పాల్గొన్నారు. ఎవరైనా గంజాయి, బెల్లం, పటిక, దేశీదారు, గుడుంబా కలిగి ఉన్న, అమ్మిన, రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపినారు.

# చామన పల్లి గ్రామంలో గ్రామసభ



**లక్ష్మణ చాంద, ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి :** లక్ష్మణ చాంద మండలంలోని చామనపల్లి గ్రామంలో మంగళవారం రోజున సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని నెలకొన్న పలు సమస్యల గురించి చర్చించి సభ్యుల ఆమోదంతో తీర్మా నించుకు న్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మి సుదర్శన్, ఉప సర్పంచ్ గంగారెడ్డి వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# రైతు వేదికలో యూరియా లింకుపై రైతులతో అవగాహన సదస్సు



**లక్ష్మణ చాంద, ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి :** లక్ష్మణ చాంద మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారి పవిత్ర యూరియా లింకుపై రైతులతో మంగళ వారం రోజున అవగాహన సదస్సును నిర్వహించారు. రైతులు వారి పట్టా పాస్ బుక్ కి యూరియా యాప్ లింకు లేని యెడల వ్యవసాయ అధికారులను సంప్రదించి పట్టా పాస్ బుక్ కి ఫోన్ నెంబర్ లింక్ చేసుకోవాలని సూచించారు. లింకు చేసుకున్న పది నిమిషాల తర్వాత రైతులు యూరియా కోసం బుక్ చేసుకునే అవకాశం కలుగుతుందని రైతులకు తెలియజేశారు.

# ఆడపడుచులకు బిజెపి అభ్యర్థి చీరల పంపిణీ

- ఎండబెట్ల గ్రామంలో ప్రచారంలో దూసుకెళ్తున్న
- ఒకటో వార్డ్ అభ్యర్థి వంగా శ్రీనాథ్ గౌడ్

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలోని ఎండ బెట్ల గ్రామంలో ఒకటో వార్డ్ కౌన్సిలర్ బిజెపి అభ్యర్థి వంగా శ్రీనాథ్ గౌడ్, కాలనీలోని ప్రతి ఆడప డుచుకు సోమవారం చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అభ్యర్థి వంగా శ్రీనాథ్ గౌడ్ మాట్లాడుతూ తమ సోదరుడిగా తమ అమూల్యమైన ఓటు వేసి, కౌన్సిలర్గా ఒక్క మారు అవకాశం కల్పించాలని గ్రామంలోని మహిళా మణులకు ఆయన విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కు ఆయుధాన్ని ఒక వజ్రంలా హక్కు కల్పించడం జరిగిందని తద్వారా ఓటుకు నోటు కాకుండా యువకునికి ఆశీర్వదిస్తే ఎండబెట్ల గ్రామంలోని అన్ని సమస్యలను తీరుస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. అంతకుముందు చీరల పంపిణీ కార్యక్రమంలో తమ సొంత ఆడపడుచుని ఇచ్చి చెల్లి బావల ఆశీర్వాదం తీసుకొని ప్రచారం నిర్వహించామని ప్రజా జ్యోతి దినపత్రికకు వివరణలు ఆయన పేర్కొన్నారు. ప్రచారంలో గ్రామ యువకులు, బిజెపి నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అబద్దానికి అభివృద్ధికి మధ్యన జరుగుతున్న యుద్ధం....

కొల్లాపూర్ ఫిబ్రవరి 9 ప్రజా జ్యోతి

కొల్లాపూర్ మున్సిపల్ పట్టణ పరిధిలో ఉన్న 19 వార్డుల అభ్యర్థులను టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన 19 వార్డులలో ఉన్న కార్యకర్తలు గులాబీ దళపతిలో కలసి ఆర్డిఓ ఆఫీస్ కార్యాలయము నుండి గులాబీ దళపతి మాజీ ఎమ్మెల్యే బీరం వర్షావర్దన్ రెడ్డి అభిమానులతో కలిసి ఎన్నికల ప్రచారం భాగంగా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.19 వార్డులలో నిలబెట్టిన టిఆర్ఎస్ పార్టీ దళపతి ఆర్డీవో ఆఫీస్ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహ వరకు భారీ ఎత్తున టిఆర్ఎస్ పార్టీ జండాలతో డీజేల తో ర్యాలీగా బయలుదేరిన దృశ్యం. కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల మూడు నెలలు కావస్తున్నది కానీ ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు గుండు సున్నా కొల్లాపూర్ ఎన్టీఆర్ చివరస్త సెంటర్లో బహిరంగ ర్యాలీ ప్రదర్శన భాగంలో మాట్లాడారు. 30 సంవత్సరాలలో మంత్రి కొల్లాపూర్ పట్టణానికి అభివృద్ధి చేసింది ఏమీ లేదని అదేవిధంగా గత టిఆర్ఎస్ ప్రభుత్వము అమలు చేసిన పథకాలకే శంఖస్థాపనలు కొబ్బరికాయలు కొట్టుకుంటూ గ్రామాలలో ప్రచారం మంత్రి. మళ్లీ మున్సిపల్ ఎన్నికలలో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు అడుగుతున్నారని మంత్రిపై ధ్వజమెత్తిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, ప్రజా పాలన ప్రభుత్వ వచ్చి రెండు సంవత్సరాల మూడు నెలలు అవుతున్న నాటి నుండి నేటి వరకు 6 గ్యారెంటీలు అమలు చేయలేదని పట్టణ కేంద్రంలో ఎన్టీఆర్ చివరస్త లో బహిరంగ ర్యాలీలో కాంగ్రెస్ ప్రభుత్వం పై మాట్లాడారు. మహిళలకు 2500 ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం నాటి నుండి నేటి వరకు ఇవ్వలేదు అదేవిధంగా మహిళలకు స్కూటీలు వృద్ధాప్య పెన్షన్లు 2000 రూపాయలు ఉన్నదానిని 4 వేల రూపాయలు ఇస్తామని చెప్పి ఇంతవరకు అమలు కాలేదు కళ్యాణ లక్ష్మి కింద ఆడపడుచులకు లక్ష రూపాయల తో పాటు తులం బంగారు ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం నాటి నుండి నేటి వరకు గుండు సున్నా. రైతులు పంట పొలాలలో చల్లుకునే యూరియా బస్తాలోను ఈ రాష్ట్ర ప్రభుత్వము ప్రజలకు సక్రమంగా అందుబాటులో అందించడం లేదని ప్రభుత్వం పై ధ్వజమెత్తారు.మళ్లీ ఇంకో కొత్త నాటకం సైకిల్ యాత్ర అని ప్రజలకు లేనిపోని కళ్ళు బొల్లు మాటలు చెప్పి ప్రజల ఓట్లు మభ్య పెట్టడానికే చేస్తున్న ప్రయత్నమని మాజీ ఎమ్మెల్యే మాట్లాడారు ప్రజలారా మీరు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను అన్ని గమనించాలి మీకు ఎప్పుడు సరైన అవకాశం వచ్చింది మీ ఓటును అబద్దానికి అభివృద్ధికి మధ్యలో జరుగుతున్న ఈ మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీకి మీరే బుద్ధి చెప్పాలి అని కాంగ్రెస్ ప్రభుత్వం పైన మాట్లాడారు.

# డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలపై సాధారణ పరిశీలకురాలి తనిఖీ

- పోలింగ్ సామాగ్రి పంపిణీ పకడ్బందీగా
- ఎన్నికల నియమావళి కచ్చితంగా పాటించాలని ఆదేశాలు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి బ్యూరో ) : జిల్లాలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలను పారదర్శకంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని సాధారణ ఎన్నికల పరిశీలకురాలు కాత్యాయని దేవి అధికారులకు స్పష్టం చేశారు. మంగళవారం భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీలతో పాటు మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను ఆమె స్వయంగా పరిశీ




లించారు. మొదట భూత్పూర్ మున్సిపాలిటీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని సందర్శించిన ఆమె పోలింగ్ అధికారులకు పంపిణీ చేస్తున్న సామాగ్రిని తనిఖీ చేసి చెక్‌లిస్ట్ ప్రకారం పూర్తిస్థాయిలో అందజేయాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని, విధులు నిష్పక్షపాతంగా నిర్వర్తించాలని అధికారు లకు దిశానిర్దేశం చేశారు. అనంతరం దేవరకద్ర మున్సిపాలిటీలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించి, పోలింగ్ సామాగ్రి పంపిణీలో లోటుపాట్లు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పోలింగ్ బృందానికి అవసరమైన సామగ్రి సమగ్రంగా అందేలా పర్యవేక్షణ పెంచాలని చెప్పారు. తదుపరి మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆమె, ఎన్నికల సామాగ్రి పంపిణీని క్రమబద్ధంగా, సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగేలా అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని, పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కాత్యాయని దేవి స్పష్టం చేశారు.

# వాహనం ఢీకొట్టడంతో వ్యక్తి మృతి

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 10: గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో వ్యక్తి మృతి ఇటిక్యాల ఎస్ఐ కె.రవి కథన మేరకు జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజక వర్గం ఎర్రవల్లి మండలం ఎర్రవల్లి గ్రామా నివాసి అయిన ఉప్పరి రామాంజనేయులు (33) సం " 09-2-2026 నాడు రాత్రి సమయంలో అందాజా 10:30 గంటల సమయంలో ఉప్పరి రామాంజనే యులు తోలమడుగు దగ్గర ఎన్ హెచ్ 44 రోడ్డు దాటుతుండగా ఏదో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు అవ్వడంతో చికిత్స నిమిత్తం కర్నూలు హాస్పిటల్ తరలించగా చికిత్స పొందుతూ 10 వ తేదీన మరణించడం జరిగింది.మృతునికి భార్య ఇద్దరూ కూతుర్లు కలరు మృతుని భార్య గోవిందమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఇటిక్యాల ఎస్ఐ కె.రవి తెలపడం జరిగింది.

# పోలింగ్ ను పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి: జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల ఫిబ్రవరి 10(ప్రజా జ్యోతి ప్రతినిధి): మున్సిపల్ ఎన్నికలను విజయవంతం చేసేందుకు అధికారులు,ఇతర సిబ్బంది పోలింగ్ ను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ తెలిపారు.గోనుపాడు గ్రామం వద్ద ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో గద్వాల మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని మంగళవారం కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని నాలుగు మునిసిపాలిటీల్లోని 77 వార్డుల్లో 189 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశామన్నారు.పోలింగ్ అధికారులకు సహకరించేందుకు రిటర్నింగ్,జోనల్ అధికారులు,మున్సిపల్,పోలీస్ యంత్రాంగం ఇతర సిబ్బంది కలిపి సుమారు 2000 మంది విధులు నిర్వర్తి స్తున్నారన్నారు.పోలీస్ స్టేషన్ల లో,వెలుపల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ నుంచి కూడా పోలింగ్ ప్రక్రియను మానిటరింగ్ చేయనున్నట్లు పేర్కొన్నారు.ఇప్పటికే పోలింగ్ అధికారులకు అవసర మైన శిక్షణ ఇవ్వడం జరిగిందని, ఏమైనా సమస్యలు వస్తే వెంటనే జిల్లా ఎన్నికల యంత్రాంగం దృష్టికి తీసుకురావాలన్నారు.సున్నితమైన,సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించామన్నారు.అన్ని పోలింగ్ స్టేషన్ల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తరపున అవస రమైన బందోబస్తును నియమించినట్లు తెలిపారు.ఎన్ని





కల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా అమలు చేస్తూ ఆయా విధులు నిర్వహిస్తున్న అధికారులు అప్రమత్తంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రూట్లవారీగా గద్వాల మున్సిపాలిటీలోని 37 వార్డులకు సంబంధించి ఏర్పాటుచేసిన కౌంటర్లను కలెక్టర్ పరిశీలించారు.ప్రిసై డింగ్ అధికారులు తమకు ఇచ్చే పోలింగ్ సామాగ్రిని చెక్ లిస్ట్ లో సరిచూసుకోవాలని,ఏమైనా సామాగ్రి లేకుంటే వెంటనే రిటర్నింగ్ అధికారుల దృష్టికి తీసుకొస్తే ఇవ్వడం జరుగుతుందన్నారు.ఆయా పోలింగ్ స్టేషన్లకు వెళ్లాక ఇబ్బంది పడకుండా పోలింగ్ నిర్వహణకు అవసరమైన ప్రతి ఒక్క వస్తువును ప్రీసైడింగ్ అధికారులు తమ వద్ద ఉంచుకోవాల న్నారు.స్పెషల్ కౌంటర్లో బ్యాలెట్ పేపర్స్ తో పాటు పోలింగ్ కు అవసరమైన వివిధ ఫారాలను,కవర్లను,ఇతర సామాగ్రిని పరిశీలించి తగు సూచనలు చేశారు.పోలింగ్ విధులు నిర్వర్తించే అధికారులు డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో రిపోర్టింగ్ చేశాక రూట్ వారీగా సంబంధిత పోలింగ్ స్టేషనులకు మెటీరియల్ తో వెళ్లేందుకు జోనల్ అధికారులు సహక రిస్తారన్నారు.

ప్రీసైడింగ్ అధికారులు,ఇతర సిబ్బంది సాయంత్రంలోగా తమకు కేటాయించిన ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకొని బుధవారం ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.పోలింగ్ అనంతరం రిసెప్షన్ కేంద్రానికి వచ్చే ప్రిసైడింగ్ అధికారులు బ్యాలెట్ బాక్స్ లను స్ట్రాంగ్ రూంలో భద్రపరిచే వరకు రిటర్నింగ్ అధికారులకు సహకరించా లన్నారు.అనంతరం పాలిటెక్నిక్ కళాశాలలోనే ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమును ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.అలాగే కౌంటింగ్ ప్రక్రియకు ఏర్పాటుచేసిన నాలుగు హాల్స్ ను పరిశీలించి తగు సూచనలు చేశారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,డిఎస్పి మొగిలయ్య,మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్,తహసిల్దార్ మల్లికార్జున్,ఇతర అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తుతో మున్సిపల్ ఎన్నికలు

- 1148 మంది సిబ్బందితో సమగ్ర భద్రతా కవచం
- ప్రశాంత, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత పోలింగ్‌నే లక్ష్యం : జిల్లా ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 09 (ప్రజా జ్యోతి బ్యూరో ) : మున్సిపల్ ఎన్నికలను ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, నిస్పక్షపాతంగా నిర్వహించేం





దుకు మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టింది. మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు భూత్పూర్, దేవరకద్ర మునిసిపాలిటీల పరిధిలో జరగనున్న ఎన్నికల కోసం సమగ్ర పోలీస్ బందోబస్తు ప్రణాళికను అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ దరావత్ జానకి తెలిపారు. మొత్తం 82 వార్డుల పరిధిలో 143 పోలింగ్ లొకేషన్లలో 320 పోలింగ్ స్టేషన్ల వద్ద పోలింగ్ నిర్వహించనుండగా, వీటిలో 87 కేంద్రాలను క్రిటికల్‌గా గుర్తించినట్లు వెల్లడించారు. సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా, అదనపు బలగాల మోహరింపు, నిరంతర పర్యవేక్షణ చేపట్టినట్లు పేర్కొన్నారు.

ఎన్నికల నిర్వహణ సమయంలో మునిసిపాలి టీల పరిధిలో బీఎన్ఎస్ఎస్ 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ప్రజలు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని ఎస్పీ స్పష్టం చేశారు. పోలింగ్ ప్రారంభం నుండి బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూమ్‌లకు చేరే వరకు పూర్తి అప్రమత్తతతో పనిచేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలో అనవసరంగా గుంపులు గుమికూడ కుండా చర్యలు తీసుకుంటామని, సెల్‌ఫోన్లు, ఇంక్ బాటిల్స్ వంటి నిషేధిత వస్తువులపై కఠిన తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. సమస్యలు సృష్టించే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు మొబైల్ రూట్ టీమ్‌లు సిద్ధంగా ఉండగా, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. ఏవైనా అసాధారణ పరిస్థితులు తలెత్తితే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించి సమన్వయంతో పరిష్క రించాలని సూచించారు.

ఈ ఎన్నికల బందోబస్తు కోసం మొత్తం 1148 మంది పోలీస్ మరియు అనుబంధ సిబ్బందిని వినియోగిస్తున్నామని, ప్రతి ఒక్కరూ నిష్పక్షపా తంగా, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి ఎన్నికల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని జిల్లా ఎస్పీ జానకి పిలుపుని చ్చారు.

# సార్వత్రిక సమ్మెకు మధ్యతరగతి ఉద్యోగుల మద్దతు - ఫిబ్రవరి 12 మహా ప్రదర్శనకు పిలుపు

- కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లు, ప్రజావ్యతిరేక విధానాలు రద్దు చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానం

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి బ్యూరో ) : కేంద్ర ప్రభుత్వ కార్మిక, ఉద్యోగి, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 12న నిర్వహిం చనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం



చేయాలని మధ్యతరగతి ఉద్యోగులు పిలుపుని చ్చారు. మంగళవారం శ్రేయ అపార్ట్మెంట్‌లో నిర్వహించిన మధ్యతరగతి ఉద్యోగుల రౌండ్ టేబుల్ సమావేశంలో ఈ మేరకు పలు కీలక తీర్మానాలు చేశారు.

ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియే షన్ జిల్లా కార్యదర్శి పి. తిరుమలరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ వి. రాజేశ్వర్, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కలమంద రామదాసు, తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర నాయకుడు ఎన్. కిష్టయ్య, తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి వి. విజయవర్ధన్ రాజు, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రవికుమార్, బీఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు శ్రీకృష్ణయ్య, సీఐటీయూ నాయకులు కిల్లె గోపాల్, కమరలి, నల్లవెల్లి కురుమూర్తి, కో-ఆపరేటివ్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్లు కార్మిక హక్కులను హరించేలా ఉన్నాయని విమర్శించారు. ఇన్సూరెన్స్ రంగంలో 100 శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతి, విద్యుత్ చట్ట సవరణలతో రైతులపై భారం మోపడం, విత్తన సవరణ బిల్లుతో రైతాంగాన్ని దివాలా దిశగా నెట్టడం, బ్యాంకుల విలీనాలతో ఉద్యోగ భద్రతను దెబ్బతీయడం వంటి నిర్ణయాలను తక్షణమే ఉపసంహరించుకో వాలని డిమాండ్ చేశారు. ఈ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో ఉద్యోగులు, కార్మికులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, ప్రజాతంత్రవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అదే రోజు ఉదయం 10 గంటలకు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుంచి మహా ప్రదర్శన నిర్వహించను న్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కర్ణాకర్ గౌడ్, శ్రీనివాసులు, ప్రశాంత్, సత్యనారాయణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు. సమ్మె విజయవంతం కోసం అందరూ ఐక్యంగా ముందుకు రావాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.

# 'అధికార దురహంకారానికి ప్రతిరూపం ఎవరో ప్రజలందరికీ తెలుసు' - మాజీ మంత్రిపై వినోద్ కుమార్ ఘాటు విమర్శలు

- శాంతియుతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రజలకు పిలుపు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి బ్యూరో ) : దేశంలో అధికారాన్ని వ్యక్తిగత స్వార్థానికి వాడుకున్న నాయకత్వం ఎవరైనా ఉంటే అది మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌దేనని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్. వినోద్ కుమార్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి ప్రెస్ మీట్ పెట్టి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.

ప్రజలను తప్పుదారి పట్టించేలా, శాంతిభద్రత లపై అసత్య ప్రచారం చేయడం సిగ్గుచేటని అన్నారు. "వంద ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్ర లకు వెళ్లినట్లుగా ఇప్పుడు నీతులు చెబుతున్న తీరు హాస్యాస్పదంగా ఉంది" అంటూ మాజీ మంత్రిపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో గత రెండేళ్లుగా పాలమూరు జిల్లా ప్రశాంత వాతావర ణంలో ముందుకు సాగుతోందని, అధికారులు, పోలీసులు తమ బాధ్యతలను స్వతంత్రంగా నిర్వర్తిస్తూ శాంతి భద్రతలను కాపాడుతున్నారని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో ఉద్దేశపూర్వ కంగా ప్రెస్ మీట్లు పెట్టి భయాందోళనలు సృష్టించడం ఎన్నికల వాతావరణాన్ని కలుషితం చేసే చర్యగా అభివర్ణించారు.

"మీ 10 ఏళ్ల పాలనలో జిల్లా అధికారులతో కారు డోర్లు తెరిపించుకోవడం, పోలీసులను ఎండలో నిలబెట్టి, కడుపులు మాడ్చి అవమానిం చడం, అధికార దురహంకారాన్ని ప్రదర్శించడం




ప్రజలు మర్చిపోలేదు" అంటూ ఘాటుగా విమర్శించారు. ప్రస్తుతం అధికారులు ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకుండా తమ పని తాము చేసుకుంటూ సక్రమంగా విధులు నిర్వర్తి స్తున్నారని చెప్పారు.

శాంతియుతంగా జరిగే ఎన్నికలను భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేయడం తగదని, మాజీ మంత్రి తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరిం చుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా స్వేచ్ఛగా, ప్రశాంతంగా తమ ఓటు హక్కు వినియోగించు కోవాలని వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్నూరు రవి, మైత్రి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియ పోలీసుల చేతుల్లోకి వెళ్లింది - ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని న్యాయవాదులు, మాజీ మంత్రి ఆందోళన

- నిష్పక్షపాత ఎన్నికలు జరపాలని ఈసీకి ఫిర్యాదు, పక్షపాత ధోరణి అవలంబిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి బ్యూరో ) : రాజ్యాంగం నిర్దేశించిన విధంగా ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్ష పాతంగా జరగాల్సి ఉండగా మహబూబ్‌నగర్ జిల్లాలో మాత్రం ఆ పరిస్థితి కనిపించడం లేదని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, న్యాయవాదులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన వెంటనే అధికారులు ఎన్నికల కమిషన్ పరిధిలో పనిచేయాల్సి ఉండగా, ఇక్కడ మాత్రం మొత్తం వ్యవహారం పోలీసుల చేతుల్లోకి వెళ్లిపోయిందని ఆరోపించారు. మంగళ వారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన వారు, తెలంగాణ పోలీస్ వ్యవస్థకు దేశవ్యాప్తంగా మంచి పేరు ఉన్నప్పటికీ, కొందరు అధికారుల తీరు కారణంగా ఆ ప్రతిష్ట దెబ్బతింటోందని విమర్శించారు. పోస్టింగ్‌లు, డబ్బుల కోసం పనిచేస్తున్న అవినీతి అధికారులు వ్యవస్థకే చెడ్డపేరు తెస్తున్నారని మండిపడ్డారు. నామినేషన్ ప్రక్రియలో కూడా ద్వంద్వ వైఖరి స్పష్టంగా కనిపిస్తోందని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల వెంట పెద్ద సంఖ్యలో కార్యకర్తలను అనుమతిస్తుండగా, బీఆర్ఎస్ అభ్యర్థులకు మాత్రం కేవలం ముగ్గురికే పరిమితం చేస్తున్నారని ఆరోపించారు.



కొంతమందిపై నామినేషన్లు ఉపసంహరించుకోవాలని ఒత్తిళ్లు తెచ్చి, బెదిరింపులకు పాల్పడుతున్నారని, దీనివల్ల జిల్లాలో భయానక వాతావరణం నెలకొంటోందన్నారు.

ఇళ్ల వద్దకు వెళ్లి "మీ వ్యాపారం నడవదు, జాగ్రత్త" అంటూ బెదిరించడం, కొట్టడం, వేధింపులకు పాల్పడటం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని, " రక్షకులుగా ఉండాల్సిన పోలీసులే బక్షకులు"గా మారితే ప్రజాస్వామ్యం ఎలా నిలుస్తుందంటూ ప్రశ్నించారు. సామాన్యులు స్వేచ్ఛగా ఓటు వేయలేని పరిస్థితి నెలకొనడం అత్యంత ఆందోళనకరమని అన్నారు.

అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్న అధికారులపై ఆధారాలతో సహా ఎన్నికల కమిషన్‌కు లేఖ రాశామని, ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి విచారణ జరిపి సంబంధిత అధికారులను ఎన్నికల విధుల నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని, డీజీపీ, సీఎస్ జోక్యం చేసుకుని ప్రశాంత వాతావరణం కల్పించాలని కోరారు."ఒకే రాజ్యాంగం అందరికీ సమానంగా వర్తించాలి. ఎన్నికలు నిష్పక్షపాతంగా జరగాలి. పోలీస్ చర్యలను ప్రజలు ఎప్పటికీ సహించరు. అవసరమైతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం" అని హెచ్చరించారు. ప్రజలు ఇలాంటి అరాచక శక్తులకు తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని తెలిపారు. న్యాయవాది బెక్కెం జనార్దన్ మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణకు ఎన్నికల కమిషన్ ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో న్యాయవాదులు బెక్కెం జనార్దన్, మనోహర్, కరుణాకర్ గౌడ్, స్వదేశ్, మురళి, ఉమామహేశ్వరి, రవిప్రకాష్, శ్రీహరి, రాంనాథ్ గౌడ్, శ్రీరామ్ కుమార్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్‌లో నిర్లక్ష్యం చేసిన రైస్ మిల్లులకు షోకాజ్ నోటీసులు - అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి బ్యూరో ) : ఖరీఫ్ 2025-26 సీజన్‌కు సంబంధించి కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) రూపంలో సకాలంలో సివిల్ సప్లైస్ ద్వారా ఎఫ్‌సీఐకి అందజేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్ రైస్ మిల్లర్లకు స్పష్టం చేశారు. జిల్లాలో సీఎంఆర్ జమ చేయని మిల్లులపై కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని శ్రీ ఇండస్ట్రీస్, విజయలక్ష్మి రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన, మిల్లుల పనితీరు, బ్యాంకు గ్యారంటీలు, సీఎంఆర్ సమర్పణ వివరాలను పరిశీలించారు. ఇప్పటి వరకు ఒక్క సి ఎం ఆర్ కూడా జమ చేయని మిల్లులకు వెంటనే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా మేనేజర్ సివిల్ సప్లైస్ అధికారులను ఆదేశించారు. ఫిబ్రవరి 16లోపు సీఎంఆర్ సమర్పించని మిల్లుల వద్ద ఉన్న ధాన్యాన్ని స్వాధీనం చేసుకుని, సక్రమంగా మిల్లింగ్ చేస్తున్న ఇతర మిల్లులకు కేటాయిస్తామని తెలిపారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమన్నారు. ప్రతిరోజూ సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్లు మిల్లులను పర్యవేక్షిస్తూ సీఎంఆర్ సమర్పణను క్రమబద్ధంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రబీ 2024-25 సీజన్‌కు సంబంధించి జిల్లాలో ఇప్పటి వరకు 86 శాతం సీఎంఆర్ పూర్తి కాగా, మిగిలిన 14 శాతం త్వరిత గతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ తనిఖీలలో డిప్యూటీ తహసీల్దార్ ఆదిత్య పాల్గొన్నారు .



## శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించిన జంగా రాఘవరెడ్డి దంపతులు





**హనుమకొండ ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి) :** వరంగల్ మహానగరంలోని చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో ఈ రోజు ఉదయం తెలంగాణ రాష్ట్ర సహకార నూనె గింజల పెంపకందారుల సమాఖ్య చైర్మన్ జంగా రాఘవరెడ్డి దంపతులు తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన జంగా రాఘవరెడ్డి దంపతులకు ఆలయ అధికారులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ఆదిశంకరాచార్యులు, వల్లభ గణపతిని దర్శించుకున్న అనంతరం ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజానంతరం ఆలయ స్నపన మండపంలో అర్చకులు టక్కర్సు సత్యం ఆధ్వర్యంలో అర్చకులు, వేదపండితులు మహాదాశీర్వచనం నిర్వహించారు. అనంతరం అమ్మవారి శేషవస్త్రాలు బహూకరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయకార్య నిర్వహణాధికారి, సహాయ కమిషనర్ రామల సునీత పాల్గొన్నారు.

## డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ని సందర్శించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి) :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నేడు బుధవారం జరిగే పోలింగ్ ప్రక్రియ ని సజావుగా, ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణి నిమిత్తం స్థానిక ఏకశిల బిఈడి కాలేజ్‌లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని మంగళవారం అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి మెటీరియల్ పంపిణి ప్రక్రియ ని, భోజనం, కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో సిబ్బందికి మౌలిక సదుపాయాలు కల్పించాలని, లైటింగ్, త్రాగునీరు, లంచ్, డిన్నర్ ఏర్పాట్లు బాగుండాలని, సిబ్బందిని, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు పోలింగ్ కేంద్రాలకు చేర్చుట గాను ఎస్కార్ట్ వాహనంతో వెళ్లాలని, బ్యాలెట్ బాక్స్ లు సరిగ్గా ఉన్నాయా లేవో సరిచూసుకోని సిబ్బందికి ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు ప్రతీ పోలింగ్ స్టేషన్‌లో జరుగుతున్న పోలింగ్ తీరు ను నిశితంగా పరిశీలించాలని ఏమైనా సమస్యలు గమనిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకరావాలని మైక్రో అబ్జర్వర్ లకి కలెక్టర్ తెలియ జేశారు. అనంతరం స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్స్ కి చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. సిసి కెమెరాల ఏర్పాటు, బ్యాలట్ బాక్స్ లు తీసుకరావడం, టేబుల్స్ నిర్వహణ తదితర అంశాల మీద అధికారులకు కలెక్టర్ పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనగామ ఆర్డీవో గోపి రాం, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ అంతా అవినీతి మాయం..

**- బీజేపీ అభ్యర్థిని చైర్మన్ చేస్తా.. ఇంటి నిర్మాణ పర్మిషన్లు ఫ్రీ..- డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్..**



**పరకాల, ఫిబ్రవరి 10 ప్రజాజ్యోతి :** పరకాల మున్సిపాలిటీలో బీజేపీ చైర్మన్ పదవి చేపడితే అవినీతి లేకుండా పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తామని బీజేపీ పరకాల మున్సిపల్ ఎన్నికల కన్వీనర్ డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ హామీ ఇచ్చారు. పరకాల పట్టణంలో వ్యాపార అవకాశాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా, రెండు స్వాతంత్ర్య పోరాటాల్లో కీలక పాత్ర పోషించిన చరిత్ర గల పరకాల నేడు అభివృద్ధిలో వెనుకబడి ఉందని అన్నారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు డబ్బున్న వారికే టికెట్లు ఇచ్చి అవినీతికి పాల్పడుతున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు పూర్తిగా విఫలమయ్యాయని, మహిళలకు హామీ ఇచ్చిన రూ.2500 కూడా అమలు కాలేదని ఆరోపిం చారు. గతంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఏకగ్రీవంగా గెలిచిన వార్డుల్లో కూడా ఇప్పుడు ఓట్ల కోసం డబ్బులు పంచాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొంటూ, బీఆర్ఎస్‌కు ప్రజలను ఓట్లు అడిగే నైతిక అర్హత లేదన్నారు. బీజేపీ పరకాలలో చైర్మన్ పదవి చేపడితే రూపాయి ఖర్చు లేకుండా ఇంటి నిర్మాణ పర్మిషన్లు ఇస్తామని తెలిపారు. దోమల నివారణతో పాటు పందులు, కోతుల బెడద నివార ణకు ప్రతి కౌన్సిలర్ బాధ్యతగా కృషి చేస్తారని చెప్పారు. ప్రతి వార్డులో జనరిక్ మెడికల్ షాప్‌లు ఏర్పాటు చేస్తామని, అవినీతి జరిగితే ఏఐ ద్వారా ఆడిటింగ్ నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిపాదించిన స్మార్ట్ మున్సిపాలిటీ విధానాన్ని పరకాలలో అమలు చేస్తామని పేర్కొంటూ, పట్టణంలోని ఇంటి పన్నులు పెంచబోమని హామీ ఇచ్చారు. ప్రతి వార్డులో చైర్మన్, కౌన్సిలర్ల ఫోన్ నెంబర్లు ప్రదర్శిస్తామని, ప్రతి ఇంటికి అంబులెన్స్ వెళ్లేలా రోడ్ల అభివృద్ధి చేస్తామని తెలిపారు. పరకాలకు మెడికల్ కాలేజీ నిర్మాణం, వ్యాపార రంగ అభివృద్ధే లక్ష్యంగా బీజేపీ పనిచేస్తుందని పేర్కొంటూ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి ఆశీర్వదించాలని డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పరకాల ప్రజలను కోరారు.

## రైతులు సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించాలి





**- మహబూబ్ నగర్ లో రైతు పొలంబడి**
**- అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఉదయ శంకర్**
**- రైతులకు లింగార్షక బు బుట్టలు పంపిణీ**

**రాయపర్తి ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంమహబూబ్ నగర్ గ్రామంలో మంగళవారం కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం, హైదరాబాద్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ హెున్నప్ప గౌడ ఆధ్వర్యంలో రైతు పొలంబడి కార్యక్రమం నిర్వహించినారు. రైతులకు లింగాకర్షక బుట్టలు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఉదయ శంకర్ మాట్లాడుతూ వ్యవసాయం లో సమగ్ర సస్య రక్షణ పద్ధతులైన లోతు దుక్కులు, ఎర పంటలు, లింగకర్షక బుట్టల వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. హెున్నప్పగౌడ మొక్కజొన్న పంట ను ఆశించు పురుగులు తెగుళ్ల గురించి తెలిపి వాటిని ఎలా నివారించాలి అనే విషయాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు తమ కోసం నిర్వహించబడే ఈ పొలంబడి కార్యక్రమాన్ని ఉపయోగించుకొని ఐపీఎం పద్ధతులు పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి రాజేష్ రెడ్డి గ్రామ పెద్దలు మరియు గ్రామ రైతు సోదరులు పాల్గొన్నారు. సి ఐ పి ఎం సి హైదరాబాద్ వారు, రైతులందరికీ లింగాకర్షక బుట్టలు పంపిణీ చేశారు.

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు భద్రతా ఏర్పాట్లు పూర్తి





**- ఎన్నికల నిర్వహణకు 450 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు**
**- జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి మున్సిపాలిటీ ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా మరియు నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ అన్ని భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, తెలిపారు.మంగళ వారం రోజు ఎస్పీ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ ఎన్నికల విధుల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో పోలీసు అధికారులు, సిబ్బందితో బ్రీఫింగ్ నిర్వహించారు. ఎన్నికల ప్రాముఖ్యత, విధుల నిర్వహణలో పాటించాల్సిన నియమాలు, సిబ్బంది చేయవలసిన మరియు చేయకూడని అంశాలపై అడిషనల్ ఎస్పీ సమగ్రంగా వివరించారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 30 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందుకోసం 86 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేయడం జరిగింది.ఇందులో 26 లొకేషన్స్ ఉన్నాయి. ఎన్నికల భద్రత కోసం 450 మంది పోలీసు సిబ్బందిని నియమించడం జరిగింది. పోలింగ్ సామగ్రిని పటిష్ట ఎస్కార్ట్‌తో తరలించేందుకు 8 రూట్లలో ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా పోలీసుల విధి విధానాలపై స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చినట్లు తెలిపారు. పౌరుల స్వేచ్ఛకు భంగం కలగకుండా, ఎలాంటి ప్రలోభాలకు తావు లేకుండా ప్రతి ఓటరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సెల్ ఫోన్లు,ఇంక్ బాటిళ్లు, వాటర్ బాటిళ్లు తీసుకువెళ్లడం నిషేధమని, పోలింగ్ బూత్‌లో సెల్ఫీలు దిగడం పూర్తిగా నిషేధమని తెలిపారు. ఎవరైనా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, కాటారం డిఎస్పి సూర్యనారాయణ, సిఐలు ఆర్ఐ, ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గెలిపిస్తే హామీలను నెరవేరుస్తా..


**6వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి పబ్బ సునీత శ్రీనివాస్ గౌడ్..**



**పరకాల ఫిబ్రవరి 10 ప్రజాజ్యోతి :** పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో ఆరో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పబ్బ సునీత శ్రీనివాస్ గౌడ్ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముదిరాజ్ సామాజిక వర్గానికి కమ్యూనిటీ హాల్ చుట్టూ ప్రహరీ, యాదవ సామాజిక వర్గానికి కమ్యూనిటీ హాల్ స్మశాన వాటిక పాత నల్లాల బావి నుండి కొత్త పైపులైన్ నిర్మాణం చేపడతామని బతుకమ్మ ఆడే స్థలంలో సీసీ వర్క్ చేపిస్తామని, నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ కల్పనకు కృషి చేస్తామని, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ళను సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం..

**9వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి బాసాని దయాకర్..**



**పరకాల ఫిబ్రవరి 10 ప్రజాజ్యోతి :** పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో వార్డులలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని పట్టణ 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బాసాని దయాకర్ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం పేదల సంక్షేమానికి పనిచేస్తుందని ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని ఏకకాలంలో రైతులకు రుణమాఫీ, ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని రకాలుగా ప్రజలకు ప్రయోజనాలను కనిపిస్తుందని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని తెలియచేసారు. 9వ వార్డు అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ప్రజలందరూ తనను అన్నగా, తమ్ముడిగా భావించి ఆశీర్వదించి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చెయ్యకుండా పారదర్శక పాలన అందిస్తానని అన్నారు.

## బిజెపి కార్యకర్తలను జోలికొస్తే ఊరుకోం

**- కాంగ్రెస్ మంత్రి వాకాటి శ్రీహరిని బర్తరఫ్ చేయాలి**
**- ఎన్నికల కమిషన్ వెంటనే స్పందించాలి**
**- మహదేవ్ ది ముమ్మాటికి కాంగ్రెస్ హత్యే**
**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవి కుమార్**
**- శంభునిపేట జంక్షన్‌లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం**



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 10(ప్రజాజ్యోతి) :** హత్య రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ఎన్నికల కమిషన్ స్పందించి ఆ పార్టీ మంత్రి వాకాటి శ్రీహరిను వెంటనే బర్తరఫ్ చేయాలని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికు మార్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ వేధింపులు తట్టుకోలేక నారాయణ పేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీ ఆరో వార్డు బీజేపీ అభ్యర్థి ఎరుకల మహదేవ్ ఆత్మహత్య చేసుకున్న ఘటనకు నిరసన తెలిపారు. మంగళవారం నగరంలోని శంభునిపేట జంక్షన్ వద్ద బీజేపీ మండలాధ్యక్షుడు తాళ్లపెల్లి అర్జున్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహదేవ్ నామినేషన్ వేసినప్పటి నుంచి కాంగ్రెస్ నేతలు వేధింపులకు గురిచేశారని, అవి తట్టుకోలేక మహదేవ్ బలవన్మరణానికి ఒడిగట్టాడని మండిపడ్డారు. మహదేవ్ విజయం ఖాయం అని తెలియడం ప్రత్యర్థులు వేధింపులు ఎక్కువ చేశారన్నారు. సోమవారం ప్రచారం ముగింపు రోజు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మహదేవ్ తర్వాత ఇంట్లో ఉరి వేసుకుని తనువు చాలించాడని గంట పేర్కొన్నారు. హత్యా రాజకీయాలు కాంగ్రెస్‌కు కొత్తేమీ కాదని ఆరోపించారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రతిష్ట రోజు రోజుకు దిగజారడం, అదే సమయంలో దేశవ్యాప్తంగా బీజేపీకి ఆదరణ పెరుగుతుండడంతో కాంగ్రెస్‌కు మతి పోతోందని, అందుకే ఇలాంటి దారుణాలకు పాల్పడుతోందని రవి కుమార్ మండిపడ్డారు. ఖబడ్దార్.. బీజేపీ నాయకుల జోలికి వేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ కి ఓటర్లు బ్రహ్మరథం పట్టడం ఖాయమని, ప్రచారానికి క్షేత్ర స్థాయిలో అనూహ్య స్పందన రావడం ఇందుకు నిదర్శనమని గంట స్పష్టం చేశారు. పాలన చేత కాక కాంగ్రెస్ అడ్డదారులు తొక్కుతోందని గంట పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గడల కుమార్, కందిమల్ల మహేష్, బైరి నాగరాజు, జిల్లా కార్యదర్శి గోకే వెంకటేష్, మిట్టపల్లి కపిల్ కుమార్, మీడియా కన్వీనర్ అంకాల జనార్ధన్, జిల్లా కోశాధికారి గుర్రాల చంద్రమౌళి, బిజెపి జిల్లా నాయకులు కనుకుంట్ల రంజిత్, రఘునా రెడ్డి, మాచర్ల దీన్ దయల్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఎర్రగొల్ల భరత్ వీర్, మండల అధ్యక్షులు తాళ్లపల్లి అర్జున్, ఎండి రఫీ, జిల్లా, మండల నాయకులు కర్నె రవీందర్, బక్కి రంజిత్ కుమార్, శేర్ల అనిల్ కుమార్, అరె కార్తీక్, గోల రాజ్ కుమార్, చంద్రమోహన్, కోమాకుల నాగరాజు, వాసు దేవ్ మహిళా, బీజేవైయం కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

- ములుగు మున్సిపల్ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి
- ప్రజాస్వామ్యంలో ఓటుకు ఎంతో విలువ ఉంది
- డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన
- పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేశాం
- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** ములుగు మున్సిపాలిటీకి బుధవారం జరుగనున్న ఒకటవ సాధారణ పోలింగ్ సందర్భంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేశామని,ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు విలువైన తమ ఓటును వినియోగించుకోవాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర కోరారు. ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర మంగళవారం పరిశీలించారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలోని ఏర్పాట్లను పరిశీలించారు.పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు.ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే రూట్, మానిటరింగ్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.ఎన్నికల సామాగ్రితో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాహనాల్లోనే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, అధికారులు సూచించిన చోటే బస చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటుకు ఎంతో విలువ ఉందని వివరించారు. ములుగు మున్సిపాలిటీలో 20 వార్డులకు గాను 83 మంది కౌన్సిలర్ అభ్యర్థులుపోటీలో ఉండగా 13 వేల 500 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు.ఎన్నికల్లో విధులు నిర్వహించడానికి ఆర్ఓ, ఏఆర్ఓ,పిఒ,ఏపీఓలను నియమించడంతోపాటు ఎఫ్ ఎస్‌సి, ఎస్ఎస్ టి బృందాలతో వందమంది అధికారులను నియమించామని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ కెమెరాలు 40 వరకు ఏర్పాటు చేశామని,పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ పత్రాలను భద్ర పరచడానికి ప్రత్యేక గదులు ఏర్పాటు చేశామని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతరం పర్యవేక్షించేందుకు వాహనాలు సిద్ధం చేశామని,పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించడానికి ఓటర్లు, అన్ని పార్టీల నాయకులు సహకరించాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంపత్ రావు,మున్సిపల్ కమిషనర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

- ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి
- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి) :** మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. ఎన్నికల సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ మైదానంలో ఏర్పాటు చేసిన పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ సిబ్బందితో మాట్లాడారు. పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అక్కడి నుండి అంబేద్కర్ స్టేడియంలోని బ్యాలెట్ బాక్స్ లు నిల్వచేయడానికి ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మున్సిపల్ ఓట్ల లెక్కింపు కొరకు ఏర్పాటు చేయనున్న సింగరేణి మినీ ఫంక్షన్స్ హాల్ ను పరిశీలించి కౌంటర్లు ఏ విధంగా ఏర్పాటు చేయాలన్న అంశంపై అధికారులకు సూచనలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపాలిటీ లో 11వ తేదీన జరగబోయే మున్సిపల్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ఓటర్లు నిర్భయంగా రాజ్యాంగం కల్పించిన తమ ఓటు హక్కును వినియోగించుకావాలని సూచించారు.పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల దూరం వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని ప్రజలు సహకరించాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డిఓ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ జోనా తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఓ తరుణ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## పేద విద్యార్థుల ఉన్నత చదువులకు 'శ్రీరామ్' భరోసా

పదవ తరగతి విద్యార్థులకు సువర్ణావకాశం

ప్రతిభ చాటి లక్షలాది రూపాయలు గెలుచుకోండి

తెలంగాణ ఉద్యమకారులు దుగ్యాల రవీందర్ రావు పిలుపు

తుంగతుర్తి, ఫిబ్రవరి 10,(ప్రజా జ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని



కలలు కనే పేద విద్యార్థులకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ఒక అద్భుతమైన వరాన్ని ప్రకటించిందనీ తెలంగాణ మలిదశ ఉద్యమకారులు దుగ్యాల రవీందర్ రావు అన్నారు . మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఏకంగా రూ. 2.2 కోట్ల భారీ నగదు బహుమతులను ప్రకటించడం గ్రామీణ ప్రాంత పేద విద్యార్థుల్లో నూతనోత్తేజాన్ని పరుగులు పెడుతుందని అన్నారు. ప్రతిభకు పట్టాభి షేక మ ని, పేద రిక ం అడ్డుకాదన్నారు.ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏ విద్యార్థి కూడా చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో శ్రీరామ్ సంస్థ ఈ "మిషన్"ను చేపట్టడం అభినందనీయమన్నారు. "తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పదవ తరగతి విద్యార్థులకు ఇది ఒక గొప్ప ఆయుధ మన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద గ్రామీణ ప్రాంత విద్యార్థులు కష్టపడి చదివి, స్టేట్ ఫస్ట్, సెకండ్ ర్యాంకులు సాధించి మండలానికి రాష్ట్రస్థాయిలో కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలి" అని ఆయన పిలుపునిచ్చారు.

## నిర్మాణరంగ కార్మికుల బతుకులు నిర్వీర్యం చేస్తున్న కేంద్రం: సిఐటియు

నాంపల్లి, ఫిబ్రవరి10(ప్రజా జ్యోతి): మండలంలోని ఉప్పరిగూడం గ్రామంలో మంగళవారం భవన నిర్మాణ కార్మికులు అందరూ కలిసి ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రేవల్లి యాదయ్యలు



మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో 100% విదేశీ పెట్టుబడులను ఆహ్వానించి విచ్చలవిడిగా యంత్రాలు వాడటానికి అనుమతి ఇచ్చిన మోడీ సర్కార్ చూస్తుందని వారన్నారు. కార్మికులు చేతినిండా పని దొరకక అడ్డాల వద్ద పనులు కోసం ఎదురుచూపులు చూస్తున్న స్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సిఐటియు పోరాటాల ఫలితంగా బోర్డు నిధులు ఇన్సూరెన్స్ కంపెనీలకు తాకట్టు పెట్టి ఆలోచనను తాత్కాలికంగా నాడు పక్కకు పెట్టి నేడు మళ్ళీ అమలు చేస్తూ జీవో నెంబర్ 12 ను ప్రభుత్వం విడుదల చేసిందని వారు మండిపడ్డారు. కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను, ఉపాధి హామీ కూలీలకు పొట్టను కొట్టే విబిజి రాంజీ చట్టాన్ని రైతు వ్యతిరేక విత్తన చట్టం, విద్యుత్ సంస్కరణ చట్టం రద్దు చేయాలని రేపు సమ్మెని సబ్బండ వర్గాలు పాల్గొని జయప్రదం చేయాలని వారు తీర్పునిచ్చారు.ఈ కార్యక్రమంలో నేర్లకంటి వెంకటయ్య, ఉడుత లింగయ్య, కొల్లూరు శ్రీను, వెంకటేష్ కే గిరి, లింగయ్య, కృష్ణ, శీను, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ అవార్డు అందుకున్న ప్రముఖ కవి జవ్వాజి మహేందర్

గుండాల, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి): వివిధ రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న వ్యక్తులకు తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి (టీఆర్‌వీఎస్), అయాన్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మా గాంధీ జాతీయ అవార్డుల ప్రదానోత్సవంలో గుండాల మండలానికి చెందిన ప్రముఖ కవి జవ్వాజి మహేందర్ ప్రతిష్ఠాత్మక అవార్డును అందుకున్నారు. టీఆర్‌వీఎస్ 4వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ సామాజిక సేవ–2026 విభాగంలో ఆయనను ఎంపిక చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం తుర్కలశాపురం గ్రామానికి చెందిన జవ్వాజి మహేందర్‌కు హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన ఘన కార్యక్రమంలో ప్రముఖ సినీ నటుడు శ్రీనివాస్ చేతుల మీదుగా మహాత్మా గాంధీ జాతీయ ఉత్తమ సేవ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ తనకు ఈ అవార్డు దక్కడం గర్వకారణమని, తన ఎంపికకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గాయకుడు నల్గొండ గద్దర్ (నర్సన్న) వరల్డ్ రికార్డ్ బ్లడ్ డోనర్ రేగుంట బాల మహేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు వీరబోయిన రజిత, మన ఫౌండేషన్ అధినేత ఎస్. కావేరి, టీఆర్‌వీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మున్నా, సంస్థ అధ్యక్షుడు షేక్ నహీం తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు ఉచిత వైద్య సేవలు అందించడమే లైన్స్ క్లబ్ లక్ష్యం

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం.. గుండె, షుగర్, బీపీ రోగులకు ఉచిత పరీక్షలు

తుంగతుర్తి, ఫిబ్రవరి 10,(ప్రజా జ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు ఉచిత





వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా స్వాతంత్ర సమరయోధులు రాష్ట్రపతి అవార్డు గ్రహీత పాలవరపు రాములమ్మ లక్ష్మీనరసయ్య, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు విశ్రాంత ఉపాధ్యాయుడు ఓరుగంటి సత్యనారాయణ ల జ్ఞాపకార్థం వారి కుమారులు పాలవరపు సంతోష్, ఓరుగంటి సుభాష్, శ్రీనివాస్ ల సహకారంతో మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తుంగతుర్తి మండల కేంద్రంలోని విశ్రాంతి ఉపాధ్యాయుల భవనంలో మెగా వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. లైన్స్ క్లబ్ తుంగతుర్తి మండల శాఖ అధ్యక్షులు పాలవరపు సంతోష్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమానికి లైన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ లయన్ రేపాల మదన్మోహన్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ శిబిరంలో గుండెకు సంబంధించిన వ్యాధులు, షుగర్, బీపీ, ఆర్థోపెడిక్, జనరల్ మెడిక్ వంటి దీర్ఘకాలిక రోగాల పై ప్రత్యేకంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. హైదరాబాదులోని యశోద హాస్పిటల్ అనుభవజ్ఞులైన వైద్యులు ప్రజలకు ఆరోగ్య పరీక్షలు చేసి అవసరమైన సూచనలు అందించారు. ఈ వైద్య శిబిరానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై పరీక్షలు చేయించుకున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఈ శిబిరం ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని లయన్స్ క్లబ్ సభ్యులు వెల్లడించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యువ వికాసం కార్యక్రమా నిర్వహించి విద్యార్థులకు పదవ తరగతి పరీక్షల పై దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ జిల్లా కోఆర్డినేటర్ గుడిపూడి వెంకటేశ్వరరావు, జిల్లా కోశాధికారి గట్టుపల్లి అశోక్ రెడ్డి, రీజియన్ చైర్మన్ కొండ సంతోష్ కుమార్, జోనల్ చైర్మన్ కొండపల్లి లక్ష్మారెడ్డి, లైన్స్ క్లబ్ తుంగతుర్తి మండల ఉపాధ్యక్షులు తల్లాడ కేదారి,కార్యదర్శి పులుసు వెంకన్న, కోశాధికారి గుండగాని రాము, సంయుక్త కార్యదర్శి ఎనగందుల గిరి, సభ్యులు దుగ్యాల రవీందర్ రావు, కేతిరెడ్డి లతా విజయ కుమార్ రెడ్డి, కేక్ రెడ్డి రవీందర్ రెడ్డి,వంగాల వెంకన్న, డాక్టర్ చారి, గుజ్జ భాస్కర్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎన్నికల అబ్జర్వర్ రమేష్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 10,( ప్రజాజ్యోతి ): మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఈనెల 11న జరిగే పోలింగ్ ఏర్పాట్లను మంగళవారం ఎన్నికల అబ్జర్వర్ రమేష్ పరిశీలించారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన డీఆర్సీ కేంద్రాన్ని పరిశీలించారు. రూట్ అధికారులు, జోనల్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు, ఇతర నోడల్ ఆఫీసర్లకు అవసరమైన సూచనలు జారీ చేశారు. అనంతరం అవంతిపురం వద్ద బ్యాలెట్ బాక్సులు భద్రపరచనున్న వ్యవసాయ మార్కెట్ గోడౌన్ లలోని స్ట్రాంగ్ రూమ్ ను, ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని పరిశీలించారు. సంబంధిత ఎన్నికల అధికారులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశాలు,



సూచనలు జారీ చేశారు. ఆయన వెంట అసిస్టెంట్ జిల్లా ఎన్నికల అధికారి, మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ జె. శ్రీనివాస్, డి ఈ వెంకన్న తదితరులున్నారు.

## జిల్లా లో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణకుప్రజలందరూ సహకరించాలి

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 10,( ప్రజాజ్యోతి ) : జిల్లాలో జరుగనున్న మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంతంగా,నిష్పక్షపాత ంగా, ఎ లాంటిఅ వాంఛ నీయ సంఘటనలు చోటు చేసుకోకుండానిర్వహించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసిందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు.మంగళవారం మిర్యాలగూడ పోలింగ్ ఏర్పాట్ల సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని నల్లగొండ కార్పొరేషన్, 6 మున్సిపాలిటీలలో జరిగే ఎన్నికల నిర్వహణ కోసం తన ప్రత్యక్ష పర్యవేక్షణ లో ఒక అడిషనల్ ఎస్పీ, ఆరుగురు డీఎస్పీలు, 29 మంది సీఐలు, 84 మంది ఎస్ఐలు, ఇతర పోలీస్ సిబ్బందితో కలిపి మొత్తం 1097 మంది, 5 ప్లాటున్ల టిజిఎస్పీ పోలీస్ సిబ్బందిని నియమించి పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ నెల 11న ఒక కార్పొరేషన్ తో పాటు 6 మున్సిపాలిటీలలో 164 వార్డులో 473 పోలింగ్ స్టేషన్లలలో జరగనున్న ఎన్నికల్లో 66 సమస్యాత్మక పోలింగ్ స్టేషనులను గుర్తించి, ఆయా పోలింగ్ స్టేషన్ పరిధిలో



అదనపు బలగాలు, 7 స్ట్రైకింగ్ ఫోర్స్,14 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, 47 రూట్ మొబైల్ పార్టీలు, 8 ఎస్ఎస్టి టీంలు ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని తెలిపారు. ఎక్కడైనా చిన్నపాటి సమస్య తలెత్తినా అక్కడికక్కడే పరిష్కరించే విధంగా ముందస్తు చర్యలు తీసుకున్నామన్నారు. ఎన్నికల సమయంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే అవకాశం ఉన్న పాత నేరస్తులు, రౌడీ షీటర్ల కదలికలను కట్టడి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణరూపొందించామని ఎస్పీ తెలిపారు. గత ఎన్నికల్లో గొడవలు, కేసుల్లో ఉన్న నేర చరిత్ర కలిగిన వ్యక్తులు, రౌడీ షీటర్లను గుర్తించి జిల్లా వ్యాప్తంగా 333 మందిని బైండోవర్ చేయడంతో పాటు, వారి కదలికలపై నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించి ఎవరైనా గొడవలకు గానీ, అసాంఘికకార్యకలాపాలకు గానీ పాల్పడితే కఠినమైన,చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున, ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, మంటలను ప్రేరేపించే వస్తువులుతీసుకు రావడానికి అనుమతిలేదన్నారు. పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలులో ఉంటుందని, కావున నలుగురు కంటే ఎక్కువ మంది గుంపులు గా ఉండరాదని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల నుండి 100 మీటర్ల పరిధిలో ఎవరూ ఉండకూడదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పోలింగ్ కేంద్రాలలో గానీ, పరిసర ప్రాంతాలలో గానీ ఓటర్లను ప్రలోభ పెట్టే చర్యలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరైనా ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు నగదు, మద్యం, వస్తువులు పంపిణీ చేస్తున్నట్లు తెలిసిన వెంటనే డయల్ 100కు సమాచారం అందించాలన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం పోలీసులు చేపట్టే చట్టబద్ధ చర్యలను అతిక్రమిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగానిర్వహించేందుకు ప్రజలు పోలీసు యంత్రాంగానికి సంపూర్ణ సహకారం అందించాలన్నారు. ఆయన వెంట మిర్యాలగూడ డిఎస్పి కె. రాజశేఖర్ రాజు, సిఐ లు నాగభూషణరావు, జె సోమ నరసయ్య, పి నాగ దుర్గాప్రసాద్, ఎస్సైలు తదితరులు ఉన్నారు.

## పప్పు ధాన్యాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం

గుండాల,ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి): గుండాల మండలంలోని రామారం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ప్రపంచ పప్పు ధాన్యాల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల





ఉపాధ్యాయులు విద్యార్థులకు పప్పు ధాన్యాల ప్రాముఖ్యతను వివరించారు.కాలక్రమేణా పప్పు ధాన్యాల సాగు తగ్గిపోతున్న పరిస్థితులపై అవగాహన కల్పిస్తూ,పప్పు ధాన్యాలను ఆహారంలో భాగంగా తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన ప్రోటీన్లు, పోషకాలు సమృద్ధిగా లభిస్తాయని తెలిపారు.పప్పు ధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని,సమతుల్య ఆహారంలో వాటి పాత్ర కీలకమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.విద్యార్థులు ప్రతిరోజు ఆహారంలో పప్పు ధాన్యాలను తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని సూచించారు.

ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం. సుధాకర్, స్కావెంజర్ జనమ్మ, రమతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పప్పు ధాన్యాల వినియోగంపై చైతన్యం పెరిగిందని ఉపాధ్యాయులు తెలిపారు.

## రైతు సమన్వయ సమితి మాజీ డైరెక్టర్ కొండమడుగు ముత్తమ్మ గండయ్య కన్నుమూత

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి): తెలంగాణ ఉద్యమ కాలంలో కాంగ్రెస్–టీఆర్ఎస్ పార్టీల



మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి గుర్తింపు పొందిన రైతు సమన్వయ సమితి మాజీ డైరెక్టర్ కొండమడుగు ముత్తమ్మ గండయ్య సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు.

ముత్తమ్మ గండయ్య మృతి వార్త తెలియగానే గ్రామంలో విషాదం నెలకొంది. సర్పంచ్‌గా గ్రామాభివృద్ధికి సేవ చేయాలనే లక్ష్యంతో ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలైనప్పటికీ, ఆమె గ్రామస్థుల మన్ననలు పొందారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం రైతు సమన్వయ సమితి డైరెక్టర్‌గా నియమితులయ్యారు. పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు మృతదేహానికి పువ్వుల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే మృతురాలి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు

## .12న జరిగే సార్వత్రిక సమ్మెలో అంగన్వాడీ టీచర్లు,హెల్పర్లు పెద్ద ఎత్తున పాల్గొనాలి

– యూనియన్ జిల్లా నాయకులు పార్వతి, సైదమ్మ

మిర్యాలగూడ,ఫిబ్రవరి 10, ( ప్రజాజ్యోతి ): సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అంగన్వాడీ టీచర్స్,హెల్పర్స్ యూనియన్ (సీఐటియు) పాల్గొంటుంద ని, జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున అంగన్వాడీలు పాల్గొనాలని



యూనియన్ జిల్లా కార్యదర్శి బొందు పార ్వతి, ఉపాధ్యక్షురా లు ఇంద్రపల్లి సైదమ్మ లు కోరారు. మంగళవారం స్థానికంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీ పథకాలను రద్దు చేయాలని, పథకాన్ని నిర్వీర్యం చేసే ఆలోచన విరమించాల న్నారు. అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించా లని కోరారు. అదేవిధంగా కార్మికులకు ఇబ్బంది కర 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరారు.ఈ సమ్మె కు అన్ని ట్రేడ్ యూనియన్లు పిలుపునిచ్చాయని సమ్మెలో టీచర్లు, హెల్పర్లు పాల్గొనాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి రషీద, సభ్యులు ప్రమీల, రజిత, అరుణ, ఉన్నారు.

## మున్సిపల్ పోలింగ్‌కు సర్వం సిద్ధం

ఆర్డీవో సూర్యనారాయణ

కోదాడ టౌన్, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి): కోదాడ పట్టణంలోని సీసీఆర్ విద్యా నిలయం పంపిణీ కేంద్రం నుంచి ఎన్నికల అధికారులు మంగళవారం పోలింగ్ సామాగ్రిని ఆయా కేంద్రాలకు తరలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో సూర్యనారాయణ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ కోసం మొత్తం 491 మంది సిబ్బంది పీఓ, ఏపీఓ, ఓపీఓ విధుల్లో పాల్గొంటున్నారని తెలిపారు. బ్యాలెట్ బాక్సులు, ఇతర సామగ్రితో సిబ్బంది తమకు కేటాయించిన బూతులకు చేరుకున్నట్లు పేర్కొన్నారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా సుమారు 200 మంది పోలీసులతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని వివరించారు.నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, పట్టణమంతా పోలీసుల పహారాలో ఉందని స్పష్టం చేశారు.ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

# నాగపూర్‌లో గ్రామసభ




కమ్మర్ పల్లి ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి. కమ్మర్‌పల్లి మండలం నాగపూర్ లో గ్రామపంచాయతీ ఆవరణలో సోమవారం గ్రామసభను నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. గ్రామంలో గత నెలలో వచ్చిన ఆదాయం, వ్యయాలు,వీధిదీపాల నిర్వహణ, తాగునీటి సరఫరా,15వ ఆర్థిక సంఘ నిధుల వినియోగం, ఇంటి పనులు, ఎన్ఎఫ్‌బీఎస్, కేంద్ర ప్రభుత్వ పథకాలు, ఇందిరమ్మ పథకం తదితర అంశాలపై వివరించారు. ముఖ్యంగా ఇందిరమ్మ ప్లాట్ల అంశంపై ప్రత్యేకంగా చర్చ జరిపారు.గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారంతో ముందుకు సాగుతున్నామని గ్రామ సర్పంచ్ కప్పదండి అశోక్ ఉప సర్పంచ్ ఉల్లెంగల శశిధర్ తెలిపారు.గ్రామ సెక్రటరీ సంధ్య మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తిరుపతి,ఆశా వర్కర్లు,అంగన్‌వాడీ టీచర్లు,మాజీ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు అశోక్,మాజీ సర్పంచ్ కృష్ణ మల్లయ్యతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

## – పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్, సీపీ పిలుపు



నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 10 (ప్రజా జ్యోతి) మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌లో ప్రతి ఓటరు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య పిలుపునిచ్చారు. 11 తేదీ న ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనున్న నేపథ్యంలో జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్, సీపీ ఎన్నికల ఏర్పాట్లను వివరించారు. నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీల్లో ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు నిర్వహిస్తామని వెల్లడించారు. నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలో 60 డివిజన్లలో 3,48,116 మంది ఓటర్లకు గాను 488 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే బోధన్‌లో 111, ఆర్మూర్‌లో 106, భీంగల్‌లో 24 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని చెప్పారు. పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత నడుమ స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించి, ఈ నెల 13న ఓట్ల లెక్కింపు చేపడతామని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో మొత్తం 4,375 మంది పోలింగ్ సిబ్బందిని నియమించామని, అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేశామని కలెక్టర్ పేర్కొన్నారు. ఓటింగ్ శాతం పెంచేందుకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ఓటరు స్లిప్పుల పంపిణీ దాదాపు పూర్తయిందని తెలిపారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ... ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని చెప్పారు. ఏడు ఏసీపీలు, 70 మంది సీఐలు, 70 మంది ఎస్సైలు సహా 1,370 మంది పోలీసులు బందోబస్తులో పాల్గొంటున్నారని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించాలని సూచించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

# ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

## – పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్, సీపీ పిలుపు

## – ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు నిర్వహిస్తామని వెల్లడి





నిజామాబాద్, ఫిబ్రవరి 10 : మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 11న ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జరగనున్న పోలింగ్ లో ప్రతి ఓటరు పాలుపంచుకుని స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని నిజామాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య పిలుపునిచ్చారు. జిల్లాలోని నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీల ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని వెల్లడించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్ అంకిత్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి మున్సిపల్ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ కోసం చేపట్టిన ఏర్పాట్ల గురించి వివరాలను వెల్లడించారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలోని 60 డివిజన్లకు సంబంధించి 3,48,116 మంది ఓటర్లు ఉండగా, 488 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. అదేవిధంగా బోధన్ మున్సిపాలిటీలోని 38 వార్డుల పరిధిలో 69,439 మంది ఓటర్లు ఉ ఒడగా 111 పోలింగ్ కేంద్రాలను, ఆర్మూర్ మున్సిపల్ పట్టణంలో 36 వార్డులలో 63,977 ఓటర్లకు గాను 106 పోలింగ్ కేంద్రాలను, భీంగల్ మున్సిపాలిటి పరిధిలో 12 వార్డులలో 14,046 మంది ఓటర్లు ఉండగా, 24 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన పోలింగ్ సామాగ్రిని డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో పోలింగ్ సిబ్బందికి చెక్ లిస్టు ప్రకారం అందిస్తూ, వారు సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. నిజామాబాద్ నగర పాలక సంస్థకు సంబంధించి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను ఏర్పాటు చేశామని, బోధన్ మున్సిపాలిటీకి సంబంధించి విజయ మేరీ హైస్కూల్ లో, ఆర్మూర్ మున్సిపాలిటీకి సంబంధించి ఆర్మూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, భీంగల్ మున్సిపాలిటీకి సంబంధించి భీంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లను ఏర్పాటు చేశామని అన్నారు. పోలింగ్ ముగిసిన మీదట బ్యాలెట్ బాక్సులకు తిరిగి ఇవే కేంద్రాలకు కట్టుదిట్టమైన భద్రత నడుమ స్ట్రాంగ్ రూమ్ లకు తరలించి, ఈ నెల 13న ఓట్ల లెక్కింపు చేపడతామని అన్నారు. నాలుగు మున్సిపాలిటీలలో కలుపుకుని మొత్తం 714 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని అన్నారు. అత్యధికంగా నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలో 350 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారని, బోధన్ లో 162 మంది, ఆర్మూర్ లో 153 మంది, భీంగల్ లో 49 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని వెల్లడించారు. ఈ నెల 7, 8 తేదీలలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను నిర్వహించి, పోలైన ఓట్లను స్ట్రాంగ్ రూమ్ లకు తరలించామని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా సాఫీగా ఎన్నికలను నిర్వహించేందుకు వీలుగా జిల్లాలో మొత్తం 4375 మంది పోలింగ్ సిబ్బందిని నియమించామని అన్నారు. వీరిలో 66మంది ఆర్.ఓలు, 66 మంది ఏ.ఆర్.ఓలు, 877 మంది పీ.ఓలు, 877మంది ఏ.పీ.ఓలు, 2625 మంది ఓ.పీ.ఓలు ఉన్నారని వెల్లడించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేయించామని, ఎన్నికల ప్రక్రియను నిశితంగా పరిశీలన జరిపేందుకు వీలుగా 73 మంది మైక్రో అబ్జర్వర్లను, 47మంది జోనల్ అధికారులను నియమించామని కలెక్టర్ తెలిపారు. కాగా, అన్ని మున్సిపాలిటీల పరిధిలో ఓటింగ్ శాతం పెరిగేలా ఓటర్లకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడంతో పాటు బీ.ఎల్.ఓల నేతృత్వంలో సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ ఓటరు సమాచార స్లిప్పులను అందజేయడం జరిగిందని, ఇప్పటికే 88 శాతం పంపిణీ పూర్తయ్యిందని, మిగతా వాటిని మంగళవారం సాయంత్రం వరకు పంపిణీ పూర్తి చేయిస్తామని అన్నారు. 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకదానిని చూపి ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని సూచించారు. అయితే, పోలింగ్ కేంద్రాలలోకి సెల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలు, ద్రవ పదార్థాలను పూర్తిగా నిషేధించడం జరిగిందని, ఓటర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని తమ వెంట పోలింగ్ బూత్ లోనికి తీసుకెళ్లకూడదని అన్నారు. ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాత లోనికి అనుమతించేలా పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లు చేశామని తెలిపారు. 11న సాయంత్రం 5.00 గంటల లోపు పోలింగ్ కేంద్రం లోపలికి చేరుకున్న ఓటర్లకు క్యూ పద్ధతిని అనుసరిస్తూ టోకెన్లు జారీ చేసి ఓటింగ్ కు అవకాశం కల్పిస్తామని అన్నారు. ఈ నెల 13న ఓట్ల లెక్కింపు జరిపి అదే రోజున ఫలితాలను వెల్లడించడం జరుగుతుందని, 16న మేయర్, డిప్యూటీ మేయర్, చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నిక కోసం ఉదయం 11.00 గంటలకు సంబంధిత మున్సిపాలిటీలలో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. నిజామాబాద్ నగర పాలక సంస్థలో జరిగే సమావేశానికి నిజామాబాద్ ఆర్డీఓ స్పెషల్ ఆఫీసర్ గా వ్యవహరిస్తారని, బోధన్, ఆర్మూర్ లలో సబ్ కలెక్టర్లు, భీంగల్ లో జిల్లా పరిషత్ సీ.ఈ.ఓ స్పెషల్ ఆఫీసర్ గా వ్యవహరిస్తారని అన్నారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ, ఎలాంటి అవాంచనీయ ఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు జరిగేలా అన్ని పోలింగ్ కేంద్రాలతో పాటు స్ట్రాంగ్ రూమ్ లు, కౌంటింగ్ హాళ్ల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఏడుగురు ఏ.సీ.పీలు, 70 మంది సర్కిల్ ఇన్స్పెక్టర్లు, మరో 70 మంది సబ్ ఇన్స్పెక్టర్లు సహా 1370 మంది పోలీసులు బందోబస్తులో పాల్గొంటున్నారని, ప్రత్యేకంగా మూడు ప్లాటూన్ల పోలీసు బలగాలు జిల్లాకు చేరుకున్నాయని తెలిపారు. ఎక్కడ ఎలాంటి సంఘటన జరిగినా తక్షణమే స్పందించేందుకు వీలుగా స్ట్రైకింగ్ ఫోర్సు, క్విక్ రియాక్షన్ టీం బృందాలు ఏర్పాటు చేశామని, ఎస్.ఎస్.టీ, ఎఫ్.ఎస్.టీ బృందాలు గట్టి నిఘా కొనసాగిస్తున్నాయని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే చర్యలను ఉపేక్షించబోమని సీ.పీ స్పష్టం చేశారు. అదేవిధంగా ఎన్నికలకు ఏ దశలోనైనా సరే ఆటంకాలు కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంటుందని, పోలీస్ కమాండ్ కంట్రోల్ నుండి కూడా నిశిత పర్యవేక్షణ చేస్తామని అన్నారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే పోస్టింగ్ లు, వీడియోలను కూడా పరిశీలిస్తూ, రెచ్చగొట్టే రీతిలో, ఘర్షణలకు తావు కల్పించేలా నిబంధనలకు విరుద్ధంగా ఉండే సోషల్ మీడియా పోస్టులు చేసే వారి పైనా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎన్నికల దృష్ట్యా ఇప్పటికే పాత నేరస్తులను బైండోవర్ చేశామని, 67 లైసెన్సుడు తుపాకులను డిపాజిట్ చేశారని తెలిపారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సూచించారు. విలేకరుల సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

# నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపుకు తెలంగాణ వర్సిటీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు




నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 10 (ప్రజా జ్యోతి) మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో పుణే ఎన్ఎస్ఎస్ రీజినల్ డైరెక్టరేట్ నిర్వహిస్తున్న నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపుకు తెలంగాణ రాష్ట్రం నుంచి తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎంపికయ్యారు. సావిత్రిబాయి పూలే పుణే విశ్వవిద్యాలయంలో ఈ నెల 11 నుంచి 17 వరకు జరగనున్న ఈ శిబిరానికి విద్యార్థుల బృందం మంగళవారం బయలుదేరి వెళ్లింది. ఈ క్యాంపుకు తెలంగాణ యూనివర్సిటీ తరఫున కంటింజెంట్ లీడర్‌గా జీజీ కాలేజ్ నిజామాబాద్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీ దస్తప్ప వ్యవహరిస్తున్నట్లు తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య అపర్ణ తెలిపారు. ఈ బృందంలో తెలంగాణ యూనివర్సిటీతో పాటు గవర్నమెంట్ గిరిరాజు కాలేజ్, రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ (దాస్‌నగర్), గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఆర్మూర్, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ కామారెడ్డి, నిషిత డిగ్రీ కాలేజ్, ఆర్కే డిగ్రీ కాలేజ్, ఉషోదయ డిగ్రీ కాలేజ్ (బోధన్)లకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొంటున్నారు. సావిత్రిబాయి పూలే పుణే విశ్వవిద్యాలయంలో నిర్వహించే ప్రత్యేక శీతాకాల శిబిరంలో వారం రోజుల పాటు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వివిధ పోటీ కార్యక్రమాల్లో పాల్గొని జాతీయ సమగ్రతపై అవగాహన పెంపొందించుకోనున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య టి. యాదగిరిరావు, రిజిస్ట్రార్ ఆచార్య యాదగిరి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య అపర్ణ అధికారులు, సహకరించిన సంస్థలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ శిబిరంలో పాల్గొంటున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ ఎన్ఎస్ఎస్ రీజినల్ డైరెక్టరేట్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


# సిరికొండలో భక్తి వైభవంగా ఎల్లమ్మ పండగ

## – బోనాలు నైవేద్యాలతో అమ్మవారిని కొలిచిన గౌడ సంఘం










నిజామాబాద్ రూరల్: ఆగస్టు 10 (ప్రజా జ్యోతి) సిరికొండ మండల కేంద్రంలో మంగళవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎల్లమ్మ పండగ భక్తి వైభవంగా సాగింది. తెల్లవారుజామునే ఎల్లమ్మ ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా, గ్రామమంతా పండగ శోభతో కళకళలాడింది. సంప్రదాయ ఆచారాలు, పూజా విధానాలతో మహిళలు, పురుషులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు రంగురంగుల చీరలు ధరించి, తలపై బోనాలు ఎత్తుకొని అమ్మవారికి నైవేద్యాలు అర్పించారు. బోనాలలో అన్నం, కూరలు తదితర ప్రసాదాలను సమర్పిస్తూ అమ్మవారి నామస్మరణ చేశారు. మహిళల హారతులు, భక్తుల జయజయధ్వానాల మధ్య ఆలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. పిల్లాపాపలు ఆరోగ్యంగా ఉండాలని, ఊరువాడ అంతా చల్లగా ఉ ఒడాలని, రైతుల పొలాల్లో పంటలు బాగా పండి అధిక దిగుబడులు రావాలని భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. ముఖ్యంగా వ్యవసాయంపై ఆధారపడిన ఈ గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు సుఖసంతోషాలతో ఉ ఒడాలని కోరుకుంటూ భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. పండగ సందర్భంగా ఆలయ పరిసరాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, నైవేద్య కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ పెద్దలు అమ్మవారి మహిమను వివరిస్తూ భక్తులను ఆశీర్వదించారు. యువత సంప్రదాయ పండగల ప్రాధాన్యతను గుర్తు చేయగా, చిన్నారులు ఉత్సాహంగా పండగలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని పండగను విజయవంతంగా నిర్వహించారు. ఎల్లమ్మ ఆలయం వద్ద భక్తుల కోసం మహా అన్నసత్రాన్ని ఏర్పాటు చేశారు. ఎల్లమ్మ పండగ గ్రామంలో ఐక్యతను పెంపొందించడంతో పాటు, తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలకు నిదర్శనంగా నిలిచిందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు చేపూరి పెద్ద రాజ్, క్యాషియర్ మందాపురం రామ గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎదురుగట్ల రామస్వామి గౌడ్‌తో పాటు అంగూరి గణేష్ గౌడ్, రంగురామా గౌడ్, జైపూరి రాజు, చేపూరి రాజేందర్ గౌడ్, తాళ్ల రాజా గౌడ్, చేపూరి రాజ బద్దూర్ గౌడ్, చేపూరి లక్ష్మీనారాయణ గౌడ్, మొండే గౌడ్, శివ గౌడ్, రాకేష్ గౌడ్, ప్రకాష్ గౌడ్, వాల్మీకి గౌడ్, నవీన్ గౌడ్, రాజేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు గణితమే ప్రధానం

## – సత్యశోధక్ పాఠశాల విద్యార్థులను అభినందించిన ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి








నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 10 (ప్రజా జ్యోతి) ఆధునిక పోటీ ప్రపంచంలో విద్యార్థుల భవిష్యత్తుకు గణిత విద్య కీలకమని, గణితంలో నైపుణ్యాలు పెంపొందించుకుంటే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన సిరికొండ మండలంలోని సత్యశోధక్ పాఠశాల విద్యార్థులను మంగళవారం తన కార్యాలయంలో ఆయన అభినందించారు. విశ్వం ఎడ్యుటెక్ స్కూల్ ల్యాబ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పోటీల్లో టాపర్లుగా నిలిచిన బి. ప్రహర్ష, వి. సాధ్వి, కె. రుగ్వేద, బి. లక్ష్మి ప్రసన్న, ఎన్. కార్తీక, ఎస్. ఆధిత్య, జి. అద్వైత్ రెడ్డి విద్యార్థులకు ప్రత్యేక జ్ఞాపికలు అందించి, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. గణితంపై పట్టుదల, వేగవంతమైన లెక్కల నైపుణ్యం విద్యార్థుల మేధస్సు అభివృద్ధికి ఎంతో అవసరమని తెలిపారు. అబాకస్, వేదిక్ మ్యాథ్స్ వంటి శిక్షణా విధానాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు సమస్యలను తక్షణమే పరిష్కరించే సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచడం గర్వకారణమని పేర్కొంటూ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయుల కృషిని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా సత్యశోధక్ పాఠశాల కరస్పాండెంట్ ఆర్. నర్సయ్య, విద్యార్థులు కలిసి సుదర్శన్ రెడ్డిని సన్మానించి మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడెమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హందాన్, పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య, డీసీసీ కార్యదర్శి పి. గంగారెడ్డి, ఉపాధ్యాయుడు రాజు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ యూనివర్సిటీ పీజీ పరీక్షల రీషెడ్యూల్

నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 10 (ప్రజా జ్యోతి) తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని అన్ని అనుబంధ కళాశాలల్లో ఫిబ్రవరి 17 నుంచి నిర్వహించాల్సిన పీజీ మొదటి సెమిస్టర్, పీజీ ఇంటిగ్రేటెడ్ కోర్సుల మొదటి సెమిస్టర్, అలాగే ఐఎంబీఏ ఏడవ సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేసినట్లు వర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య సంపత్ కుమార్ తెలిపారు. ఈ పరీక్షలు మార్చి 2 నుంచి నిర్వహించనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో వెల్లడించారు. విద్యార్థులు తాజా పరీక్షా షెడ్యూల్‌కు అనుగుణంగా సిద్ధమవ్వాలని సూచించారు.

# మానసిక, వ్యక్తిత్వ వికాసం పై మోటివేషన్



ధర్పల్లి :ఫిబ్రవరి /10 (ప్రజా జ్యోతి) తెలంగాణ ఆదర్శ పాఠశాల ధర్పల్లి లో ఈరోజు విద్యార్థులకు ఈ మానసిక , వ్యక్తిత్వ వికాసం అభివృద్ధికై పి ఎం శ్రీ స్కీమ్, రాష్ట్రీయ ఆవిష్కార్ అభియాన్ లో భాగంగా మోటివేషనల్ స్పీకర్ తిరునగరి శ్రీహరి మరియు ప్రసన్న ల చే అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఇంటర్ విద్యార్థులు మరియు పాఠశాల విద్యార్థులు పాఠశాల బృందం పాల్గొన్నారు.

### మల్లన్నను దర్శించుకున్న
## పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు




**కొమురవెల్లి, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి):-** కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకునేందుకు మంగళవారం పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆలయానికి విచ్చేశారు. దర్శనానికి వచ్చిన ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం శేష వస్త్రాలు, మల్లన్న స్వామి చిత్రపటాన్ని అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సాంబయ్య, ఆంజనేయులు, మల్లికార్జున్, మనోహర్, బ్రహ్మోత్సవాల కమిటీ చైర్మన్ గంగం నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్, ఆలయ ధర్మకర్తలు సార్ల లింగం, బొచ్చు ఎల్లయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బంక శ్రీశైలంకు డాక్టరేట్



**చిన్నకోడూరు, ఫిబ్రవరి10,(ప్రజా జ్యోతి):-** మండల కేంద్రానికి చెందిన గురుకుల లెక్చరర్ బంక శ్రీశైలం యాదవ్ ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి జంతుశాస్త్ర విభాగంలో డాక్టరేట్ (పీహెచ్‌డీ) పట్టాను సాధించారు.సింగరాయ్ రిజర్వాయర్లలో జూప్లాంక్టన్ వైవిధ్యం మరియు నీటి నాణ్యత లక్షణాల తులనాత్మక అధ్యయనం పై పరిశోధన పూర్తి చేశారు.ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ రాజశేఖర్ పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేసినట్లు శ్రీశైలం తెలిపారు.సుమారు పది సంవత్సరాల పాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సిద్దిపేటలో అతిథి అధ్యాపకునిగా సేవలందించిన ఆయన, కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో 2019లో సాంఘిక సంక్షేమ గురుకులంలో ఉద్యోగం సాధించి, పట్టుదలతో పీహెచ్‌డీని పూర్తి చేశారు.ప్రస్తుతం శ్రీశైలం గుర్రాలగొందిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల,కళాశాల లో జంతుశాస్త్రం లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. బోధనతో పాటు పరిశోధనలోనూ నిరంతర కృషి చేస్తూ విద్యార్థులకు మార్గదర్శకుడిగా నిలుస్తున్నారు.తన కృషి, అంకితభావం, పట్టుదలతో డాక్టరేట్ సాధించిన శ్రీశైలంను పలువురు అభినందిస్తున్నారు.

### సామాన్యునికి
## సమాచార హక్కు చట్టం వజ్రాయుధం



**సిద్దిపేట అర్బన్, ఫిబ్రవరి 10, (ప్రజాజ్యోతి):** సామాన్య ప్రజలకు సమాచార హక్కు చట్టం ఒక వజ్రాయుధంలాంటిదని సిద్దిపేట జిల్లా ఇన్‌చార్జి దేవరాయి ఎల్లం అన్నారు. మంగళవారం మెదక్ జిల్లా అధ్యక్షులు ఏటి ఆంజనేయులు ఆయనను సిద్దిపేట జిల్లా ఇన్‌చార్జిగా నియమించారు.ఈ సందర్భంగా దేవరాయి ఎల్లం మాట్లాడుతూ, ప్రభుత్వ నిధుల దుర్వినియోగాన్ని అడ్డుకోవడంలో, సమస్యల పరిష్కారంలో ఆర్‌టీఐ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రతి పౌరుడు తన హక్కులతో పాటు సామాజిక బాధ్యతను కూడా గుర్తించాలని తెలిపారు. దేశంలో ఎక్కడైనా అవినీతి జరిగితే సమాచార హక్కు చట్టం ద్వారా ప్రశ్నించవచ్చన్నారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతిరోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు




**సిద్దిపేట, ఫిబ్రవరి 10, (ప్రజాజ్యోతి):** రోడ్డు ప్రమాదాల నివారణ కోసమే ప్రతిరోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని సిద్దిపేట వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ వాసుదేవరావు తెలిపారు. ఇటీవల పట్టణంలోని ముస్తాబాద్ చౌరస్తా, ఎంపీడీవో కార్యాలయం చౌరస్తా పరిధుల్లో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో పొన్నాల గ్రామానికి చెందిన మచ్చ తిరుపతి రెడ్డి మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు. బ్రీత్ అనలైజర్‌తో పరీక్షించగా మద్యం సేవించినట్లు నిర్ధారణ అయింది. మంగళవారం అతడిని సిద్దిపేట ప్రత్యేక ద్వితీయ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు ఎదుట హాజరు పరచగా, ఐదు రోజుల జైలు శిక్ష విధించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ వాసుదేవరావు మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనం నడపడం నేరమని, ప్రతి వాహనదారుడు ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

### సీఎం కప్ జిల్లా స్థాయి పోటిల్లో
## ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక విద్యార్థినిలు
### – ఉపాధ్యాయుడు సుధాకర్




**కల్హే ర్. 10.ఫిబ్రవరి. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హార్ లోని కృష్ణాపూర్ పాటశాలకు చెందిన బాలికలు కబడ్డీ పోటిల్లో ఉత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయికి 10వ తరగతికి చెందిన జన్ముల వర్ష,9వ తరగతికి చెందిన. డి. ముస్కాన్ ఎంపికయ్యరు.మరియు ఖోఖో పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయికి 9వ తరగతికి చెందిన చాకలి హరిత, చాకలి సౌమ్య రాష్ట్రానికి ఎంపీకయ్యారు ఫిబ్రవరి నేల 20 నుండి 23 వరకు హైదరాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు వ్యాయామ ఉపాధ్యాయుడు. రాములు. ని విద్యార్థులను పాటశాల ప్రధానోపాధ్యాయుఎలు సుధాకర్. మరియు. ఉపాధ్యాయ బృందం అభినందనలు తేలిపారు.



# గుంతల మయంగా రోడ్లు

**– పట్టించుకునే నాథుడు కరువు – జాడలేని ప్రజాప్రతినిధులు – తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఆయా గ్రామాల ప్రజలు**





**దౌల్తాబాద్, ఫిబ్రవరి 10: ( ప్రజా జ్యోతి)** అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా మారింది దౌల్తాబాద్ మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల ప్రజల పరిస్థితి. ప్రయాణం చేయాలంటే ఒకటికి నాలుగు సార్లు ఆలోచించుకోవాల్సిన పరిస్థితి దాపురించింది. రోడ్లు గుంతల మయంగా మారి కంకర తేలి ఉండడంతో కిలోమీటర్ ప్రయాణానికి అరగంటకు పైగా సమయం పడుతుందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని గువ్వలేగి, ఉప్పరపల్లి, గోవిందాపూర్ రోడ్ల నిర్మాణ పనులకు నాటి ప్రభుత్వంలో ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేసిన హరీష్ రావు, నాటి ఎంపీ, నేటి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, నాటి ఎమ్మెల్యే నేటి ఎంపీ రఘునందన్ రావు, నేడు నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి నేటికీ ఆ రోడ్డుకు తట్టెడు మట్టి కూడా పోయక పోవడం గమనార్హం. ఈ రోడ్డు కంకర తేలి, గుంతల మయంగా మారి ప్రయాణం అంటే ప్రజలు జంకాల్సిన పరిస్థితి ఉంది. దీర్ఘ కాలం పనులు పెండింగ్ లో ఉండటం వల్ల ప్రతిరోజు ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతూ దౌల్తాబాద్ మండల కేంద్రానికి రాకపోకలు కొనసాగిస్తున్నారు. రోడ్డు అధ్వానంగా ఉండడంతో ప్రయాణం పెద్ద ప్రయాసగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లు గుంతల మాయంగా ఉంటే ప్రయాణం ప్రమాదకరంగా మారిన పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంవత్సరాల తరబడి పట్టించుకున్న నాథుడే లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు రోడ్ల పరిస్థితి పై సమీక్షించి త్వరితగతిన పనులు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

**కానరాని ప్రజాప్రతినిధుల జాడ**

బీఆర్ఎస్ పార్టీ నుండి దుబ్బాక ఎమ్మెల్యేగా గెలిచిన కొత్త ప్రభాకర్ రెడ్డి, బిజెపి నుండి ఈ మారు పార్లమెంట్ సభ్యులుగా గెలిచిన రఘునందన్ రావులు అడపా దడపా పర్యటనలు చేస్తున్నా అవి కార్యకర్తల ఓదార్పుల వరకే సరిపోతుందని పలు గ్రామాలకు ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రజా సమస్యలను పట్టించుకోని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడంలో ఇద్దరు ప్రజా ప్రతినిధులు అంటి ముట్టనట్లుగా వ్యవహరిస్తున్నట్లు మండల వ్యాప్తంగా చర్చ నడుస్తుంది. దానికి తోడు దుబ్బాక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి అధికార పార్టీకి చెందిన వ్యక్తి కావడంతో ఇప్పటికే పలు అధికారిక కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. దీంతో ఆయా కార్యక్రమాలకు ఎంపీ ఎమ్మెల్యే దూరంగా ఉంటున్నారు. దీంతో అన్ని ఉన్నా అల్లుడు నోట్లో శని అన్న చందంగా మండల ప్రజల పరిస్థితి మారిందని పలువురు వాపోతున్నారు.

**– ఇప్పటికైనా రోడ్లను పరిశీలించి మరమ్మతులు చేపట్టాలి**

మండల పరిధిలోని గువ్వలేగి, ఉప్పరపల్లి, గోవిందాపూర్ వరకు రోడ్ల పనులను త్వరితగతిన పరిశీలించి పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అయినా తమకు పట్టనట్లుగా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం గమనార్హం. ఇప్పటికైన త్వరగా పనులు పూర్తి చేసి రోడ్లను అందుబాటులోకి తీసుకురావాలని ఆయా గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు మెదక్ పోలీసుల కట్టుదిట్టమైన భద్రత

- ఎన్నికల భద్రత కోసం ప్రత్యేక స్ట్రైకింగ్ ఫోర్సులు
- ఎన్నికల సమయంలో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- 163 బిఎన్ఎస్ఎస్ అమలు – గుంపులు నిషేధం
- మెదక్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస రావు





**మెదక్ (ప్రజాజ్యోతి) పిబ్రవరి 10:** మెదక్ జిల్లా పరిధిలో జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు తెలిపారు.మంగళవారం మెదక్ టౌన్ కేంద్రంలోని వేస్లీ కాలేజీ ప్రాంగణంలో మున్సిపల్ ఎన్నికల బందోబస్తు నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బందికి ఆయన స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఎన్నికల విధుల్లో అధికారులు, సిబ్బంది పూర్తి అప్రమత్తతతో క్రమశిక్షణగా విధులు నిర్వహించాలని సూచించారు.ఉదయం ప్రారంభం నుంచే ప్రతి పోలీసు సిబ్బంది తమ డ్యూటీ పోస్టులకు హాజరై, ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. మహిళలు, వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసి, వారికి అవసరమైన సహకారం అందించాలని సూచించారు. మెదక్ జిల్లాలో నాలుగు మున్సిపాలిటీల పరిధిలో 74 వార్డులు, 148 పోలింగ్ స్టేషన్లలో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో మొత్తం 686 మంది పోలీస్ సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. ఎన్నికల భద్రతా చర్యలలో భాగంగా 17 రూట్లలో ఎస్ఐ స్థాయి అధికారులతో రూట్ మొబైల్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. సీఐల ఆధ్వర్యంలో స్పెషల్ స్ట్రైకింగ్ టీమ్స్, నలుగురు డీఎస్పీల ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్సులను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. పోలింగ్ కేంద్రాల చుట్టుపక్కల 100 మీటర్ల పరిధిలో గుంపులు గుమికూడడం పూర్తిగా నిషేధమని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా చర్యలు గమనించిన వెంటనే స్పందించి, పరిస్థితిని అదుపులోకి తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో అదనపు బలగాలు, స్ట్రైకింగ్ ఫోర్సులు, వీడియో రికార్డింగ్ ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. పోలింగ్ స్టేషన్ ప్రాంతంలో ప్రచార సామగ్రి, పార్టీ చిహ్నాలు, మొబైల్ ఫోన్లు తీసుకురావడం నిషేధమని స్పష్టం చేశారు. పోలింగ్ బూత్‌లో సెల్ఫీలు దిగడంపై పూర్తిస్థాయి నిషేధం ఉంటుందని తెలిపారు. ఎన్నికల సమయంలో మద్యం, డబ్బుల పంపిణీ, ఓటర్లపై ఒత్తిడి, తప్పుడు ప్రచారాలు నిర్వహించిన వారిపై ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఎన్నికలు జరుగుతున్న మున్సిపాలిటీల పరిధిలో బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ 163 అమల్లో ఉంటుందని, దీని ప్రకారం నలుగురికి మించి గుంపులుగా గుమికూడరాదని తెలిపారు. ఏదైనా అనుమానాస్పద చర్యలు గమనించినట్లయితే వెంటనే డయల్ 100కు సమాచారం అందించాలని సూచించారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి జిల్లా ప్రజలు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

### కౌడిపల్లి
## గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ





**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 10** కౌడిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. ఈ గ్రామసభలో గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు ముఖ్య అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రధానంగా గ్రామంలోని పైకప్పులు, మురికి కాలువల శుభ్రత, వీధిదీపాల ఏర్పాటు, అలాగే గ్రామానికి అవసరమైన తాగునీటి వసతులపై వార్డు వారీగా సభ్యులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్వేతా మల్లికార్జున్ గౌడ్, వార్డు సభ్యులు మక్బూల్, మురళి నాయక్, దేవేందర్, లక్ష్మీ, శరత్ కుమార్, ప్రశాంత్, సందీప్, రాజిరెడ్డి, బొంతమ్మ సంగప్ప, రమేష్ నాయక్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశం, కారోబార్ ఎల్లం, నాయకులు పుండరీకం గౌడ్, సత్యనారాయణ గౌడ్, రాగుల భూమయ్య, రమేష్ గౌడ్ నాగరాజు, మంగలి అశోక్, శ్రీకాంత్ అంగన్వాడి సూపర్వైజర్, అంగన్వాడి టీచర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశ వర్కర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### మద్యం సేవించి
## వాహనాలు నడిపిన వారికి కఠిన శిక్షలు



**సిద్దిపేట, ఫిబ్రవరి 10, (ప్రజాజ్యోతి):** సిద్దిపేటలో ట్రాఫిక్ పోలీసుల తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన ఆరుగురిపై కోర్టు చర్యలు తీసుకుంది. బ్రీత్ అనలైజర్ పరీక్షల్లో మద్యం సేవించినట్లు నిర్ధారణ కావడంతో వారిని కోర్టులో హాజరు పరచారు. సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు విచారణ అనంతరం నలుగురికి మొత్తం 40,000 రూపాయల జరిమానా, ఒకరికి ఐదు రోజుల జైలు, మరొకరికి రెండు రోజుల జైలు శిక్ష విధించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన ఒక వ్యక్తికి ఐదు వేల రూపాయల జరిమానా విధించారు. ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసమే ప్రతిరోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని హెచ్చరించారు.

### కత్తెర గుర్తుకు ఓటు వేసి
## అభ్యర్థులను గెలిపించాలి
### – రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్



**సదాశివపేట ఫిబ్రవరి 10 ప్రజాజ్యోతి:** తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్ ప్రజాజ్యోతితో మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ అభ్యర్థులను ప్రజలందరూ గెలి పించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు, పేదలు, నిరుద్యోగ యువత హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న ఏకైక పార్టీ తెలంగాణ రాజ్యాధికార పార్టీ. డబ్బు, మద్యం, బెదిరింపులతో జరిగే రాజకీయాలకు ముగింపు పలకాలంటే ప్రజలు చైతన్యంగా ఆలోచించాలి అని అన్నారు. అలాగే ఉమ్మడి మెదక్ జిల్లాలో పోటీ చేస్తున్న మా పార్టీ అభ్యర్థులకు ప్రజలంతా కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించి, ప్రజల పాలనకు బాట వేయాలి అని రమేష్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.

### వ్యవసాయ
## యాంత్రీకరణ పథకంలో సబ్సిడీ

**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి10** కౌడిపల్లి మండలంలోని రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలు అందించనున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. ఈ పథకం కింద కల్టివేటర్లు 5, రోటవేటర్లు 4, పవర్ టిల్లర్ 1 అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు రైతులకు 50 శాతం, ఇతర రైతులకు 40 శాతం సబ్సిడీ మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుకు అప్లికేషన్ ఫారం, పట్టా పాస్‌బుక్, ఆధార్ కార్డు, ట్రాక్టర్ ఆర్‌సీ (వ్యవసాయ ప్రయోజనాలకు), పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, డీడీ తదితర పత్రాలు అవసరమని తెలిపారు. వివరాలకు సంబంధిత క్లస్టర్ ఏఈఓలను లేదా కౌడిపల్లి మండల వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

## ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి అధికారి జాగ్రత్తగా వ్యవహరించాలి

జనరల్ అబ్జార్వర్ రవి, ఐఏఎస్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్





**కొడంగల్ ఫిబ్రవరి 10 ప్రజాజోతి :** మంగళవారం వికారాబాద్ జిల్లా కొడంగల్ మున్సిపల్ పరి ది లో ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను అబ్జార్వర్, కలెక్టర్ పరిశీలించారు. బుధవారం జరగనున్న 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లను, మునిసిపల్ ఎన్నికల సాధారణ అబ్జర్వర్, జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి ఎన్నికల మెటీరియల్ పంపిణిని పరిశీలించారు.కళాశాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించి... పోలింగ్ అధికారులకు ఇచ్చిన మెటీరియల్ ని చెక్ చేశారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ ఏర్పా ట్లను అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. 12 వార్డు లకు గాను 25 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరిగిందని,ప్రతి పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామాగ్రిని పోలింగ్ కేంద్రం వారి గా వేరు చేసి సిద్ధంగా ఉంచాలని అధికారులకు ఆదేశించారు. బ్యాలెట్ పత్రాలు, బాక్స్ లు జాగ్రత్త గా చెక్ చేసి ప్యాక్ చేసుకోవాలని తెలిపారు. డిస్ట్రి బ్యూ షన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు.ఎక్కడ కూడా డబల్ ఓటింగ్ జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయాలనీ, అధికారులకు ఆదేశించారు. ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని, త్రాగునీరు, లైటింగ్, పా ర్కింగ్ ప్రదేశాలు, వచ్చిపోయేదారులలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. రూట్ల వారీగా బస్సు లు బయలుదేరే విధంగా అధికారులు దగ్గరుండి పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) రాజేశ్వరి,మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, తహసీల్దార్ రాంబాబు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొన్న రాగం నాగేందర్ యాదవ్




**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం సుభాష్ చంద్ర రెడ్డి వారి ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాక్ పార్లమెంట్ కార్యక్రమానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థి విద్యార్థునులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న స్పీకర్, ప్రధానమంత్రి, ప్రెసిడెంట్, మంత్రులు, పార్లమెంట్ సభ్యుల వేషాధారణలో మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని స్వయంగా వీక్షించి వారిని అభినందించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్య విధానం, చట్టాల రూపకల్పన,చర్చలు ప్రభుత్వ పనితీరు గురించి ప్రత్యక్ష అనుభవాన్ని కల్పించడమని,ఇది నిజమైన పార్లమెంట్ తరహాలో చర్చలు జరపడం, బిల్లులను ప్రవేశపెట్టడం,నాయకత్వ లక్షణాలు మరియు సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలను పెంపొందించడానికి సహాయపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్ర రెడ్డి,పవన్ కుమార్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బల్వంత్ రెడ్డి, సురభి కాలనీ ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాండురంగ రెడ్డి, వీరమణి, విజయ,శ్రీకాంత్,లక్ష్మి, ఉదయ కుమారి, సంధ్యారాణి,సూర్యప్రభ,ధన లక్ష్మి, శ్వేత, పద్మావతి,వీరేశం,కేశవ రెడ్డి,నర్సింలు, బస్వరాజ్, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బ్లడ్ బ్యాంక్ కాలనీలో రూ. 43.50 లక్షల యుజిడి పనులను ప్రారంభించిన కార్పొరేటర్ కళ్లెం




**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి) :** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని బ్లడ్ బ్యాంక్ కాలనీలో మంగళవారం హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సుమారు రూ.43.50 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టబోయే భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ పనులను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ బ్లడ్ బ్యాంక్ కాలనీలో చాలా కాలంగా మురుగు నీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వర్షాకాలంలో మరింత సమస్యలు ఏర్పడి దుర్వాసనలు, దోమలు పెరిగి ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారుతున్నాయని తెలిపారు.ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలనే ఉద్దేశంతోనే దాదాపు 43 లక్షల 50 వేల రూపాయల నిధులు మంజూరు చేయించి భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ పనులు ప్రారంభించామని చెప్పారు. పనులు పూర్తయిన తర్వాత కాలనీ పూర్తిగా పరిశుభ్రంగా మారి ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని అన్నారు.అదేవిధంగా హయత్ నగర్ డివిజన్ ప్రజలు తనకు ఇచ్చిన అవకాశాన్ని ఒక పదవిగా కాకుండా గొప్ప బాధ్యతగా భావించి గత ఐదు సంవత్సరాలుగా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, ప్రతి సమస్యను స్వయంగా తెలుసుకుని పరిష్కరించే దిశగా పనిచేశానన్నారు.సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కమ్యూనిటీ హాల్స్, వివిధ సంఘాల భవనాలు, మౌలిక వసతుల అభివృద్ధి వంటి ఎన్నో పనులు చేపట్టి డివిజన్ అభివృద్ధికి కృషి చేశామని తెలిపారు.రానున్న రోజుల్లో కూడా ప్రజల ఆశీస్సులు, సహకారంతో ఇదే సేవాభావంతో ముందుకు సాగుతూ ప్రతి కాలనీ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ప్రజల సేవే తన లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, కాలనీ అధ్యక్షులు బన్సోత్ భాగ్య నాయక్, కాలనీ సంక్షేమ సంఘం మురళీధర్ రెడ్డి, నరసింహ గౌడ్,కళ్యాణ్ రెడ్డి, మల్లేష్ గౌడ్ మరియు కాలనీవాసులు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణ

• చెక్‌లిస్ట్ తప్పనిసరిగా పాటించాలి • జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్




**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 10(ప్రజా జ్యోతి):**
నేడు జరగనున్న మున్సిపల్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి అధికారి అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. మంగళవారం వికారాబాద్ జిల్లా మేరీ నాట్ పాఠశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల సామగ్రి పంపిణీ, బ్యాలెట్ పత్రాలు, పోలింగ్ బాక్సుల ఏర్పాటు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల వారీగా అవసరమైన సామగ్రిని వేరు చేసి సిద్ధంగా ఉంచాలని, బ్యాలెట్ పత్రాలు, పోలింగ్ బాక్సులను జాగ్రత్తగా చెక్ చేసి ప్యాక్ చేయాలని ఆదేశించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాల వరకు సామగ్రి చేరే విధానాన్ని మరోసారి నిర్ధారించుకోవాలని తెలిపారు. పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాకపోకలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం అందించాలని సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటల పాటు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా లోపాలు కనిపిస్తే వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని, పోలింగ్ కేంద్రాల వద్ద త్రాగునీరు, లైటింగ్, పార్కింగ్ సదుపాయాలు, వచ్చిపోయే మార్గాల్లో ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. రూట్ల వారీగా బస్సులు సమయానికి బయలుదేరేలా అధికారులు దగ్గరుండి పర్యవేక్షించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహా రెడ్డి, తహసీల్దార్ లక్ష్మి నారాయణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్.ఐ.ఎన్‌ను సందర్శించిన కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు




**కొడంగల్ ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొడంగల్ లైఫ్ సైన్సెస్ విద్యార్థులు కళాశాల జంతు మరియు వృక్ష శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లోని ప్రతిష్టాత్మక జాతీయ పోషకాహార సంస్థ (ఎన్.ఐ.ఎన్),ఇఫ్లూ విశ్వ విద్యాలయం మరియు ఉస్మానియా విశ్వ విద్యాలయం వృక్ష, జంతు శాస్త్ర విభాగాల్ని ఫీల్డ్ వర్క్ లో భాగంగా సందర్శించారు. ఎన్.ఐ.ఎన్ శాస్త్ర వేత్త డా. జె. శ్రీనివాసరావు పోషకాహార లోపం, ఎనీమియా, స్థూల కాయం, వంటి ఆరోగ్య సమస్యలకు గల కారణాలు, నివారణ చర్యల్ని విద్యార్థులకు సెమినార్ ద్వారా వివరించారు. అదేవిధంగా స్పోర్ట్స్ సైంటిస్ట్ డా. చెన్నకేశవ రెడ్డి క్రీడాకారుల శరీరం లోని కండరాలు, కొవ్వు పదార్థం, అవయవాలు, ఎముకల నిర్దేశిత శాతాన్ని, బి. ఓడి –పి ఓ. డి యంత్రం ద్వారా వాటిని గణించే విధానాన్ని వివరించారు. ఇంకా లంగ్స్ ఫంక్షనింగ్ యంత్రం, స్పైరోమీటర్, ఫీల్డ్ టెస్టింగ్ మెషిన్, ఎనర్జీ ఎక్స్పెండిచర్ టెస్ట్, ఆక్టివిటీ బేస్డ్ ఎనర్జీ టెస్ట్, లంగ్ కెపాసిటీ, బాడీ మాస్ ఇండెక్స్, శరీరంలో ఉండాల్సిన నీటి శాతం వంటి ఆసక్తికర విషయాల్ని తెలియ జేశారు. ప్రతి వ్యక్తికీ రోజుకు కనీసం 6 నుండి 8 గంటల నిద్ర తప్పనిసరి అన్నారు. అనంతరం విద్యార్థులు ఎన్.ఐ.ఎన్‌లో గల న్యూట్రిషన్ మ్యూజియంను సందర్శించి వివిధ ఆహార పదార్థాల పోషక విలువలు, వాటి ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. ఈ క్షేత్ర పర్యటన లో భాగంగా విద్యార్థులు ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ (ఇఫ్లూ)ను కూడా సందర్శించి అక్కడ పనిచేస్తున్న ప్రొఫెసర్ల ద్వారా ఆంగ్ల భాషలో వస్తున్న అధునాతన ధోరణుల్ని తెలుసుకున్నారు. అనంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయం వృక్ష శాస్త్ర విభాగాన్ని సందర్శించి ప్రొఫెసర్ కిరణ్ కుమార్ ద్వారా టిష్యూ కల్చర్ పద్ధతుల గూర్చి తెలుసుకున్నారు మరియు హెర్బేరియం, బొటానికల్ గార్డెన్ లను సందర్శించారు. జంతు శాస్త్ర విభాగపు నేచురల్ హిస్టరీ మ్యూజి యంను సందర్శించి సమున్నత విషయ పరిజ్ఞానాన్ని పొందారు. ఈ కార్యక్రమంలో వృక్ష శాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్లు రఫియా ఖానం, డా. ఆర్. శ్రీనివాస్, జంతు శాస్త్ర అధ్యాపకులు రమేష్, మురళి మరియు అధ్యాపకులు టి.రమేష్, బాలమణి, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ క్షేత్ర పర్యటన విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పదాన్ని పెంచడానికి ఎంతగానో తోడ్పడిందని ప్రిన్సిపాల్ డా.బి.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్‌లో ఎల్.బి నగర్ కమ్యూనిటీ హాల్‌పై అంతస్తు నిర్మాణానికి శ్రీకారం






**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 10.(ప్రజా జ్యోతి):**
ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ పరిధిలోని ఎల్.బి నగర్ కమ్యూనిటీ హాల్ పై అంతస్తు నిర్మాణం కోసం రూ.15 లక్షల వ్యయంతో మంగళవారం ఘనంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై, ఎల్.బి నగర్ నూతన కమిటీ సభ్యులతో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులకు శుభారంభం చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, "ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధే మా లక్ష్యం. కమ్యూనిటీ హాల్ విస్తరణతో స్థానికులకు వివాహాలు, సమావేశాలు, సామాజిక కార్యక్రమాలకు మరింత సౌకర్యం కలుగుతుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, డివిజన్ జనరల్ సెక్రటరీ హరినాథ్, మహిళా అధ్యక్షురాలు లలిత గౌడ్, అధ్యక్షులు లూయిస్, వైస్ ప్రెసిడెంట్ నిరంజన్, జనరల్ సెక్రెటరీ సతీష్, జాయింట్ సెక్రటరీ సింహం, ట్రెజరర్ వేణు, ఖదీర్ బాయ్, మల్లేష్ యాదవ్, బాలకృష్ణ, యాదగిరి, మురళి, సురేష్, నిర్మల, మంగ, దేవి, అలాగే బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బుర్రి యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, శ్యామ్, మహేష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సాయి నగర్ బ్రాంచ్ శ్రీ చైతన్యలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి) :** హయత్ నగర్ శ్రీ చైతన్య సాయి నగర్ బ్రాంచ్ లో శ్రీ చైతన్య పాఠశాల వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన హయత్ నగర్ మండల విద్యాధికారి శ్రీనివాసులు, విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ జి. శ్రీనివాస్, దిల్సుఖ్నగర్ జోనల్ ఏజీఎం ఎం.వెంకట్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి అంజనీ దేవి విచ్చేసి ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వార్షిక నివేదికను చదివి వినిపించారు. అనంతరం ఏజీఎం వెంకటరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు, అనంతరం ఎంఈఓ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రపంచాన్ని మార్చడానికి ఉపయోగించే అత్యంత శక్తివంతమైన ఆయుధం విద్య అలాంటి విద్యను నిర్లక్ష్యం చేయవద్దన్నారు. అనంతరం మరో ముఖ్య అతిథి జి శ్రీనివాస్ మాట్లాడుతూ వినయం లేని విద్య గురువు లేని విద్య ప్రయోజనం లేనివి, విద్య కేవలం సమాచారాన్ని సేకరించడం కాదు అది మనిషిని సంస్కారవంతుడిగా తీర్చిదిద్దుతుందని అన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన శాస్త్రీయ జానపద మరియు వెస్ట్రన్ నృత్యాలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యా సంవత్సరంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, క్రీడల్లో రాణించిన విద్యార్థులకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారి చేతులమీదుగా బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఎస్ రవీందర్ రెడ్డి, కోఆర్డినేటర్స్ రఘువంశి, జితేందర్,డీన్స్, రఘుపతి, సి బ్యాచ్ ఇన్చార్జి సోమయ్య, ప్రైమరీ ఇన్చార్జి స్వరూప రాణి, ప్రీ ప్రైమరీ మాధవి, ఏవో ప్రమోద్, వివిధ బ్రాంచీలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిగికి 'గుండు సున్నా' - హామీలకే పరిమితమైన కాంగ్రెస్ ప్రభుత్వం

కొప్పుల మహేష్ రెడ్డి



**పరిగి, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి):** పరిగి నియోజకవర్గ అభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పరిగికి గుండు సున్నా పెట్టారని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సమయంలో పరిగి వచ్చి పెద్ద పెద్ద హామీలు ఇచ్చిన సీఎం, అధికారంలోకి వచ్చిన తర్వాత పరిగి మున్సిపాలిటీ వైపు తిరిగి కూడా చూడలేదని విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పరిగికి వచ్చిన రేవంత్ రెడ్డి రూ.600 కోట్లు, రూ.1000 కోట్లు అంటూ భారీ అభివృద్ధి గప్పలు కొట్టారని, కానీ ఇప్పటివరకు ఒక్క శంకుస్థాపన కూడా సరిగా జరగలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పని తీరంతా మాటల్లోనే పరిమితమైందని, ప్రజలకు ఉపయోగపడే ఒక్క ప్రాజెక్టు కూడా ప్రారంభం కాలేదని కొప్పుల మహేష్ రెడ్డి ఆరోపించారు. పరిగి మున్సిపాలిటీలో మౌలిక వసతులు అధ్వాన్నంగా ఉన్నాయని, రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు వంటి సమస్యలు అలాగే ఉన్నాయని చెప్పారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలకు, తనకు రాజకీయంగా అనుకూలమైన ప్రాంతాలకే నిధులు కేటాయించి, పరిగి వంటి నియోజకవర్గాలను నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు.

## నవాంద్గి రైల్వేస్టేషన్లో హుబ్లీ ఎక్స్ప్రెస్ ట్రైన్ ఆపాలని వినతి





**బషీరాబాద్ ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ నవాంద్గి రైల్వేస్టేషన్లో హుబ్లీ హైదరాబాద్ ఎక్స్ప్రెస్ ట్రైన్ ఆపాలని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మంగళవారం రోజు ఢిల్లీలోని రైల్వే భవన్ లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వికాస్ కుమార్ జైను కలిసి వినతిపత్రం అందించడం జరిగింది. ఇట్టి విషయంపై డైరెక్టర్ సానుకూలంగా స్పందించి అతి త్వరలో హుబ్లీ ట్రైన్ ఆపడానికి ఏర్పాట్లు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది బషీరాబాద్ మండల వివిధ గ్రామమాల ప్రజలకు విద్యార్థులకు ఉద్యోగస్తులకు వలస కూలీలకు ప్రయాణికులకు రాకపోకలు మరింత పెరుగుతున్నాయి.

## ఇష్టానుసారంగా దోమల నివారణకు రసాయనాలు పిచికారి

- ప్రభుత్వానికి బాధ్యత లేదా. ?
- ప్రజలకు ఏమన్నా అయితే బాధ్యత ఎవరిది
- బీజేపీ నేత గణేష్ ముదిరాజ్



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి):** ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలను మంచిగా చేసుకోవడం కోసం మేమున్నా మంటూ ముందుకు వస్తున్న కొందరు రాజకీయ నాయకులు దోమల నివారణకు రసాయనాలు పిచికారి చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని మియాపూర్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ అన్నారు. ఇన్నాళ్ళు ప్రజల బాగోగులు పట్టించుకొని అవకాశవాదులు ఇప్పుడు మేమేదో ఉద్ధరిస్తామనే భ్రమలో రోజుకో పార్టీ నాయకుడు వచ్చి మక్త మహబూబ్ పేట్ లో దోమల మందు పేరుతో పలు రకాల రసాయనాలు పిచికారి చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. ప్రజల బాగోగులు చూడాల్సిన మున్సిపల్ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదనీ ప్రశ్నించారు.బయటి వ్యక్తులు నకిలీ రసాయనాలు పిచికారి చేస్తుంటే నిరోధించాల్సిన అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు.బయట వ్యక్తులు పిచికారి చేసే రసాయనాల వల్ల ప్రజలకు ఏవైనా రోగాలు వచ్చి ఇబ్బందులు ఎదుర్కొంటే బాధ్యులు ఎవరని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. రక రకాల రసాయనాలు పిచికారి చేస్తుంటే ప్రజలు రోగాల భారిన పడే అవకాశం ఉందని, అధికారులు స్పందించి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు చేయాల్సిన పనులు ప్రయివేట్ వ్యక్తులు చేస్తుంటే చూస్తుంటారా, అధికారులకు బాధ్యత లేదా అని, వీటిపై విచారణ జరపాలని ప్రజల తరుపున డిమాండ్ చేస్తున్నట్లు ఆయన తెలిపాడు.

# చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి

కొడిమ్యాల,ఫిబ్రవరి 10,(ప్రజాజ్యోతి):
చికిత్స పొందుతూ గుర్తుతెలియని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన కొడిమ్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసు





కుంది.ఎస్సై సందీప్ తెలిపిన వివరాల ప్రకారం..ఫిబ్రవరి 9న పూడూర్ గ్రామ బస్టాండ్ సమీపంలో మతిస్థిమితం లేని గుర్తుతెలియని వ్యక్తి పడిపోయి ఉండగా చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని అదే రోజు రాత్రి చికిత్స పొందుతూ మృతిచెందినట్లు గ్రామ సర్పంచ్ కడారి మల్లేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# బాధిత కుటుంబానికి 25 కిలోల బియ్యం కిరాణా సామాన్ అందజేత

తిమ్మాపూర్ ఫిబ్రవరి 10 ( ప్రజాజ్యోతి ):-
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం యాదవులపల్లి లో కాశవేని సంపత్ ఇటీవల మరణించగా మంగళవారం ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి కుమారుడు ఇనుకొండ అశోక్ రెడ్డి వారి కుటుంబాన్ని



పరామర్శించి దశ దినకర్మ కోసం 25kg ల బియ్యం అలాగే కిరాణం సామాన్ అందించడం జరిగింది. వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని కలిగించాలని అభగవంతుణ్ణి కోరుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డి రమేష్, ఎడ్ల అంజిరెడ్డి,వాలా కౌశిక్ రావు, శ్రీధర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# బహ్రెయిన్‌లో మృతి చెందిన దేవరాజు కుటుంబానికి అండగా గ్రామస్తులు


ముస్తాబాద్, జనవరి 10 ( ప్రజా జ్యోతి ):
గల్ఫ్ దేశమైన బహ్రెయిన్‌లో ఉపాధి నిమిత్తం పనిచేస్తున్న మన పోతుగల్ గ్రామానికి చెందిన పిట్ల దేవరాజు గుండెపోటుతో



అకస్మాత్తుగా మృతి చెందడం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. దేవరాజు అకాల మరణంతో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు శోకసంద్రంలో మునిగిపోయారు.
ఈ విషాద ఘటన నేపథ్యంలో బాధిత కుటుంబానికి 12వ వార్డు మెంబర్ ఆది శేఖర్ మానవతా దృక్పథంతో బియ్యం సహాయం అందించి ఆదుకున్నారు. ఈ కార్యక్రమంలో పోతుగల్ గ్రామ సర్పంచ్ పెద్ది గారి యాదమ్మ శ్రీనివాస్ , తోట ధర్మేందర్, జిల్లా ఎన్ ఆర్ ఐ సెల్ అధ్యక్షులు గీసా అనిత శ్రీనివాస్, కీసర లాస్య, నవీన్, చెప్పురి శ్రీనివాస్, బాలయ్య, రాజయ్య, బుస కుమార్, నాంపల్లి రాజయ్య తదితరులు పాల్గొని దేవరాజు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అలాగే గ్రామ పెద్దలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కుటుంబానికి మద్దతుగా నిలిచారు. దేవరాజు ఆత్మకు శాంతి చేకూరాలని గ్రామస్తులు ప్రార్థించారు.

# ఆర్థిక లావాదేవీలపై అవగాహన సదస్సు

తిమ్మాపూర్ ఫిబ్రవరి 10( ప్రజాజ్యోతి )
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామంలో గ్రామ సమైక్య భవనం వద్ద మంగళవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



(RBI) ఆదేశాల మేరకు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అవగాహన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యాంశాలు బ్యాంకింగ్ సేవలపై అవగాహన డిజిటల్ లావాదేవీల వినియోగం పొదుపు విధానాలు రుణాల సమాచారం ప్రభుత్వ ఆర్థిక పథకాలు ఆన్‌లైన్ మోసాల నివారణ గురించి ప్రజలకు తెలియజేసారు. ఈ కార్యక్రమం లొ బ్యాంకు సిబ్బంది తో పాటు సి ఎస్ పి లు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి వెంట వారసంత ప్రజలకు తప్పని చింత

- ఆదాయం ఘనం సౌకర్యాలు శూన్యం,
- రహదారి వెంట సంత నిర్వహణ తో తలెత్తుతున్న ట్రాఫిక్ ఇబ్బందులు,
- కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతున్న ప్రజలు

ఎండపల్లి,ఫిబ్రవరి 10,ప్రజా జ్యోతి
ఇటీవల రోడ్డుకు అతి సమీపంలోనే ప్రధాన గ్రామాల్లో వార సంతలు సర్వసాధారణమయ్యాయి.రోడ్ల వెంట,వారసంతలతో సమస్యలు తలెత్తుతున్నాయి. అధికారులు, వ్యాపారులు అధ్యయనం చేసి వాహనదారులకు ఇబ్బందులు తలెత్తని ప్రాంతాలను గుర్తించి ఆ దిశగా వార సంతలను ఏర్పాటు చేస్తే బాగుండేది.కానీ,ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.మండలంలోని రాజారాంపల్లి గ్రామంలో కూడలి వద్ద రహదారి పక్కన అలాగే పాతగూడూరు వెళ్లేదారిలో ప్రతి మంగళవారం,వార సంత జరుగుతోంది.రోడ్డుకు ఇరు వైపుల వ్యాపార,కూరగాయల దుకాణాలు ఏర్పాటు చేస్తుండటంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలుగుతోంది.రోడ్లపై నిలబడి వినియోగదారులు బేరసారాలు ఆడుతుండటంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు.ఇక్కడ వారసంత ఏర్పాటు ప్రమాదకరమైనదని వాహనదారులు, వినియోగదారులు చెబుతున్నా..
అధికారులు,పాలకవర్గ ప్రతినిధులు పట్టించుకోకపోవడంతో సమస్య జఠిలంగా మారుతోంది.ఎప్పుడు రద్దీగా ఉండే కూడలి వద్ద రాష్ట్ర రహదారిపై వారసంత ప్రమాదకరంగా ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.రాష్ట్ర రహదారి గుండా రాజారాంపల్లికి మూడు జిల్లాల సరిహద్దు గ్రామాల ప్రజలు ప్రతిరోజు వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు చేస్తుంటాయి.






ఈ నేపథ్యంలో రాష్ట్ర రహదారి ప్రక్కన సంత ఏర్పాటుతో ఇరువైపులా దుకాణాలతో వాహనదారులు ప్రజలు నరకయాతన పడుతున్నారు.ప్రతి మంగళవారం నిర్వహించే సంతలో పశువుల అమ్మకాలు ఎక్కువ అంతేకాకుండా ఈ వారసంతలు నాణ్యమైన పశువులు, కూరగాయలు లభిస్తాయని వినియోగదారుల నమ్మకంతో వార సంత రద్దీగా ఉంటుంది జరుగుతుంటాయి.రొడ్డు పక్కనే వారసంతతో పాటు పశువుల అమ్మకాల రద్దీతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంటోంది.పశు వారసంత మధ్యాహ్నం వరకు రోడ్డుపైనే వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది అలాగే కూరగాయల వారసంత



లోసాయంత్రం సమయంలో అయితే ఒకేసారి రోడ్లపై రద్దీ పెరిగి ట్రాఫిక్ సమస్య తలెత్తుతోందని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. గ్రామ పంచాయతీ కి లక్షల్లో ఆదాయం వస్తున్న ,సంతలో వ్యాపారులకు వినియోగదారులకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదని అలాగే అధికారులు సరైన దిశగా పట్టించుకోకపోవడంతో సమస్య ఉత్పన్నమవుతోంది. వ్యాపారులకు ట్రాఫిక్ పై అవగాహన కల్పించి ఇబ్బందులు లేని ప్రదేశాలను గుర్తించి సంతలు ఏర్పాటు చేయాలని, అలాగే వ్యాపారులకు వినియోగదారులకు కనీస సౌకర్యాలు కల్పించాలని,ప్రజలు కోరుతున్నారు.
హిళలకు కనీస సౌకర్యాలు కల్పించాలి, అన్నవేణి సుగుణ కూరగాయల వ్యాపారి, మహిళల కు కనీస సౌకర్యాలు కరువు అయ్యాయి.మూత్రశాలలు మంచి నీటి వసతి కల్పించాలి,మహిళలు బయటకు వెళ్లామంటే చాలా ఇబ్బంది పడాల్సిందే. కూరగాయలు కూడా రోడ్డు పక్కనే పెట్టుకొని అమ్ముకుంటున్నాము. మంగళవారం అంగడి రోజు రద్దీతో ట్రాపిక్ కూడా ఇబ్బంది అవుతుంది, సంతలో కనీస సౌకర్యాలు కల్పించాలి.
త్వరలోనే సంత సమస్యల పరిష్కారానికి కృషి, సంగ రమేష్ యాదవ్, సర్పంచ్ రాజారాంపల్లి రాజరాంపల్లి వారసంతలో సమస్యలు ఇంత వరకు నా దృష్టికి రాలేదు,వారసంతలో వ్యాపారులకు వినియోగదారులకు మూత్ర శాలల సమస్య త్వరలోనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం,మంచి నీరు గ్రామ పంచాయతీ నుండి అందించే విధంగా చర్యలు తీసుకుంటాం

# గోపాలరావుపేటలో ఫైనాన్స్ ఫియర్....

- వడ్డీ ఉచ్చులో విలవిలలాడుతున్న గ్రామం
- రూల్స్ లేని ఫైనాన్స్... అదే దందా...
- వ్యాపారస్తులే లక్ష్యంగా అక్రమ అప్పుల దందా
-ఖాళీ చెక్కులు, బాండ్ పత్రాలతో బెదిరింపులు
- కుటుంబాలను చీల్చుతున్న వడ్డీ మాఫియా

రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామం ప్రస్తుతం అక్రమ ఫైనాన్స్ దందా కారణంగా భయాందోళనల మధ్య ఉంది.తక్షణ అవసరాల పేరుతో అప్పులు ఇచ్చి,అధిక వడ్డీలతో దోపిడీ చేయడం, తిరిగి చెల్లింపుల విషయంలో బెదిరింపులకు దిగడం వంటి ఘటనలు గ్రామంలో నిత్యకృత్యంగా మారాయి. ఈ వడ్డీ మాఫియా ఆగడాలు గ్రామ ప్రజల ప్రశాంత జీవనాన్ని ఛిన్నాభిన్నం చేస్తున్నాయి.
'ఇప్పుడే డబ్బు' మాటలతో వడ్డీ ఉచ్చు
బ్యాంకులు, సహకార సంఘాల రుణాలు అందని నిరుపేదలు, కూలీలు, చిన్న రైతులే ఫైనాన్స్ దందా నిర్వాహకుల ప్రధాన లక్ష్యంగా మారుతున్నారు.
'డాక్యుమెంట్లు అవసరం లేదు', 'తక్షణమే డబ్బు' అంటూ ఆకర్షణీయ మాటలతో అప్పులు ఇచ్చి, వారానికి లేదా నెలకు ఊహించని స్థాయిలో వడ్డీలు వసూలు చేస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.
- వడ్డీ చెల్లించినా తీరని అప్పులు
అప్పు తీసుకున్న గ్రామస్తులు నెలల తరబడి వడ్డీలు చెల్లించినా కూడా అసలు మొత్తం తగ్గకపోవడం తీవ్ర సమస్యగా మారింది. కొన్ని కుటుంబాలు తీసుకున్న అప్పు కన్నా రెండింతల వరకు వడ్డీ చెల్లించినా ఇంకా బాకీ ఉందని చెప్పడం వడ్డీ వ్యవస్థ ఎంత దారుణంగా ఉందో తెలియజేస్తోంది.
- ఖాళీ చెక్కులు, బాండ్ పత్రాలతో ఒత్తిళ్లు
అప్పు ఇచ్చే సమయంలో ఖాళీ చెక్కులు, ప్రామిసరీ నోట్లు తీసుకుని, చెల్లింపులు ఆలస్యమైతే కేసులు పెడతామని బెదిరించడం జరుగుతోందని బాధితులు చెబుతున్నారు. కొందరి ఇళ్ల వద్దకు వెళ్లి బహిరంగంగా గొడవలు పెట్టడం, అవమానించడం వంటి ఘటనలు గ్రామంలో ఉద్రిక్తతలకు దారితీస్తున్నాయి.
- కుటుంబాలపై పెరుగుతున్న ఆర్థిక భారం
ఈ అక్రమ ఫైనాన్స్ దందా కారణంగా అనేక కుటుంబాలు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నాయి. అప్పులు తీర్చేందుకు పశువులు, భూమి భాగాలు, విలువైన వస్తువులు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. యువత కూడా అప్పుల ఊబిలో కూరుకుపోయి చదువులు, ఉద్యోగాలపై దృష్టి కోల్పోతున్నారని గ్రామ పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
- లైసెన్స్ లేకుంటే ఫైనాన్స్ కాదు..
నిబంధనల ప్రకారం డబ్బు అప్పుగా ఇచ్చే ప్రతి




ఫైనాన్స్ కార్యకలాపానికి సంబంధిత శాఖల అనుమతి,లైసెన్స్ తప్పనిసరి.ఇవి లేకుండా వడ్డీకి డబ్బు ఇచ్చే వ్యవహారం పూర్తిగా అక్రమమని అధికారులు చెబుతున్నారు.
ఈ రంగాన్ని నియంత్రించే ప్రధాన సంస్థగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలు జారీ చేస్తుందని నిపుణులు గుర్తుచేస్తున్నారు.
- ఇష్టారాజ్యంగా వడ్డీలు
ఇష్టారాజ్యంగా వడ్డీలు విధించడానికి అవకాశం లేదు. చట్టబద్ధ ఫైనాన్స్‌లో వడ్డీకి స్పష్టమైన పరిమితులు ఉంటాయి.రోజువారీ, వారపు అధిక వడ్డీలు విధించడం, వడ్డీపై వడ్డీ వేయడం పూర్తిగా నిషేధమని అధికారులు అంటున్నారు.గ్రామాల్లో ఈ నిబంధనలను అతిక్రమించడమే ఫైనాన్స్ దందా రూపం దాలుస్తోందని వ్యాఖ్యానిస్తున్నారు. దీనికి తోడు తీసుకున్న వారు కట్టకుంటే షూరిటీ పెట్టిన వారిపై ఒత్తిళ్లు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు స్థానికులు తెలుపుతున్నారు.
- అధికారుల జోక్యం అవసరం
గోపాలరావుపేటలో సాగుతున్న ఫైనాన్స్ దందాపై సంబంధిత శాఖల అధికారులు,పోలీసులు దృష్టి సారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.అక్రమ వడ్డీ వ్యాపారాన్ని అరికట్టి,బాధితులకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు.లేకపోతే ఈ దందా మరింత పెరిగి గ్రామ సామాజిక వ్యవస్థనే దెబ్బతీసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

# కేవైసీ నవీకరణతోనే సురక్షిత బ్యాంకింగ్

## యూనియన్ బ్యాంక్ రీజనల్ ఏజీఎం శ్రీలత

కొడిమ్యాల,ఫిబ్రవరి 10,(ప్రజాజ్యోతి):
ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో భాగంగా మండలం గంగారాం తండా గ్రామంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిజామాబాద్ రీజనల్ ఏజీఎం శ్రీలత మాట్లాడుతూ ఈ ఏడాది ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల ప్రధాన అంశం "కేవైసీ నవీకరణ – సురక్షిత బ్యాంకింగ్‌కు తొలి అడుగు" అని తెలిపారు. ప్రజల్లో సురక్షిత బ్యాంకింగ్ విధానాలపై అవగాహన పెంపొందించడం, కేవైసీ వివరాల నవీకరణ ప్రాధాన్యతను తెలియజేయడం, సైబర్ మోసాల నుంచి రక్షణపై జాగ్రత్తలు పాటించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ప్రతి ఖాతాదారుడు తమ బ్యాంకు ఖాతాలకు సంబంధించిన కేవైసీ వివరాలను వెంటనే నవీకరించుకోవాలని ఆమె సూచించారు. కేవైసీ నవీకరణతో బ్యాంకింగ్ సేవలు నిరంతరంగా అందుబాటులో ఉండటమే కాకుండా, ఖాతాల దుర్వినియోగాన్ని నివారించవచ్చని తెలిపారు.ఓటీపీలు, పిన్ నంబర్లు, పాస్‌వర్డులు వంటి గోప్య సమాచారాన్ని ఎవరికీ వెల్లడించకూడదని, అనుమానాస్పద లావాదేవీలు గమనిస్తే వెంటనే బ్యాంకును సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వినోద్ నాయక్,జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్, కొడిమ్యాల శాఖ మేనేజర్ సంజీవ్ కుమార్, జిల్లా ఎఫ్ఎల్‌సీ కోట మధుసూదన్, ఫీల్డ్ ఆఫీసర్ గజానన్, ఏపీఎం మల్లేశం, మహిళా సంఘాల అధ్యక్షురాలు పద్మ, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ సురేష్, సీసీలు మరియ, కమల, కార్యదర్శి రమేష్, సీఎఫ్ఎల్ కౌన్సిలర్లు శంకర్, కృష్ణవేణి, నరేష్, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




# యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు

శంకరపట్నం: ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని గ్రామాల్లో

యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రబ్బీ సీజన్లో యూరియా ఫర్టిలైజర్ షాపుల్లో లభించకపోవడంతో పల్లె రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు బుకింగ్ విధానాన్ని ఆసరాగా చేసుకుని కొందరు ఫర్టిలైజర్ షాప్ యజమానులు యూరియా కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయించేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. చిన్న సన్నాకారు రైతులకు మొబైల్ బుకింగ్ అప్లికేషన్ విధానము తెలియకపోవడంతో ముందుకు రాక నష్టపోతున్నారు. యూరియా కోసం అనేక అవస్థలు పడుతున్నారు అధికారులు మాత్రం సులభంగా సురక్షితంగా యూరియా బుకింగ్ చేసుకున్న సౌకర్యం కల్పించనున్నట్లు ప్రకటనలు చేయటం పట్ల రైతులు



వ్యవసాయ అధికారులు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు యూరియా బుకింగ్ విధానం తెలియకపోవడంతో ఇబ్బంది పడుతున్నట్లు శంకరపట్నం మండల గ్రామ రైతులు తెలిపారు చదువు రాకపోవడంతో బుకింగ్ విధానం ఎలా చేస్తామని వారు అధికారులను ప్రశ్నించారు. మొబైల్ నంబర్ ద్వారా యూరియా బుకింగ్ యాప్ లో సులభంగా లాగిన్ అయ్యే అవకాశం ఉందని వ్యవసాయ రైతులు ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు ఇంతవరకు కూడా వ్యవసాయ రంగంపై ఆధారపడి అప్పుల పాలైతే అయితే కనీసం మొబైల్ ఫోను కూడా కొనుగోలు చేయలేదని పలు గ్రామాలకు చెందిన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా కొరతను సృష్టించే డీలర్లను గుర్తించి లైసెన్సులు రద్దు చేసే విధానం చేపట్టాక. అధికారులు డీలర్ల వద్ద నెల మామూలు పెద్ద మొత్తంలో తీసుకొని యూరియా కొరత సృష్టించడం తెర వెనక కొందరు అధికారులు ఉన్నట్లు ఉన్నాయి అన్నారు. బుజజమాని పట్టాదార్ పాస్ పుస్తకం కలిగిన వారు ఓటిపి అందించలని వ్యవసాయ అధికారులు ప్రకటించడం రైతులు జీర్ణించుకోవడం లేదు. అసలు మొబైల్ లేదని ఎలా బుకింగ్ చేసుకొని ఓటిపి చెప్పాలని వారు అధికారులను ప్రశ్నించారు. గ్రామీణ ప్రాంతాల్లో డీలర్లు కొందరు యూరియా కొరత సృష్టించి రైతులను మోసం చేయడానికి కొనసాగుతుందని అభిప్రాయం. గ్రామాలలో ఉండి అంతేకాకుండా ఫర్టిలైజర్ షాపుల్లో జిల్లా ఉన్నత స్థాయి వర్గాల సమగ్ర విచారణ జరిపి యూరియా కొరత సృష్టించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు కోరారు. కొందరు డీలర్లు గ్రామాల్లో యూరియా కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారని తీవ్ర ఆవేదన వ్యక్తం చెందుతున్నారు

# మద్దునూరులో చట్టాలపై సఖి అవగాహన

బుగ్గారం ఫిబ్రవరి 10(ప్రజాజ్యోతి) :
బుగ్గారం మండలం మద్దునూరు గ్రామంలో మహిళలు, బాలికలకు చట్టాలపై అవగాహన కల్పించేందుకు సఖి సిబ్బంది ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గాలిపెల్లి భారతి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం, జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శ్రీ వాణి విద్యాలయం ప్రైవేట్ పాఠశాలల్లో ఈ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.
ఈ సందర్భంగా సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ కట్కూరి లావణ్య మాట్లాడుతూ సఖి సెంటర్ ద్వారా అందిస్తున్న ఐదు రకాల సేవలపై వివరించారు. మహిళల కోసం ప్రత్యేకంగా పనిచేస్తున్న ఉమెన్ హెల్ప్‌లైన్ నెంబర్ 181 గురించి తెలియజేశారు. బాధిత మహిళలు సఖి సెంటర్‌కు వస్తే తాత్కాలిక వసతి, వైద్య సహాయం, కౌన్సిలింగ్, పోలీస్ సహాయం, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు.
సఖి సెంటర్‌లో అందించే అన్ని సేవలు పూర్తిగా ఉచితమని, గృహహింస కేసులను సఖి సెంటర్ ద్వారానే కోర్టులో దాఖలు చేయవచ్చని వివరించారు. గృహహింస, వరకట్న వేధింపులు, లైంగిక వేధింపులు, బాలికల అక్రమ రవాణా, యాసిడ్ దాడులపై అవగాహన కల్పించారు.




అలాగే ఇటీవల పెరుగుతున్న బాలికలు, మహిళలపై లైంగిక వేధింపుల నేపథ్యంలో పోక్సో చట్టం మరియు దానిలోని శిక్షలపై విద్యార్థులకు వివరించారు.
సమాజంలో జరుగుతున్న అరాచకాల నుంచి బాలబాలికలు, మహిళలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో మద్దునూరు సర్పంచ్ గాలిపెల్లి భారతి, గ్రామ సెక్రటరీ బాస్కర్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు మధుకర్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, సఖి సెంటర్ సిబ్బంది కట్కూరి లావణ్య, పారామెడికల్ అనురాధ, మహిళా సాధికారత సిబ్బంది స్వప్న, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు 800 పోలీస్ సిబ్బందితో పటిష్ట భత ఏర్పాట్లు.పోలింగ్,పూర్తిఅయ్యేవరకు అధికారులు,సిబ్బందిఅప్రమత్తంగా ఉండాలి...

వేములవాడ, ఫిబ్రవరి, 10: ప్రజాజ్యోతి.
స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలుఓటుహక్కునువినియోగించుకోవాలి. ఎన్నికలుజరిగేమున్సిపాలిటీలలో 163 BNSS (144 సెక్షన్ అమలు).జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.ఐపీఎస్... సిరిసిల్ల,వేములవాడ మున్సిపల్ పరిధిలో జరుగు ఎన్నికల నేపథ్యంలో ప్రజలు స్వేచ్ఛయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునెల,ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా 800 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. ఈరోజు సిరిసిల్ల,వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లలో ఎన్నికల విధులు నిర్వహించే పోలీస్ అధికారులకు , సిబ్బందికి ఎన్నికల విధులపై జిల్లా ఎస్పీ దిశ నిర్దేశం చేశారు. ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల పరిధిలో రూట్ మొబైల్స్: 17 జోనల్ టీమ్స్ : 06 (ఇన్స్పెక్టర్ స్థాయి అధికారితో), రిసర్వ్ టీమ్స్ : 04 ,స్ట్రయికింగ్ ఫోర్స్ : 02 , స్పెషల్ స్ట్రయికింగ్ ఫోర్స్ : 02 , ఏర్పాటు చేసి మొత్తం 800 మంది పోలీస్ సిబ్బందినివినియోగిస్తున్నామన్నారు.
పోలింగ్ కేంద్రాలv వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్ కేంద్రాలను వదిలి వెళ్లరాదని,రూట్ మొబైల్ అధికారులు తమకు కేటాయించిన రూట్లలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని,పోలింగ్ కేంద్రాల వద్ద,రూట్లలో ఎన్నికల ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించే చిన్న సంఘటన ఎదురైన వెంటనే సంబంధిత ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, మందుగుండు సామగ్రి, ఇంక్ బాటిళ్లు, వాటర్ బాటిళ్లు తీసుకువెళ్లడం నిషేధమని, పోలింగ్ బూత్‌లో సెల్ఫీలు దిగడంపై పూర్తిగా నిషేధం ఉంటుందని తెలిపారు.ఎన్నికలు జరిగే మున్సిపాలిటీలలో 163 BNSS (144 సెక్షన్) అమలులో ఉంటుందని,ఎన్నికలనియమావళి అమల్లో ఉన్నందున ఆంక్షలను ప్రతిఒక్కరుతప్పనిసరిగాపాటించాలని,ఎన్నికల నియమాలను అతిక్రమిస్తేచట్టపరమైనతీసుకుంటాని తెలిపారు. ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటేనిబంధనలుపాటించడం ప్రతి ఒక్కరికీ బాధ్యత అన్నారు.ఎస్పీ వెంటవేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, అదనపు ఎస్పీచంద్రయ్య,డిఎస్పీ,నాగేంద్రచాలరి,ఇన్స్పెక్టర్ లు,ఆర్.ఐ లు,ఎస్.ఐ లు , పోలీస్ సిబ్బంది ఉన్నారు..



# కుష్ఠు వ్యాధిపై విద్యార్థులకు అవగాహన



**పినపాక, ఫిబ్రవరి 10, (ప్రజాజ్యోతి):** పినపాక మండలం భూపాలపట్నం ప్రాథమిక పాఠశాలలో హెల్త్ హెచ్ఐఓ హనుమంతు ఆధ్వర్యంలో కుష్ఠు వ్యాధిపై అవగాహన కల్పించారు. సర్పంచ్ తోలేం స్వప్న ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. శరీరపై రాగి రంగు మచ్చలు ఉండి స్పర్శ లేకపోతే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, సకాలంలో చికిత్స పొందితే కుష్టు వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని విద్యార్థులకు వివరించారు. దీర్ఘకాలికంగా ఎవరికైనా మచ్చలు ఉంటే వైద్యులకు తెలపాలన్నారు.

# ఎఫ్ఏ మార్కుల పరిశీలన నేటి నుంచి ప్రారంభం

### పినపాక ఎంఈఓ కొమరం నాగయ్య



**పినపాక, ఫిబ్రవరి 10(ప్రజాజ్యోతి):** ఎఫ్ఏ (ఫార్మేటివ్ అసెస్‌మెంట్) మార్కుల పరిశీలన బృందం నేటి నుంచి మండలంలోని పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించనున్నట్లు పినపాక మండల విద్యాధికారి కొమరం నాగయ్య తెలిపారు. మంగళవారం పినపాక మండలం ఈ--బయ్యారం జిల్లా పరిషత్ పాఠశాల వద్ద ఆయన మాట్లాడారు. మండల పరిధిలోని పది పాఠశాలల్లో ఈ పరిశీలనలు చేపడతామని తెలిపారు.పదో తరగతి విద్యార్థులకు సంబంధించిన ఎఫ్ఏ మార్కుల పరిశీలన 20 మార్కులకు గాను నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. విద్యార్థుల మూల్యాంకనంలో పారదర్శకతకు ఈ తనిఖీలు దోహదపడతాయని ఆయన అన్నారు.

### డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను

# పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి

### – కలెక్టర్ జితేష్ పాటిల్



**పాల్వంచ, కొత్తగూడెం కలెక్టరేట్, ఫిబ్రవరి 10, ప్రజాజ్యోతి** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ పాటిల్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగాఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని సింగరేణి పాఠశాల ఆవరణలో, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో చేపట్టిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియలు సజావుగా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు తదితర ఎన్నికల సామగ్రి క్రమబద్ధంగా అందేలా చూడాలని ఆదేశించారు. ప్రతి బ్యాలెట్ బండిల్‌పై సీల్, అధికారుల సంతకాలు తప్పనిసరిగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన కౌంటర్లు, ఎన్నికల సామగ్రి సరఫరా వ్యవస్థ, రిసెప్షన్ రూమ్ కార్యకలాపాలను కలెక్టర్ పరిశీలించారు. అలాగే, సిబ్బందికి తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు తదితర అన్ని మౌలిక సదుపాయాలు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లు లేదా గందరగోళానికి తావులు లేకుండా, చెక్‌లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని సామగ్రి అందిందా లేదా జాగ్రత్తగా పరిశీలించాలని కలెక్టర్ హెచ్చరించారు. సిబ్బంది నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరేలా పర్యవేక్షించాల్సిన బాధ్యత అధికారులకు అప్పగించారు. అలాగే, పోలింగ్ సామగ్రి, ముఖ్యంగా బ్యాలెట్ పేపర్లను తరలించే సమయంలో సాయుధ పోలీసు బందోబస్తు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఏవైనా సమస్యలు తలెత్తిన సందర్భంలో వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తిగా ప్రశాంతంగా నిర్వహించడానికి అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో సంబంధిత ఎన్నికల అధికారులు, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### విద్య విద్యతోపాటు

# ఉపాధి కల్పించేది మిస్ట్ కళాశాల

### – మిస్ట్ కళాశాలలో ప్రాంగణ నియామకాలు



**సత్తుపల్లి ఫిబ్రవరి10(ప్రజా జ్యోతి)** స్థానిక మదర్ తెరిసా అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం నాడు బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న అన్ని విభాగాల విద్యార్థులకు హేమోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ చెన్నై(సింగపూర్ బేస్డ్ కంపెనీ) నుండి వచ్చిన ప్రసాద్( హెచ్ ఆర్ డిపార్ట్మెంట్),లావణ్య (టెక్నికల్ డిపార్ట్మెంట్), హరిత(మేనేజింగ్ డైరెక్టర్) ద్వారా ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరికృష్ణ మంగళవారం తెలిపారు. ఈ నియామకాలలో బీటెక్ విద్యార్థులను టెక్నికల్ పరీక్ష, టెక్నికల్ ఇంటర్వ్యూ హెచ్.ఆర్ రౌండుల ద్వారా పరీక్షించి అత్యంత ప్రతిభ కనబరిచిన 24 మంది విద్యార్థులను ఐటి ఇంటర్న్ షిప్ కు ఎంపిక చేసినారు. అదేవిధంగా ముగ్గురు విద్యార్థులను రూ.. 4 లక్షల రూపాయల వార్షిక వేతనంతో పైతాన్ డెవలపర్స్ గా ఎంపిక చేసినారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ మెరుగైన విద్యతో పాటు ఉపాధి కల్పించే విధంగా విద్యార్థులకి విద్యను అందిస్తున్నామని, ప్రతి విద్యార్థి మెరుగైన ఉపాధి పొందిన విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని ఉజ్వల భవిష్యత్తు కోసం బాసట వేయాలని తెలిపారు. అదేవిధంగా నియామకాలను సాధించిన విద్యార్థులను కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.వి. రామచంద్ర రావు , ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ సెల్ ఆఫీసర్ టీ. రాఘవ రాజు, వివిధ విభాగాలు అధిపతులు, అధ్యాపకులు మరియు బోధ నేతర సిబ్బంది అభినందించారు.

### కారేపల్లిలో ఘనంగా

# దయాకర్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు





**కారేపల్లి,ఫిబ్రవరి 10, ప్రజా జ్యోతి:** రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మేనల్లుడు పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జి తుంబురీ దయాకర్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు మంగళవారం సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి సినిమహల్ సెంటర్ నందు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇమ్మడి తిరుపతి రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేకు కట్ చేసి స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా ఇమ్మడి మాట్లాడుతూ ప్రజాసేవలో నిరంతరం మమేకమై పని చేస్తున్న వ్యక్తి అని,పొంగులేటి శ్రీనన్న కు కుడి బుజం వలె ఉంటూ ఉమ్మడి జిల్లా ప్రజల కష్ట సుఖాలు పాలు పంచుకుంటు, సింగరేణి మండల ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చిన వెంటనే పరిష్కరించే మంచి మనసున్న నాయకుడు దయాకరన్న అని అన్నారు. ఆయన పుట్టిన రోజు జరుపుకోవడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారి కాంగ్రెస్ నాయకులు సురేందర్ మానియార్, వార్డ్ మెంబెర్స్ అదెర్ల అంజయ్య, మేకల కుమార్,ఇమ్మడి సీతారాములు,శ్రీను రెడ్డి, తురక రాంబాబు, సోమందుల వెంకన్న, కంపాటి రవి, చెవుల లక్ష్మీ నారాయణ, పూనం వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, మద్దేబోయిన మల్లేష్, ఆవుల సాగర్, తోగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలతో ప్రజల విశ్వాసం పెంచాలి: జిల్లా కలెక్టర్









**ఇల్లందు, ఫిబ్రవరి 10, ప్రజాజ్యోతి:** ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలతో ప్రజల విశ్వాసం పెంచాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఇల్లందు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఔషధాల పంపిణీ విభాగం, రక్త పరీక్ష కేంద్రం, ఇన్‌పేషెంట్, గర్భిణీ స్త్రీల వార్డు, గైనిక్ వార్డు, ఎక్స్‌రే గది, స్టోర్ రూమ్ తదితర విభాగాలను పరిశీలించారు. ఆయా విభాగాల్లో ఉన్న సదుపాయాలు, నిర్వహణ తీరుపై వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇన్‌పేషెంట్ వార్డులో చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన బర్త్ వెయిటింగ్ రూమ్‌ను సందర్శించి, మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేసి తక్షణమే ప్రజల వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల మేడారం జాతర ముగిసిన నేపథ్యంలో జాతర అనంతరం ఇన్ఫెక్షన్లు, జ్వరాలు వంటి వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని, ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతను కట్టుదిట్టంగా పాటించాలని సూచించారు. వైద్యులు, వైద్య సిబ్బంది పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వహిస్తూ, అవసరమైన మందుల నిల్వలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వైద్యులు, సిబ్బంది 24 గంటల పాటు సేవలకు సిద్ధంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని కోరారు. గర్భిణీ స్త్రీలు, పిల్లలు, వృద్ధులకు అవసరమైన వైద్య సేవలు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర మందుల నిల్వలు, ల్యాబ్ పరీక్షలు, స్టాఫ్ డ్యూటీ రోస్టర్, ఆసుపత్రి ప్రాంగణం, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తద్వారా రోగులు, సందర్శకులకు మెరుగైన వాతావరణం లభిస్తుందన్నారు. సేవలలో లోపాలు ఏవైనా కనిపిస్తే వెంటనే సరిచేసుకోవాలని, ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఆసుపత్రికి అవసరమైన వైద్య సామాగ్రి, మరమ్మతులు, పరికరాల రిన్యూవల్‌కు సంబంధించిన ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హర్షవర్ధన్, ఆర్ఎంఓ డాక్టర్ రామ్ నివాస్, నర్సింగ్ సూపర్డెంట్ జయ, హెడ్ నర్స్ ఫర్జ నా, నర్సులు భవాని, భారతి ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రతి బ్యాలెట్ బండిల్‌పై

# సీల్, అధికారుల సంతకాలు తప్పనిసరి





**ఇల్లందు, ఫిబ్రవరి 10, ప్రజాజ్యోతి:** ప్రతి బ్యాలెట్ బండిల్‌పై సీల్, అధికారుల సంతకాలు తప్పనిసరిగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు. మంగళవారం మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఇల్లందు సింగరేణి పాఠశాల క్రీడా ప్రాంగణం (బ్లాక్ డైమండ్ స్టేడియం) లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియలు సజావుగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు తదితర ఎన్నికల సామగ్రి క్రమబద్ధంగా అందేలా చూడాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన కౌంటర్లు, ఎన్నికల సామగ్రి సరఫరా వ్యవస్థ, రిసెప్షన్ రూమ్ కార్యకలాపాలను కలెక్టర్ పరిశీలించారు. అలాగే, సిబ్బందికి తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు తదితర అన్ని మౌలిక సదుపాయాలు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావు లేకుండా చెక్‌లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని సామగ్రి అందిందా లేదా జాగ్రత్తగా పరిశీలించాలని పేర్కొన్నారు. సిబ్బంది నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరేలా పర్యవేక్షించాల్సిన బాధ్యత అధికారులకు ఉందని తెలిపారు. అలాగే, పోలింగ్ సామగ్రి, ముఖ్యంగా బ్యాలెట్ పేపర్లను తరలించే సమయంలో సాయుధ పోలీసు బందోబస్తు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఏవైనా సమస్యలు తలెత్తిన సందర్భంలో వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకురావాలన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించడానికి అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఎన్నికల అధికారులు, రెవెన్యూ, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# “పుర” పోరుకు సర్వం సిద్ధం

- 24 వార్డులకు గానూ 52 పోలింగ్ కేంద్రాలు
- ఎన్నికల బరిలో 108 మంది అభ్యర్థులు
- ఎన్నికలకు 260 మంది సిబ్బంది
- ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు







**ఇల్లందు, ఫిబ్రవరి 10, ప్రజాజ్యోతి:** “పుర” పోరుకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. జెకె కాలనీలోని సింగరేణి క్రీడా మైదానం (బ్లాక్ డైమండ్ స్టేడియం) లో ఎన్నికల సిబ్బందికి సామాగ్రిని పంపిణీ చేశారు. మున్సిపల్ పరిధిలోని 24 వార్డులకు గాను 33,723 మంది ఓటర్లకు గాను పురుషుడు 16,222, మహిళలు 17,497, ఇతరులు నలుగురు ఉన్నారు. 24 వార్డులకు 52 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మున్సిపల్ ఎన్నికల బరిలో 108 మంది అభ్యర్థులు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ సింగిల్ గా 24 మంది అభ్యర్థులను పోటీలో ఉంచింది. బిఆర్ఎస్ సిపిఐ, సిపిఎం, ప్రజాపంథా మాస్ లైన్ పార్టీలతో పొత్తు పెట్టుకోని బిఆర్ఎస్-20, సిపిఐ -2, సీపీఎం -1, ప్రజాపంథా మాస్ లైన్ -1 వార్డులలో పోటీలో ఉన్నారు. బిజెపి -17, జనసేన -7, బిఎస్పి-1, స్వతంత్రులు -36 మంది పోటీ చేయనున్నారు. ఎన్నికల నిర్వహణకు 260 మంది సిబ్బందిని నియమించారు. ఇల్లందు డిఎస్పి యు వెంకన్న బాబు పర్యవేక్షణలో సబ్ డివిజన్ పరిధిలోని పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు. కాగా 52 పోలింగ్ కేంద్రాలలో నార్మల్- 18, సమస్యాత్మక -15, అతి సమస్యాత్మక -19 బౌలింగ్ కేంద్రాలను గుర్తించి గట్టి నిఘా పెట్టనున్నారు. మంగళవారం ఎన్నికల పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సందర్శించి అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎలాంటి ఘర్షణలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా భారీ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయాలని, ఏమైనా సమస్యలు తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

## ఎన్నికల ప్రాంతాల్లో నేడు సెలవు

మొదటిపేజీ తరువాయి..

నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బుధవారం పోలింగ్ రోజును సెలవుగా ప్రకటించింది. ఎన్నికలు జరిగే మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలోని ఫ్యాక్టరీలు, షాపులు, పరిశ్రమలకు సెలవు వర్తించనుంది. అంతేకాకుండా, మున్సిపాలిటీల పరిధిలో పనిచేసే ఉద్యోగులు, కార్మికులకు ఈ సెలవు వర్తించనుంది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఎన్నికలు జరిగే మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో మాత్రమే ఈ సెలవు వర్తించనుంది. తెలంగాణ వ్యాప్తంగా ఒకే విడతలో మున్సిపల్ ఎన్నికలు జరుగనున్నాయి. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు పోలింగ్ జరుగనుంది. మొత్తం 12,930 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఎన్నికల కోసం 8,203 పోలింగ్ కేంద్రాలు, 16,301 బాలెట్ బాక్సులను ఎన్నికల సంఘం సిద్ధం చేసింది. రేపు (ఫిబ్రవరి 11) ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 13న ఫలితాలను ప్రకటించనున్నారు. పోలింగ్ కోసం ఎన్నికల కమిషన్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. పోలింగ్ సమయంలో మద్యం షాపులు మూసేయడంతో పాటు, కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకొన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు కోరుతున్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లలో చదివే విద్యార్థులకు వరుస సెలవులు వచ్చాయి. ఎందుకంటే ఈ వారంలో వరుసగా నాలుగు రోజుల పాటు స్కూళ్లకు సెలవులు ఉండే అవకాశం ఉంది. ఈ సెలవులు రాష్ట్రవ్యాప్తంగా కాకుండా కేవలం కొన్ని జిల్లాల్లో మాత్రమే ఉండనున్నాయి. ఎందుకంటే రాష్ట్రంలో ఫిబ్రవరి 11న మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆరోజు ఎన్నికల ప్రక్రియలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు రాష్ట్రంలో ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో స్కూల్‌లకు సెలవులు ప్రకటించారు. దీంతో ఈసీ అధికారులు ఫిబ్రవరి 11న ఆయా ప్రాంతాల్లోని స్కూళ్లకు సెలవులు ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఫిబ్రవరి 11న పోలింగ్ ముగిసిన ఒక రోజు తర్వాత రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరగనుంది. ఓట్ల లెక్కింపు ప్రక్రియ అనేది పోలింగ్ జరిగిన ప్రాంతాల పరిధిలోని గవర్నమెంట్, ప్రైవేట్ స్కూల్‌లో నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో కౌంటింగ్ నిర్వహించే స్కూల్‌లకు ఆరోజు అధికారులు సెలవులు ప్రకటించనున్నారు. ఈ ప్రక్రియ ముగిసిన మరుసటి రోజు అంటే ఫిబ్రవరి 14న రెండో శనివారం, ఫిబ్రవరి 15న ఆదివారం ఎలాగో హాలీడే కావడంతో వరుసగా రెండ్రోజులు పాటు రాష్ట్ర వ్యాప్తంగా స్కూల్‌లకు సెలవులు ఉండనున్నాయి. ఎన్నికలు జరిగే ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు ఈ వారంలో నాలుగు రోజులు పాటు సెలవులు దొరకనున్నాయి.

## మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

మొదటిపేజీ తరువాయి..

పోలింగ్ కేంద్రాల్లో 100 శాతం వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. ఓటర్లు భయం లేకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల నేపథ్యంలో 1,183 లైసెన్స్‌డ్ ఆయుధాలు స్వాధీనం చేసుకున్నాం. 4,318 మందిని బైండోవర్ చేశాం. 398 నాన్-బెయిలబుల్ వారెంట్లు జారీ చేశాం. 4 రాష్ట్రాల సరిహద్దుల్లో 20 చెక్‌పోస్టులు ఏర్పాటు చేశాం. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో 55 చెక్‌పోస్టులు ఉన్నాయి. 181 ఫ్లయింగ్ స్క్వాడ్స్ సిద్ధం చేశాం. ఇప్పటివరకు రూ.3.09 కోట్లు స్వాధీనం చేసుకున్నాం. ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు సంబంధించి 142 కేసులు నమోదు చేశామని అన్నారు. మక్తల్‌లో భాజపా అభ్యర్థి మహాదేవప్ప ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాం. మహాదేవప్ప ఆత్మహత్య లేఖ రాయలేదని తెలిసింది. అయితే వివరాలలో వివరాలు తెలుస్తాయని అన్నారు. హైదరాబాద్ ఎఫ్ఎస్ఎల్ ప్రమాదం ఎలా జరిగిందనేది విచారణ చేస్తున్నాం. ఏసీబీ కేసు 2015లో ఉన్న ఆధారాలు కోర్టుకు ఇచ్చాం. ఫోన్ ట్యాపింగ్ కేసులో కూడా అన్నీ పరిశీలించి నివేదికలు ఇచ్చాం. సాంకేతిక నిపుణులతో డేటాను రిట్రీవ్ చేస్తున్నాం అని డీజీపీ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీలో ఇటీవల సంభవించిన అగ్నిప్రమాదం రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనంగా మారింది. ఈ ప్రమాదంలో కీలకమైన కేసులకు సంబంధించిన ఆధారాలు కాలిపోయాయనే



అనుమానాల నేపథ్యంలో, రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి స్పందించారు. ప్రమాదానికి గల కారణాలు, జరిగిన నష్టం, కేసుల విచారణ ఏ దశలో ఉందనే విషయాలపై ఆయన స్పష్టతనిచ్చారు. ఈ అగ్నిప్రమాదంలో ఎఫ్ఎస్ఎల్ లోని సర్వర్ రూమ్‌లు పూర్తిగా కాలిపోయాయని డీజీపీ వెల్లడించారు. అత్యంత విచారకరమైన విషయం ఏమిటంటే, ఈ సర్వర్లకు ఎటువంటి బ్యాకప్ వ్యవస్థ అందుబాటులో లేదు. 'సర్వర్ రూమ్ పూర్తిగా దగ్ధమైంది. డేటా బ్యాకప్ లేకపోవడం వల్ల కొంత సమాచారం కోల్పోయే ప్రమాదం ఉంది. అయితే, ప్రస్తుతం సాంకేతిక నిపుణుల బృందం రంగంలోకి దిగి, కాలిపోయిన సర్వర్ల నుండి డేటాను తిరిగి వెలికితీసే ప్రయత్నాలు చేస్తోందని ఆయన వివరించారు. ఈ ప్రమాదం ఎలా జరిగిందనే కోణంలో సమగ్ర విచారణ జరుపుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో కొన్ని కీలక కేసుల ఆధారాలు మాయమయ్యాయనే ప్రచారాన్ని డీజీపీ కొట్టిపారేశారు. ముఖ్యంగా 2015 నాటి ఏసీబీ కేసుల ఓటుకు నోటు వంటివి గురించి ప్రస్తావిస్తూ, ఆ కేసులకు సంబంధించిన సాక్ష్యాధారాలను తాము 2021లోనే కోర్టుకు సమర్పించామని స్పష్టం చేశారు. అందువల్ల ఇప్పుడు జరిగిన ప్రమాదంలోని, ఆనాటి కేసుల ఆధారాలకు ఎటువంటి సంబంధం లేదని ఆయన క్లారిటీ ఇచ్చారు. అదేవిధంగా, రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసుపై కూడా ఆయన స్పందించారు. ఈ కేసులో కావాల్సిన అన్ని అంశాలను ఇప్పటికే నిశితంగా పరిశీలించామని, దానికి సంబంధించిన నివేదికలను ఇప్పటికే సిద్ధం చేసి ఉన్నతాధికారులకు అందజేశామని తెలిపారు.

# వాటా కుదరలేదా..? మాట కుదరలేదా.. ?



మొదటిపేజీ తరువాయి..

తాత్కాలిక ఒప్పందం 66:34 ప్రకారం దాటి ఏపీ ఇప్పటికే 664 టీఎంసీలు వాడుకున్నదని హరీష్ రావు తెలిపారు. ఇంకా రెండు రోజుల్లో ఏపీ వినియోగం వాటా దాటుతుంది అని కేఆర్ఎంబీకి లేఖ రాసింది. వెంటనే బోర్డు మీటింగ్ పెట్టండి, ఏపీ నీటి దోపిడిని ఆపండి అని ఈఎన్‌సీ రాసిన లేఖలో ఉంది. 28న లేఖ రాసింది, 31న ఈఎన్‌సీ రిటైర్ అయ్యారు. ఈఎన్‌సీ రిటైర్ అయిన తర్వాత వారం రోజుల దాకా పోస్టు నింపలేదు. లెక్కకు మించి నీళ్లు తీసుకుపోతుంటే మనకు ఈఎన్‌సీ పోస్టు నింపలేదు. వారం రోజుల తర్వాత మీడియా ప్రశ్నిస్తే పోస్టు నింపింది. బోర్డు మెంబర్ ఆయన. ఖాళీ పోస్టు ఎందుకు పెట్టారు. వాటా కుదరలేదా..? మాట కుదరలేదా.. ? వారం రోజులు ఎందుకు ఖాళీగా ఉంచారు.. రాష్ట్ర ప్రయోజనాలు ఈ ప్రభుత్వానికి పట్టదా.. ? అని హరీష్ రావు ప్రశ్నించారు. రేవంత్‌కు గురువు గారు ఉన్నదని భయం. శ్రీశైలం, నాగార్జున సాగర్ నుంచి నీళ్లు తరలించుకుపోతుంటే ఈ ప్రభుత్వం కండ్లు మూసుకు ప్రవర్తిస్తున్నదని మండిపడ్డారు. వేసవి వస్తున్నది, తెలంగాణకు నీటి అవసరాలు ఉన్నాయి. పంటలకు, పారిశ్రామిక అవసరాలు ఉన్నాయన్నారు. తెలంగాణ అవసరాలు పట్టించుకునే బాధ్యత ఈ ప్రభుత్వానికి లేదా..? తాత్కాలికంగా అయినా మనం 34శాతం వినియోగించుకోవాలి కానీ వినియోగించుకున్నది 20 శాతం వాటా. మన రాష్ట్రానికి 174 టీఎంసీలు వాడుకునేది ఉన్నది. అయినా వినియోగించుకోరు. ఈ రోజుకు కూడా ఏపీ 1.5 టీఎంసీల నీళ్లు తీసుకుపోతున్నది. మన పంటలు ఏం కావాలె. మహబూబ్ నగర్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల్లో పంటల పరిస్థితి ఏం కావాలి. సర్కారు నడుపుతున్నరా..? సర్కస్ నడుపుతున్నరా..? అని ధ్వజమెత్తారు. అడగాల్సిన రేవంత్ రెడ్డి అడగడు, హక్కులు కాపాడాల్సిన కేఆర్ఎంబీ ఏపీని ప్రశ్నించదు. బీజేపీ ప్రభుత్వం చేతిలో కేఆర్ఎంబీ ఉన్నది. రాష్ట్రంలో ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేసీఆర్ మీద పడి ఏడ్వడం తప్పిదే..నీళ్ల విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం గురించి ఎందుకు మాట్లాడరు..? కేఆర్ఎంబీని ఎందుకు నిలదీయరన్నారు. అడ్డగోలుగా ఏపీకి నీళ్లు తరలిస్తూ తెలంగాణ రైతుల నోట్లో కొడుతున్నరు. బీజేపీ, కాంగ్రెస్ మధ్య ఉన్న బంధం ఏమిటి..? రేవంత్, కిషన్ రెడ్డి కలిసి తెలంగాణ గొంతు పిసుకుతారా..? చంద్రబాబు, రేవంత్ మధ్య ఫెవికాల్ బంధం ఉందొచ్చు కానీ రాష్ట్ర హక్కులను ఆంధ్రాకు ఎందుకు రాసిస్తున్నరని ప్రశ్నించిన హరీష్ రావు. బీజేపీ, కాంగ్రెస్ ఉద్దేశ్యపూర్వక నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తక్షణమే స్పందించి ఏపీ నీళ్ల తరలింపును అడ్డుకోవాలని, క్యారీ ఫార్వర్డ్ విధానంలో పైనున్న శ్రీశైలంలో నీటిని ఆపి పెట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# పుర పోరుకు అంతా సిద్ధం



మొదటిపేజీ తరువాయి..

ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తిచేసింది. ఈ నెల 13న ఓట్ల లెక్కింపుతో ఫలితాలు వెల్లడికానున్నాయి.. ఆ రోజే నగర, పట్టణ ప్రజానీకం ఎవరి వైపు మొగ్గు చూపిందనే ఉత్కంఠకు తెరపడనున్నది. జిల్లాలవారీగా ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రాల నుంచి బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామగ్రిని ఆయా పోలింగ్ కేంద్రాలకు మంగళవారం తరలించారు. ఎన్నికల సిబ్బంది ఇప్పటికే తమకు కేటాయించిన కేంద్రాలకు వాహనాల్లో వెళ్లారు. ఎన్నికలు జరిగే పురపాలికల్లో పోలీసులు గట్టి భద్రత ఏర్పాటు చేశారు. అలాగే సమస్యాత్మక ప్రాంతాల్లో అవాంఛనీయ ఘటనలు జరుగకుండా భారీ భద్రత ఏర్పాటు చేశారు.బ్యాలెట్ బాక్సులు, పత్రాలను పోలీస్ భద్రత నడుమ స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి రాష్ట్రంలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు ఎన్నికల అధికారులు తరలించారు. అక్కడి నుంచి మంగళవారం ప్రతి పోలింగ్ కేంద్రానికి తరలించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు రాష్ట్రవ్యాప్తంగా వేల సంఖ్యలో పోలీసు బలగాలను మోహరించారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి అక్కడ సీసీ కెమెరాలు, వెబ్ కాస్టింగ్ సౌకర్యం కల్పించారు. ఓటర్లు ఎన్నికల సంఘం సూచించిన 12 రకాల గుర్తింపు పత్రాల్లో ఏదైనా ఒకటి వెంట తెచ్చుకోవాల్సి ఉంటుంది. 11న జరుగనున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని ఇప్పటికే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పోలింగ్ ప్రక్రియ కోసం సిబ్బంది నియామకం, వారికి అందించిన శిక్షణపై సమీక్షించారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. డిజిపి కూడా పోలీస్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

## ఎన్నికలకు ఒకరోజు ముందు అనూహ్య ఘటన

మొదటిపేజీ తరువాయి..

నిరసనగా హైదరాబాద్ డీజీపీ కార్యాలయ ముట్టడికి బీజేపీ పిలుపునిచ్చింది. దీంతో లక్డీకపూల్ లోని డీజీపీ కార్యాలయం ముందు ఆరోపించారు. ఇక హైదరాబాద్‌లో డిజిపి ఆఫీస్ ముందు బిజెపి ఆందోళనకు దిగింది. మహదేవప్ప మృతితో బిజెపి శ్రేణులు భారీగా తరలివచ్చి డీజీపీ ఆఫీసు దగ్గర ఉద్రిక్తత నెలకొంది. తరలించారు. పలువురిని అరెస్ట్ చేశారు. "ప్రపంలో మున్సిపల్ ఎన్నికలు ఫిబ్రవరి 11న జరగనుండగా.. మక్తల్ మున్సిపాలిటీలో 6 వార్డ్ బీజేపీ



భారీగా పోలీసులు భారీగా మోహరించారు. ఇకపోతే లోక్‌సభలో కిషన్ రెడ్డి, రాజ్యసభలో డాక్టర్ లక్ష్మణ్ ఈ అంశాన్ని లేవనెత్తారు. సిఎం రేవంత్ రెడ్డి బెదిరింపులకు పాల్పడుతున్నారని, ప్రత్యర్థుల భయంతో పడికేలా చేస్తున్నారని రాజ్యసభలో లక్ష్మణ్ ఆరోపించారు. రాష్ట్రంలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని లోక్‌సభలో కిషన్ రెడ్డి బీజేపీ డీజీపీ ఆఫీసు ముట్టడికి యత్నించింది. దీంతో లక్డీకపూల్ లోని డీజీపీ ఆఫీసు దగ్గరకు బీజేపీ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. డీజీపీ కార్యాలయంలోకి చొచ్చుకుని వెళ్లేందుకు యత్నించారు. బారికేడ్లు దూకేందుకు యత్నించారు.దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. పలువురు బీజేపీ కార్యకర్తలను అదుపులోకి తీసుకుని వాహనాల్లో అభ్యర్థి ఎరుకల మహాదేవప్ప ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.. మహాదేవప్ప మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. ప్రత్యర్థుల వేధింపులతోనే మహాదేవప్ప ఆత్మహత్య చేసుకున్నాడని అతడి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఎన్నికలకు ఒక్క రోజు ముందే అభ్యర్థి ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసుపై దర్యాప్తు జరుగుతోందని డీజీపీ శివధర్ రెడ్డి చెప్పారు. మహాదేవప్ప ఆత్మహత్య ఘటన తీవ్రంగా కలచివేసిందని బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. ఇది అత్యంత భాధాకరమని.. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. మహాదేవప్ప ఆత్మహత్యకు కాంగ్రెస్ అహంకారపూరిత రాజకీయాలు, మాఫియా బెదిరింపులే కారణంగా తెలుస్తోందన్నారు. స్థానిక మంత్రి శ్రీహరి, ఆయన అనుచరుల వేధింపులు తట్టుకోలేకే భాజపా అభ్యర్థి బలవన్మరణానికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయని చెప్పారు. అధికార మత్తులో కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తోంది. అహంకారపూరిత రాజకీయ నాయకుల వేధింపులకు నిండు ప్రాణం బలైంది. ఈ ఘటనకు కారణమైన మంత్రి శ్రీహరిని తక్షణమే అరెస్ట్ చేయాలి. ఆయన్ను మంత్రివర్గం నుంచి తొలగించాలి. ఈ ఘటనపై ప్రభుత్వం నిష్పక్షపాత విచారణ జరపాలి. లేనిపక్షంలో భాజపా కార్యకర్తల ఆగ్రహ జ్వాలలకు గురికాక తప్పదు. దోషులు ఎంతటి వారైనా వదిలిపెట్టకూడదు. మహాదేవప్ప కుటుంబానికి న్యాయం జరిగే వరకు భాజపా పోరాటం చేస్తుంది' అని రామచందర్‌రావు అన్నారు.

### ఓటమి భయంతోనే మహదేవప్పకు బెదిరింపులు

హైదరాబాద్,ఫిబ్రవరి10(ప్రజాజ్యోతి): మున్సిపల్ ఎన్నికల వేళ నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీ 6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి, గిరిజన బిడ్డ ఎరుకల మహదేవప్ప ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర కలకలంగా మారింది. మాఫియా రాజకీయాలు, అహంకార ధోరణి తట్టుకోలేకే మహదేవప్ప ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఆత్మహత్యపై బీజేపీ నేత, కేంద్రమంత్రి బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. మహదేవప్ప ఆత్మహత్య చేసుకోవడం తనను తీవ్రంగా కలచి వేసిందన్నారు. ఇది అత్యంత బాధాకరమైన ఘటన అని, మహదేవప్ప కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మహదేవప్పది ఆత్మహత్య కాదు కాంగ్రెస్ చేసిన హత్య అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. 'ఓటమి భయంతోనే బెదిరింపులు, అరాచకాలకు పాల్పడుతున్నారు. కాంగ్రెస్ పార్టీని రాళ్లతో కొట్టే పరిస్థితి రాబోతోంది. మా సహనాన్ని పిరికితనంగా భావిస్తారా?. ఎన్నికల తరువాత కాంగ్రెస్‌పై యుద్ధం చేయబోతున్నాం. బీఆర్ఎస్ అరాచకాలకు ఎదురొడ్డి పోరాడిన చరిత్ర బీజేపీ కార్యకర్తలది. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేసే రోజులొచ్చాయి. బీజేపీ కార్యకర్తల్లారా.. ధైర్యంగా ఉండండి, నాయకత్వం మీకు అండగా ఉంది. మహదేవప్ప కుటుంబానికి పరామర్శించేందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు బయలుదేరారు. మహదేవప్ప ఆత్మహత్యకు కారకులైన కాంగ్రెస్ నేతలను వెంటనే అరెస్ట్ చేయాలి. నిష్పక్షికంగా విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలి' అని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

## వేములవాడ శివరాత్రి ఉత్సవాలకు సిఎంకు ఆహ్వానం


మొదటిపేజీ తరువాయి..

కలసి ఆహ్వాన పత్రిక అందచేశారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి 'కీసరగుట్ట మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు–2026' ఆహ్వానం అందజేశారు. ఈ రెండు ప్రాంతాల్లో శివరాత్రి ఉత్సవాలు విశేషంగా జరుగుతాయి. అందువల్ల వీటికి హాజరు కావాలని మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్ కోరారు.

## వాన్‌పిక్ ప్రాజెక్టుకు సుప్రీంలో ఎదురుదెబ్బ

మొదటిపేజీ తరువాయి..

హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఆ పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేయడంతో వాన్‌పిక్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై జస్టిస్



సుందరేశ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పందిస్తూ.. హైకోర్టు ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. దీనిపై విచారణకు నిరాకరిస్తూ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది.

# అర్జున్ టెండూల్కర్ వివాహం

### కుటుంబంతో కలిసి ప్రధానిని ఆహ్వానించిన సచిన్ రాష్ట్రపతి, రాహుల్, అమిత్ షాలకు కూడా ఆహ్వానం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి10(ప్రజాజ్యోతి): క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ పెళ్లికి కుటుంబంతో కలిసి ప్రధానిని కలిసి ఆహ్వానం అందించారు. తన స్నేహితురాలు సానియా చందోక్‌ను అతడు వివాహం చేసుకోబోతున్నాడు. మార్చి 5న ముంబైలో వీరి పెళ్లి జరగనుంది. ఈ నేపథ్యంలో సచిన్ తన కుటుంబంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని మంగళవారం కలిశారు.

అర్జున్ టెండూల్కర్– సానియా చందోక్ వివాహానికి హాజరు కావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా తీసిన ఫొటోలను సచిన్ సోషల్ మీడియాలో పంచుకున్నారు. అలాగే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, హోంమంత్రి అమిత్ షా, విపక్ష నేత రాహుల్‌ను కూడా కలసి ఆహ్వానాలను అందచేశారు. ఈ భేటీలో అర్జున్‌తో పాటు సచిన్ భార్య అంజలి, కుమార్తె సారా కూడా పాల్గొన్నారు. ముంబైకి చెందిన వ్యాపారవేత్త రవి ఘాయ్ మనవరాలే సానియా. ఆమె కూడా వ్యాపారవేత్తే. ముంబైలో మిస్టర్ పాస్ పెట్ స్పా సంస్థను నడుపుతోంది. చాలా ఏళ్ల నుంచి సచిన్ కుమారుడి సారాతో సానియాకు అనుబంధం ఉంది. దేశవాళీ క్రికెట్‌లో తనదైన ముద్ర వేస్తున్న అర్జున్ టెండూల్కర్ ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ నుంచి లక్నో సూపర్ జెయింట్స్‌కు ట్రేడ్ ద్వారా మారిన సంగతి తెలిసిందే. గోవా తరఫున ఆడుతున్న అర్జున్ ఫాస్ట్ బౌలర్‌గా, లోయర్ ఆర్డర్ బ్యాటర్‌గా రాణిస్తున్నాడు. 2022లో రంజీ ట్రోఫీలో గోవా తరఫున అరంగేట్రంలోనే శతకం బాదడం విశేషం. తొలి ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లోనే సెంచరీ సాధించిన తన తండ్రి సచిన్ ఘనతను అర్జున్ తిరగరాశాడు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967